

జగన్‌కు ఆ అర్హతే లేదు: మంత్రి నిమ్మల ఆగ్రహం

# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక



నిజామాబాద్ ఘటన అత్యంత దురదృష్టకరం.. చట్టప్రకారం శిక్ష తప్పదు

ప్రచురణ:కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 03 సంచిక : 341 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08, మంగళవారం 27-01-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

### తెలుగు జాతి ఖ్యాతి.. పద్మ పురస్కార గ్రహీతలకు

# సీఎం చంద్రబాబు అభినందనలు

**తెలుగు జాతి ఖ్యాతి ప్రపంచవ్యాప్తంగా మరింతగా వెలుగొందాలి**

దేశవ్యాప్తంగా పద్మ పురస్కారాలకు ఎంపికైన ప్రముఖులకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హృదయపూర్వక అభినందనలు తెలిపారు

ఈ ఏడాది ప్రతిష్టాత్మక పద్మ అవార్డుల్లో 13 మంది తెలుగు ప్రముఖులకు చోటు దక్కడం పట్ల ఆయన ప్రత్యేకంగా హర్షం వ్యక్తం చేశారు.



దేశవ్యాప్తంగా పద్మ పురస్కారాలకు ఎంపికైన ప్రముఖులకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ ఏడాది ప్రతిష్టాత్మక పద్మ అవార్డుల్లో 13 మంది తెలుగు ప్రముఖులకు చోటు దక్కడం పట్ల ఆయన ప్రత్యేకంగా హర్షం వ్యక్తం చేశారు. మిగతా 2లో

### రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలే ప్రభుత్వానికి మార్గదర్శకం



గణతంత్ర దినోత్సవ పూర్వ సంధ్యలో జాతినుద్దేశించి ప్రసంగించిన రాష్ట్రపతి

న్యాయం, సోదరభావమే గణతంత్రానికి పునాదులని స్పష్టం చేసిన ద్రౌపది ముర్ము

దేశాభివృద్ధిలో మహిళలు, రైతులు, శాస్త్రవేత్తల పాత్రను కొనియాడిన రాష్ట్రపతి

అంబేద్కర్ సందేశాన్ని, సాయుధ దళాల శౌర్యాన్ని ప్రత్యేకంగా గుర్తుచేశారు

గణతంత్ర దినోత్సవ వేడుకలకు దేశం సిద్ధమవుతున్న వేళ, మిగతా 2లో

### వివిధ రంగాల్లో వారు సాధించిన అత్యున్నత గుర్తింపు

# ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం

**ప్రజలకు వైఎస్ జగన్ రిపబ్లిక్ డే శుభాకాంక్షలు**

పద్మ పురస్కారాల విజేతలకు వైఎస్ జగన్ అభినందనలు

పద్మ పురస్కారాలు ప్రకటించిన కేంద్రం

వారి సేవలు నిరంతరం కొనసాగించాలని ఆశిస్తున్నానన్న వైఎస్ జగన్

వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పద్మ పురస్కారాల విజేతలకు అభినందనలు తెలిపారు.



వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పద్మ పురస్కారాల విజేతలకు అభినందనలు తెలిపారు. 2026 సంవత్సరానికి కేంద్రం ప్రతిష్టాత్మక మిగతా 2లో

### భూ భారతిలో అవకతవకలకు

# కారణం ధరణినే



- రైతు చెంతకే 'భూధార్'.. సర్వే వ్యవస్థలో విప్లవం
- త్వరలోనే సర్వేయర్లకు రోవర్స్
- అందుబాటులోకి అత్యాధునిక సాంకేతికత

భూభారతిలో అవకతవకలకు కారణం గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన ధరణియే కారణం అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అగ్రికల్చర్ ల్యాండ్స్ రిజిస్ట్రేషన్ ఫీజుల విషయంలో ప్రతిపక్ష నేతలు అవాకులు చెవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. మిగతా 2లో

### మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్

# పార్టీని బొంద పెట్టాలి

**'ఇంతకీ ఆ ఎమ్మెల్యేది ఏ పార్టీ'**

**మాట్లాడేందుకు సంస్కారం అడ్డొస్తోంది**

**మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలి**

మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలని రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు.

తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో చేవెళ్ల నియోజకవర్గంలోని పలువురు బీజేపీ నేతలు.. బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

పేద ప్రజలకు న్యాయం జరగాలంటే పార్టీ అధినేత కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలన్నారు.

రెండోసారి మోసపోతే.. మనం తప్పు చేసిన వాళ్లమవుతామని చెప్పారు.

ఈసారి కేసీఆర్ సీఎం అయితే తెలంగాణలో మిగిలిన సమస్యలు పరిష్కారమవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

చేవెళ్లలో కాలె యాదయ్యను తన మనిషి అనుకుని కేసీఆర్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించారని కేటీఆర్ గుర్తు చేశారు. కానీ గెలిపించిన కొన్ని రోజులకే.. ఆయన కాంగ్రెస్ గూటికి వెళ్లాడంటూ మండిపడ్డారు.

యాదయ్య పార్టీ మారినట్లు ఆధారాలున్నాయని.. ఆయనపై వేటు వేయాలని స్పీకర్‌ను కోరామన్నారు. కానీ యాదయ్య.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అని స్పీకర్ అంటున్నారని పేర్కొన్నారు.

**స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, యాదయ్యలు చిన్ననాటి నుంచీ దోస్తులని.. వీరిద్దరూ ఒకే బండిపై తిరిగేవారని కేటీఆర్ చెప్పుకొచ్చారు. మహాభారతంలో ధృతరాష్ట్రుడికి ఏమీ కనిపించనట్లు.. పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో సభాపతి అలానే వ్యవహరిస్తున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు.**



మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలని రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. మిగతా 2లో

### అన్ని మున్సిపాలిటీలలో

# కాషాయ జెండా కనబడాలి



- సింగరేణి కార్మికుల రక్తాన్ని తాగుతున్న బీఆర్ఎస్, కాంగ్రెస్
- మున్సిపాలిటీలలో కాషాయ జెండా ఎగరాలి
- కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చాలి..బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీలు తోడు దొంగల పార్టీలే అని, సినిమాలో డూప్ ఫైటింగ్ చేస్తున్నట్లు చేస్తూ రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు. మిగతా 2లో

### చైనాతో ఒప్పందం చేసుకుంటే... 100 శాతం టారిఫ్‌లు



కెనడాకు ట్రంప్ హెచ్చరికలు

కార్నీ తీరుపై తీవ్ర విమర్శలు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆగ్రహాగ్ని తాజాగా కెనడా వైపు మళ్లింది. చైనాతో వాణిజ్య ఒప్పందం విషయంలో మొండిగా ముందుకెళ్తే కెనడాపై ఏకంగా 100 శాతం టారిఫ్‌లు విధిస్తామని ఆయన తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆగ్రహాగ్ని తాజాగా కెనడా వైపు మళ్లింది. చైనాతో వాణిజ్య మిగతా 2లో

# రష్యా సుంకం' రద్దు?

అమెరికా సంకేతాలు

పరిశీలిస్తున్నాం: బెసెంట్

అమెరికా విధించిన భారీ టారిఫ్‌ల విషయంలో భారత్‌కు సగానికి సగం ఊరట లభించే అవకాశం కిపస్తోంది.



అమెరికా విధించిన భారీ టారిఫ్‌ల విషయంలో భారత్‌కు సగానికి సగం ఊరట మిగతా 2లో

### వృద్ధాప్యాన్ని తిప్పికొట్టడం సాధ్యమే, కానీ రిస్క్

టెస్లా అధినేత, స్పేస్‌ఎక్స్ సీఈఓ ఎలాన్ మస్క్ దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం లో అరంగేట్రం చేశారు.



టెస్లా అధినేత, స్పేస్‌ఎక్స్ సీఈఓ ఎలాన్ మస్క్ దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం లో అరంగేట్రం చేశారు. ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడైన మస్క్, 2026 WEF సదస్సులో కీలక వ్యాఖ్యలు చేశారు. మిగతా 2లో

### ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పై

# ప్రధానికి ధర్మాన లేఖ



- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై ప్రధాని మోదీకి వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి, ధర్మాన ప్రసాదరావు లేఖ రాశారు.
- కేంద్రం తెచ్చిన చట్టాన్ని వైఎస్ జగన్ ప్రభుత్వం అమల్లోకి తెచ్చిందని.. కూటమి ప్రభుత్వం వచ్చాక ఆ చట్టాన్ని రద్దు చేశారు" అని లేఖలో ధర్మాన పేర్కొన్నారు.
- "మీరు తీసుకువచ్చిన గ్రామాల సర్వే, గ్రామ ప్రాంతాల్లో అభివృద్ధి చారిత్రాత్మక నిర్ణయం.

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై ప్రధాని మోదీకి వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి, ధర్మాన ప్రసాదరావు లేఖ రాశారు. కేంద్రం తెచ్చిన చట్టాన్ని వైఎస్ జగన్ ప్రభుత్వం అమల్లోకి తెచ్చిందని.. కూటమి ప్రభుత్వం వచ్చాక ఆ చట్టాన్ని రద్దు చేశారు" మిగతా 2లో

### అమరావతిలో జాతీయజెండాను ఎగురవేయడం

# ఆనందంగా ఉంది

సుపరిపాలనకు గవర్నర్ 10 సూత్రాలు

పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పథకాలు

తెలంగాణతో జల పంచాయితీపై ఏపీ గవర్నర్ కీలక వ్యాఖ్యలు

**రాష్ట్ర ప్రజలే ప్రగతికి నిజమైన శిల్పులు**

**ప్రపంచంతో పోటీ పడేలా రాష్ట్ర అభివృద్ధి**

**రాష్ట్ర పాలనలో టెక్నాలజీ కొత్తపుంతలు**

ఏపీ, తెలంగాణ మధ్య వాటర్ వార్ కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఏపీలో కడుతున్న బనకచర్ల, పోలవరం-నల్లమలసాగర్ ప్రాజెక్టులపై తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేసింది.

సుప్రీంకోర్టు సైతం వెళ్లింది. అయితే సముద్రంలో కలిసే నీటినే వినియోగించుకుంటామని, తెలంగాణకు చెందిన ఒక్క చుక్కను కూడా వాడుకోమని ఏపీ ప్రభుత్వం చెబుతోంది

అయినా సరే తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరం చేస్తోంది. ఈ నేపథ్యంలో ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ కీలక వ్యాఖ్యలు చేశారు.

అమరావతిలో నిర్వహించిన తొలి గణతంత్ర వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.

నల్లమలసాగర్ ద్వారా నదుల అనుసంధానం చేస్తామని గవర్నర్ వెల్లడించారు.

పొరుగు, రాష్ట్రాలకు ఇబ్బంది లేకుండా సముద్రంలో కలిసే జలాల్లోనే మళ్లిస్తామని గవర్నర్ అబ్దుల్ నజీర్ స్పష్టం చేశారు.

అంతేకాదు ఉగాది నాటికి మరో 5 లక్షల కుటుంబాలకు ఇళ్లు ఇస్తున్నట్లు పేర్కొన్నారు.



**2047 నాటికి ప్రపంచంతో పోటీ పడేలా రాష్ట్రాన్ని తీర్చిదిద్దడమే తమ ముందున్న లక్ష్యమని గవర్నర్ తెలిపారు. కాలానుగుణంగా పాలన మారాలన్నది ప్రభుత్వ సిద్ధాంతమని చెప్పారు**

ఏపీ, తెలంగాణ మధ్య వాటర్ వార్ కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఏపీలో కడుతున్న బనకచర్ల, పోలవరం-నల్లమలసాగర్ ప్రాజెక్టులపై తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేసింది. సుప్రీంకోర్టు సైతం వెళ్లింది. అయితే సముద్రంలో కలిసే నీటినే వినియోగించుకుంటామని, తెలంగాణకు చెందిన ఒక్క చుక్కను కూడా వాడుకోమని ఏపీ ప్రభుత్వం చెబుతోంది. అయినా సరే తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరం చేస్తోంది. ఈ నేపథ్యంలో ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అమరావతిలో నిర్వహించిన తొలి గణతంత్ర వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ నల్లమలసాగర్ ద్వారా మిగతా 2లో

### ఏపీ సీఎం చంద్రబాబు సంస్కరణలతోనే డిస్కంలకు దేశ స్థాయిలో మెరుగైన రేటింగ్?



- వైసీపీ హయాంలో నిర్వీర్యమైన రాష్ట్ర విద్యుత్ వ్యవస్థకు కూటమి ప్రభుత్వం పునర్జీవం పోసిందన్న మంత్రి గొట్టిపాటి
- గత ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాల కోసం విద్యుత్ రంగాన్ని నాశనం చేసిందని ఆరోపణ
- రాబోయే మూడేళ్లలో విద్యుత్ ఛార్జీలను యూనిట్‌పై రూ.1.19 మేర తగ్గించే దిశగా కృషి చేస్తున్నామని వెల్లడి

వైసీపీ హయాంలో నిర్వీర్యమైన రాష్ట్ర విద్యుత్ వ్యవస్థకు కూటమి ప్రభుత్వం పునర్జీవం పోసిందని ఏపీ ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి మిగతా 2లో

## చైనాతో ఒప్పందం చేసుకుంటే... 100 శాతం టారిఫ్‌లు

ఒప్పందం విషయంలో మొండిగా ముందుకెళ్తే కెనడాపై ఏకంగా 100 శాతం టారిఫ్‌లు విధిస్తామని ఆయన తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. వాటి తక్షణం కుదిరితే ఆ మరుక్షణమే సుంకాలు అమల్లోకి వస్తాయని స్పష్టం చేశారు. సొంత సోషల్ మీడియా వేదిక ట్రూత్?సోషల్?లో ఈ మేరకు పోస్టు పెట్టారు. కెనడా ప్రధాని మార్క్ కార్నీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. చైనా వస్తువులు, ఉత్పత్తులను అమెరికాలో గుమ్మరించేందుకు ఆయన కెనడాను వేదికగా మార్చుకుంటున్నారని ఆరోపించారు. "కార్నీ ఉద్దేశం అదే అయితే గనక ఆయన చాలా పొరబడుతున్నారు. అలా జరిగినట్లు నేనెప్పటికీ అనుమతించబోను"అని చెప్పారు. ఈ వ్యాఖ్యలపై కెనడా ప్రధాని కార్యాలయం అధికారికంగా స్పందించలేదు. ట్రంప్? తన పోస్టులో కార్నీని 'గవర్నర్?'గా సంబోధించడం విశేషం.

## రష్యా సుంకం' రద్దు?

లభించే అవకాశం కన్పిస్తోంది. రష్యా నుంచి చమురు దిగుమతులు చేసుకుంటున్నందుకు విధించిన 25 శాతం టారిఫ్‌లను రద్దు చేసే అవకాశమున్నట్లు అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ తెలిపారు. "రష్యా నుంచి చమురు దిగుమతులను భారత్? కొద్ది నెలలుగా భారీగా తగ్గించుకుంది. కనుక 25 శాతం సుంకాలను రద్దు చేసే అంశాన్ని మా ప్రభుత్వం పరిశీలించే అవకాశముంది"అని ఆయన చెప్పారు. అమెరికా వార్తా సంస్థ పొలిటికోకి ఇంటర్వ్యూలో ఈ మేరకు వెల్లడించారు. "భారత్‌పై మేం విధించిన 25 శాతం చమురు టారిఫ్ బ్రహ్మాండంగా పని చేసింది. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు దాదాపూగా ఆగిపోయాయి. కనుక వాటిని వెనక్కు తీసుకునే ప్రక్రియ మొదలవుతుందనే భావిస్తున్నా"అని వివరించారు. టారిఫ్?ల వల్లే రష్యా నుంచి భారత చమురు కొనుగోళ్లు భారీగా తగ్గాయని ఇటీవల దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సు సందర్భంగా కూడా బెసెంట్ చెప్పుకొచ్చారు.

## వృద్ధాప్యాన్ని తిప్పికొట్టడం సాధ్యమే, కానీ రిస్క్

బ్లాక్‌రాక్ సీఈఓ లారీ ఫింక్‌తో సంభాషణ సందర్భంగా, మానవుల్లో వృద్ధాప్యాన్ని తిప్పికొట్టే అవకాశం ఉందంటూ ఎలాన్? మస్క్? వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. లారీ ఫింక్‌తో జరిగిన చర్చలో మస్క్ వృద్ధాప్యం అనేది చాలా సులభంగా పరిష్కరించగల సమస్యే కానీ రిస్క్?తో కూడుకున్నదన్నారు. వృద్ధాప్యానికి కారణమేమిటో మనం గుర్తించినపుడు ఏజింగ్? రివర్స్? ప్రక్రియ సులభ మవుతుందని తాను భావిస్తున్నా అన్నారు. వృద్ధాప్యాన్ని తిప్పికొట్టడం సాధ్యమే కానీ మరణానికి సామాజిక ప్రయోజనం ఉంది. అయితే ఇది అంత చిన్న విషయం కాదని ఎందుకంటే శరీరంలోని అన్ని కణాల దాదాపు ఒకే రేటుతో వృద్ధాప్యానికి గురవుతాయి. బాడీలోని 35 ట్రిలియన్ కణాలన్నీ ఒకే వేగంతో వృద్ధాప్యానికి గురవు తాయని, దీని వెనుక ఒక ఖచ్చితమైన 'క్లాక్' (యంత్రాంగం) ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇది కనిపెడితే వృద్ధాప్యాన్ని అరికట్టడం సాధ్యమేనని చెప్పారు.

## ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పై ప్రధానికి ధర్మాన లేఖ

అని లేఖలో ధర్మాన పేర్కొన్నారు."మీరు తీసుకువచ్చిన గ్రామాల సర్వే, గ్రామ ప్రాంతాల్లో అభివృద్ధి చారిత్రాత్మక నిర్ణయం. 566. 23 కోట్ల రూపాయలతో 3.20 లక్షల గ్రామాల్లో డ్రోన్ సర్వే విజయవంతంగా పూర్తి చేశారు. జాతీయ భూ రికార్డుల ఆధునీకరణ, మోడరనైజేషన్ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేశారు. నాలుగు దశాబ్దాలుగా ప్రజా జీవితంలో మీరు ఉన్నారు. 'భూమి' అనే రాష్ట్ర జాబితాలోని అంశంపై చేసిన కృషి గురించి నాకు స్పష్టమైన అవగాహన ఉంది. భూ రికార్డులను ఆధునీకరించాల్సిన అవసరం ఎంతో ఉంది. కేంద్ర ప్రభుత్వం నీతి ఆయోగ్ తో కలిసి ఈ ముసాయిదా చట్టం తయారు చేసి అన్ని రాష్ట్రాలకు పంపించింది. పౌరుల మధ్య వివాదరహిత సామరస్యాన్ని పెంపొందించడానికి ఈ చర్యలు మీ ప్రభుత్వం చేపట్టింది.

## ఏపీ సీఎం చంద్రబాబు సంస్కరణలతోనే డిస్కంలకు దేశ స్థాయిలో మెరుగైన రేటింగ్?

నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో చేపట్టిన సమగ్ర విద్యుత్ సంస్కరణల ఫలితంగానే రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థలు (డిస్కంలు) దేశ స్థాయిలో మెరుగైన రేటింగ్?లు సాధించాయని తెలిపారు. కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ విడుదల చేసిన తాజా వార్షిక నివేదికలో రాష్ట్ర డిస్కంల పనితీరుకు ఉన్నత రేటింగ్?లు లభించడంపై మంత్రి హర్షం వ్యక్తం చేశారు.గత ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాల కోసం విద్యుత్ రంగాన్ని నాశనం చేసిందని, అప్పుల ఊబిలో ముంచి డిస్కంలను నిర్వీర్యం చేసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యుత్ రంగంపై ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి గుర్తు చేశారు. సాంకేతిక, వాణిజ్య నష్టాలను గణనీయంగా తగ్గించడం, విద్యుత్ బిల్లుల వసూలు సామర్థ్యాన్ని పెంచడం, అలాగే రాష్ట్ర ప్రభుత్వం నుంచి సబ్సిడీలను జాప్యం లేకుండా విడుదల చేయడం వంటి చర్యలతో డిస్కంల పనితీరు మెరుగుపడిందన్నారు. ఇవే దేశ స్థాయిలో రేటింగ్?లు పెరగడానికి కారణమని స్పష్టం చేశారు. ఈ విజయానికి కారణమైన విద్యుత్ శాఖ ఉద్యోగులు, ఇంజినీర్లు, ఫీల్డ్ సిబ్బందిని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రతి ఉద్యోగి అంకితభావంతో, రెట్టింపు ఉత్సాహంతో పని చేయడం వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని అన్నారు.

## భూ భారతిలో అవకతవకలకు కారణం ధరణినే

భూభారతి రిజిస్ట్రేషన్ అవకతవకల విలువ తనకు తెలిసి రూ.3 కోట్ల90 లక్షలు మాత్రమేనన్నారు. ఇవాళ ఖమ్మంలో శిక్షణ పొందిన సర్వేయర్లకు లైసెన్స్ లు పంపిణీ చేసిన పొంగులేటి ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. ఈ అవకతవకలపై కేసులు నమోదు చేసి బాధ్యులను అరెస్టు చేశామన్నారు. ధరణి అక్రమాలపై ఫోరెన్సిక్ ఆడిట్ చేయిస్తున్నామని వెల్లడించారు. ధరణి సమస్యలతో ఇబ్బంది పడ్డ వారికి భూభారతితో పరిష్కారం చూపించామన్నారు.రేపు, ఎల్లుండి రాష్ట్రవ్యాప్తంగా మిలిగిన అన్ని జిల్లాల్లో సెకండ్ ఫేజ్ కింద క్వాలిఫై అయిన సర్వేయర్లకు నియామక పత్రాలు అందజేస్తామన్నారు. సర్వేయర్లందరికి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన రోవర్స్ ను అందిస్తామన్నారు. మొదటి విడత కింద ఇప్పటికే 600 పీసులను కొనుగోలు చేశామని వీటిని ఇప్పటికే కొన్ని జిల్లాలకు పంపిణీ చేశామని మిగిలిన జిల్లాలకు అతి త్వరలోనే పంపిణీ చేస్తామన్నారు. ల్యాండ్ సర్వే కోసం ఇప్పటి వరకు ఉపయోగిస్తు విధానానికి ఫుల్ స్టాప్ పెట్టి రోవర్స్ విధానం తీసుకువస్తామన్నారు.పాత పద్ధతులకు స్వస్తి.. ఆధునిక 'రోవర్స్'తో కొలతలు.. భూములకు సంబంధించి ప్రతి అంగుళాన్ని డిజిటలైజ్ చేసి, యజమానులకు శాశ్వత యాజమాన్య భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.గత ప్రభుత్వం 'ధరణి' ద్వారా సృష్టించిన చిక్కుముడులను విప్పుతూ.. రైతులకు చుట్టంలా ఉండేలా 'భూభారతి' చట్టాన్ని అమలులోకి తెచ్చామని ఆయన వెల్లడించారు. ఆదివారం ఖమ్మం కలెక్టరేట్ (ఐడీఓసీ)లో శిక్షణ పూర్తి చేసుకున్న లైసెన్స్‌డ్ సర్వేయర్లకు ఆయన ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. "గతంలోని టేపులు, గొలుసుల పద్ధతులకు స్వస్తి పలికి, సెంటీమీటర్ల తేడాతో ఖచ్చితత్వం వచ్చేలా 'రోవర్స్' సాంకేతికతను వాడుతున్నాం.

## అన్ని మున్సిపాలిటీలలో కాషాయ జెండా కనబడాలి

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చాలి..బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీలు తోడు దొంగల పార్టీలే అని, సినిమాలో డూప్ ఫైటింగ్ చేస్తున్నట్లు చేస్తూ రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు. కొత్తగూడెం క్లబ్ లో ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నికల విజయ సంకల్ప సభ కార్యక్రమంలో కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. పదేళ్లు కేసీఆర్ కుటుంబం, ఆ పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు దోచుకుంటే, రెండేళ్ల క్రితం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దోచుకోవడాన్ని కొనసాగిస్తుందని మండిపడ్డారు. దోచుకున్న సొమ్మును పంచుకోవడంలో కుటుంబాల్లో గొడవలు వచ్చి రోడ్డున పడ్డారని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలోని రేవంత్ రెడ్డి, వారి మంత్రి వర్గం అంతా దోచుకోవడం, దాచుకోవడం, రాష్ట్రాన్ని లూటీ చేయడంపై దృష్టి పెట్టారని ఆరోపించారు.ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారంటీ లు, 420హామీలు అమలు చేయకుండా ప్రజల దృష్టిని మరల్చుతుందని విమర్శించారు.

## జగన్‌కు ఆ అర్హతే లేదు: మంత్రి నిమ్మల ఆగ్రహం

రాజకీయాల్లో పార్టీని నడిపే అర్హత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి లేదని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు.జగన్ పాదయాత్రపై ఆయన స్పందించారు. జగన్ పాదయాత్ర చేస్తోంది జనం కోసం కాదని, అధికారం కోసమని ఎద్దేవా చేశారు. జగన్ అధికారంలోకి ఉన్న సమయంలో ఇసుక, మైనింగ్, లిక్కర్, భూ కబ్జాలకు పాల్పడ్డారని గుర్తు చేశారు. అసత్యాలు ప్రచారం చేయడంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బ్రాండ్ అంబాసిడర్ అని వ్యాఖ్యానించారు.ప్రజలకు అభివృద్ధి, సంక్షేప పథకాలకు కూటమి ప్రభుత్వం అందిస్తున్నా.. వైసీపీ అబద్ధాలు చెబుతోందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేతలు చెబుతున్న అసత్యాలను టీడీపీ నేతలు, కార్యకర్తలు తిప్పికొట్టాలని మంత్రి నిమ్మల రామానాయుడు పిలుపునిచ్చారు

## నిజామాబాద్ ఘటన అత్యంత దురదృష్టకరం.. చట్టప్రకారం శిక్ష తప్పదు

నిజామాబాద్‌లో గంజాయి స్మగ్లర్ల దాడిలో గాయపడి నిమ్స్‌లో చికిత్స పొందుతున్న ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్యను, ఆమె కుటుంబ సభ్యులను ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సోమవారం పరామర్శించారు. సౌమ్యపై దాడి దురదృష్టకరమని మంత్రి విచారం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఎక్సైజ్, పోలీస్, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది ఈ లక్ష్యాన్ని చేరుకునేందుకు ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు మంత్రి.ఈ క్రమంలోనే నిజామాబాద్‌లో జరిగిన ఘటన అత్యంత దురదృష్టకరమని రాజ నర్సింహ అన్నారు. ఇందులు కారకులైన ప్రతి ఒక్కరినీ చట్టప్రకారం కఠినంగా శిక్షిస్తామని స్పష్టం చేశారు. సౌమ్య ఆరోగ్య పరిస్థితి నిన్నటి కంటే మెరుగైనప్పటికీ.. ఇంకా ఆమె కండీషన్ క్రిటికల్ గానే ఉందని తెలిపారు. నిమ్స్?లో సుశిక్షితులైన సీనియర్ వైద్యుల బృందం, సౌమ్యకు అత్యాధునిక వసతులతో కూడిన మెరుగైన వైద్య సేవలు అందిస్తోందన్నారు.

# అమరావతిలో జాతీయజెండాను ఎగురవేయడం ఆనందంగా ఉంది

నదుల అనుసంధానం చేస్తామని గవర్నర్ వెల్లడించారు. పొరుగు, రాష్ట్రాలకు ఇబ్బంది లేకుండా సముద్రంలో కలిసే జలాల్లోనే మళ్లిస్తామని గవర్నర్ అబ్దుల్ నజీర్ స్పష్టం చేశారు. అంతేకాదు ఉగాది నాటికి మరో 5 లక్షల కుటుంబాలకు ఇళ్లు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వం రాజధాని ప్రాజెక్టును ఆపేసిందని, రోడ్లను నిర్లక్ష్యం చేసిందని గవర్నర్ అబ్దుల్ నజీర్ గుర్తు చేశారు.రాష్ట్ర ప్రజలే.. ప్రగతికి నిజమైన శిల్పులు అని గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు. సోమవారం తొలివారి అమరావతిలో గణతంత్ర దినోత్సవ వేడుకలు జరగ్గా..ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. శకటాల ప్రదర్శన తర్వాత.. గవర్నర్ ప్రసంగిస్తూ.. తొలిసారి మన రాజధాని అమరావతిలో జాతీయజెండాను ఎగురవేయడం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న వారితో ఈ శుభ క్షణాన్ని పంచుకోవడం ఎంతో గర్వంగా ఉందని తెలిపారు.రాష్ట్రానికి కొన్నేళ్లుగా స్పష్టమైన దిశ లేకపోవడంతో అభివృద్ధి నిలిచిపోయిందని, రాజధాని నిర్మాణం ఆగిపోవడంతో ఆర్థిక విశ్వాసం దెబ్బతిందన్నారు. ఇప్పుడిప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని గవర్నర్ పేర్కొన్నారు. ప్రభుత్వం తీసుకునే ప్రతీ చర్య ప్రజల ఆకాంక్షలను తీర్చి వృద్ధిని పునరుద్ధరించేందుకేనని, ఆ ఫలితాలు ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తున్నాయని గవర్నర్ తెలిపారు. కూటమి ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టుల నిర్మాణాలు ముందుకు సాగుతున్నాయని, సంస్థలు బలం పుంజుకుంటున్నాయని, రాష్ట్రంలో ఉద్యోగాల కల్పన మొదలైందని, ప్రజల విశ్వాసం మళ్లీ స్థాపితమవుతోందన్నారు. స్వర్ణాంధ్ర -2047 కార్యాచరణను స్పష్టమైన దృష్టిలో కూటమి ప్రభుత్వం స్థిరపరిచిందని అభినందించారు. 2047 నాటికి ప్రపంచంతో పోటీ పడేలా రాష్ట్రాన్ని తీర్చిదిద్దడమే తమ ముందున్న లక్ష్యమని గవర్నర్ తెలిపారు. కాలానుగుణంగా పాలన మారాలన్నది ప్రభుత్వ సిద్ధాంతమని చెప్పారు.రాష్ట్ర పాలనలో టెక్నాలజీ కొత్తపుంతలు తొక్కుతోందని, ప్రస్తుతం మనముందున్న టెక్నాలజీతో క్షణాల్లో పాలన చేరేలా వ్యవస్థను తీర్చిదిద్దుతున్నామని, స్వర్ణాంధ్ర 2047 సంకల్పంతో సమాన అవకాశాల సమాజాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు. వాట్సప్ లోనే 119 ప్రభుత్వ సేవలు అందుబాటులోకి వచ్చాయని గుర్తుచేశారు. రాష్ట్రంలో ప్రతీ పౌరుడికి గౌరవం, అవకాశాలు కల్పిస్తామని, అందరికీ న్యాయం చేస్తామని గవర్నర్ హామీ ఇచ్చారు. కలసికట్టుగా ఆరోగ్య, ఆనంద, సౌభాగ్య ఆంధ్రప్రదేశ్ ను.. ప్రతీ గ్రామం సుభిక్షంగా, ప్రతి పట్టణం చైతన్యవంతంగా, ప్రతి నగరం సుస్థిరంగా ఎదిగే నిర్మిద్దామని రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు. మన రాష్ట్రం డ్రోన్ ఆంధ్రప్రదేశ్ గా ఎదుగుతోందని, ఓర్వకల్లులో 300 ఎకరాల విస్తీర్ణంలో డ్రోన్ సిటీ నిర్మాణం జరుగుతోందని తెలిపారు.రాష్ట్రంలో సుపరిపాలనకు గవర్నర్ అబ్దుల్ నజీర్ 10 సూత్రాలను ప్రతిపాదించారు. పేదరికం లేని సమాజం, యువగళం లక్ష్యాలు, జనాభా నిర్వహణ - మానవ వనరుల అభివృద్ధి, నీటి భద్రత, ఇంధనం, అగ్రిటెక్, మౌలిక సదుపాయాలు, బ్రాండ్ ఏపీ, స్వచ్ఛాంధ్ర, స్మార్ట్ గవర్నెన్స్ లక్ష్యాలను వివరించారు. టెక్నాలజీ.. సేవలను వేగంగా, జీవనాన్ని మరింత సులభంగా మారుస్తోందన్నారు. దేశంలోనే తొలి క్వాంటం కంప్యూటర్ ను అమరావతిలో ఏర్పాటు చేస్తున్నామని, స్పేస్ సిటీ ఏర్పాటుతో ఏపీని ఆవిష్కరణల కేంద్రంగా నిలబెడుతున్నామని వివరించారు.రాష్ట్రంలో పేదరికాన్ని నిర్మూలించడమే లక్ష్యంగా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నట్లు గవర్నర్ అబ్దుల్ నజీర్ వివరించారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ రూ.4వేలకు పెంచడం, ఆటో డ్రైవర్లకు రూ.436 కోట్లు, ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం, మహిళల కోసం ఉచిత బస్సు పథకం, బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నామని వివరించారు. ట్రైబల్ వెల్ఫేర్ కింద రూ.8 వేల కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నామని, ఇమామ్, మౌజీలు, పాస్టర్లకు కూడా ఆర్థిక సహాయం అందిస్తున్నామని గవర్నర్ తెలిపారు.ఏపీ రాజధాని అమరావతిలో తొలిసారి ప్రభుత్వం గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహిస్తోంది. రాయపూడి సమీపంలో సీడ్ యాక్సెస్ రోడ్డు పక్కన ఉన్న ఎమ్మెల్యే క్వార్టర్స్ నుంచి హైకోర్టుకు వెళ్లే దారిలో 22 ఎకరాల విస్తీర్ణంలో ఈ వేడుకలు జరుగుతున్నాయి.గవర్నర్ అబ్దుల్ నజీర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలి

తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో చేవెళ్ల నియోజకవర్గంలోని పలువురు బీజేపీ నేతలు.. బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు కేటీఆర్. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజలకు న్యాయం జరగాలంటే పార్టీ అధినేత కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలన్నారు. రెండోసారి మోసపోతే.. మనం తప్పు చేసిన వాళ్లమవుతామని చెప్పారు. ఈసారి కేసీఆర్ సీఎం అయితే తెలంగాణలో మిగిలిన సమస్యలు పరిష్కారమవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.చేవెళ్లలో కాలె యాదయ్యను తన మనిషి అనుకుని కేసీఆర్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించారని కేటీఆర్ గుర్తు చేశారు. కానీ గెలిపించిన కొన్ని రోజులకే.. ఆయన కాంగ్రెస్ గూటికి వెళ్లాడంటూ మండిపడ్డారు. యాదయ్య పార్టీ మారినట్లు ఆధారాలున్నాయని.. ఆయనపై వేటు వేయాలని స్పీకర్‌ను కోరామన్నారు. కానీ యాదయ్య.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అని స్పీకర్ అంటున్నారని పేర్కొన్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, యాదయ్యలు చిన్ననాటి నుంచీ దోస్తులని.. వీరిద్దరూ ఒకే బండిపై తిరిగేవారని కేటీఆర్ చెప్పుకొచ్చారు.మహాభారతంలో ధృతరాష్ట్రుడికి ఏమీ కనిపించనట్లు.. పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో సభాపతి అలానే వ్యవహరిస్తున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. చేవెళ్లలో ఐదేళ్ల అబ్బాయిని అడిగినా.. కాలె యాదయ్య పార్టీ మారాడనే చెబుతారన్నారు. కానీ స్పీకర్ మాత్రం ఆయన బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నారని చెబుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు.. తాము పార్టీ మారామని చెప్పే దమ్ములేదని కేటీఆర్ అన్నారు.ఎన్నికల ప్రచార సమయంలో చేవెళ్లలో దళితులకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే చాలా హామీలు ఇచ్చారని చెప్పారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్. ప్రతీ దళిత కుటుంబానికి రూ.12 లక్షలు కాదు కదా.. కనీసం 12 పైసలు కూడా ఇవ్వలేదన్నారు. వృద్ధులకు పింఛన్లు పెంచుతామని చెప్పి మోసం చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ అందరినీ కడుపులో పెట్టుకుని చూసేవారని వివరించారు.నాట్లు వేసే సమయంలో టింగ్ టింగ్‌మంటూ రైతుల అకౌంట్లలో రైతుబంధు పడేదంటూ ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై నిలదీస్తుంటే.. తమపై కేసులు పెట్టి బూతులు మాట్లాడుతున్నారని విమర్శించారు. బూతులు తమకూ వచ్చన్న ఆయన.. మాట్లాడేందుకు సంస్కారం అడ్డొస్తోందన్నారు. ప్రజల దయతో తామంతా మంత్రులమయ్యామని కేటీఆర్ చెప్పారు. ధైర్యం ఉంటే బీఆర్ఎస్‌లో గెలిచి కాంగ్రెస్‌లో చేరిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యపై చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు. చేవెళ్ల మాజీ ఎంపీపీ విజయ్ భాస్కర్ రెడ్డి ఆయన అనుచరులు కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్?పై కేటీఆర్ విమర్శలు గుప్పించారు. 'కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మేనిఫెస్టోను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తుంగలో తొక్కారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకుండా, అధికారంలోకి వచ్చిన తర్వాత పరిపాలనను పక్కన పెట్టారు. మేం అప్పుడు చెప్పాం.. ఇప్పుడూ చెబుతున్నాం. కాంగ్రెస్ పార్టీ హామీలు ఇచ్చి మోసం చేస్తుందని. ఇప్పుడు అది నిజమైంది.రేవంత్ రెడ్డి రెండు సంవత్సరాల కాలంలో వృద్ధుల నుంచి ఆడబిడ్డల వరకు, విద్యార్థులు, ప్రభుత్వ ఉద్యోగులు ఇలా ప్రతి వర్గాన్ని మోసం చేశారు. శాసనసభ స్పీకర్ ధృతరాష్ట్రుని పోలి కళ్ళకు గంతలు కట్టుకొని నిజాలు చూడలేకపోతున్నారు. చేవెళ్ల నాయకుడు కాలె యాదయ్య కాంగ్రెస్ పార్టీలో చేరి కాంగ్రెస్ కార్యక్రమాల్లో పాల్గొంటున్నా, స్పీకర్ మాత్రం ఆయనను ఇంకా బీఆర్ఎస్ సభ్యుడిగానే గుర్తిస్తున్నారు. యాదయ్య స్వయంగా తాను కాంగ్రెస్‌లో ఉన్నానని చెబుతున్నా స్పీకర్ మాత్రం ఒప్పుకోవడం లేదు. కాంగ్రెస్‌కు ధైర్యం ఉంటే తమ పార్టీలో చేరిన యాదయ్యపై చర్యలు తీసుకొని ఎన్నికలకు రావాలి' అని సవాల్ విసిరారు.రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. 'కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే మళ్ళీ అదే మోసం కొనసాగుతుంది. కేసీఆర్ వస్తేనే రాష్ట్రం బాగుపడుతుంది. ప్రజలకు న్యాయం జరుగుతుంది'అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మేనిఫెస్టోను సీఎం రేవంత్ రెడ్డి తుంగలో తొక్కుతున్నాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. అనేక అబద్ధాలు, అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను పక్కన పెట్టారు, పరిపాలన వదిలేశారని మండిపడ్డారు. చేవెళ్ల నియోజకవర్గానికి చెందిన బీజేపీ నేత, మాజీ ఎంపీపీ విజయ్ భాస్కర్ రెడ్డి తన అనుచరులతో కలిసి ఇవాళ బీఆర్ఎస్?లో చేరారు. హైదరాబాద్?లోని తెలంగాణ భవన్?లో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కేటీఆర్ గులాబీ కండువా కప్పి ఆయన్ను పార్టీలోకి ఆహ్వానించారు.

## తెలుగు జాతి ఖ్యాతి.. పద్మ పురస్కార గ్రహీతలకు సీఎం చంద్రబాబు అభినందనలు

ఇది తెలుగు జాతికి గర్వకారణమని ఆయన కొనియాడారు. వివిధ రంగాల్లో విశేష సేవలు అందించి, ఈ పురస్కారాలకు ఎంపికైన వారిని ఉద్దేశించి ముఖ్యమంత్రి ఒక ప్రకటన విడుదల చేశారు.

పురస్కార గ్రహీతలు వీరే..

ముఖ్యమంత్రి తన సందేశంలో పలువురు ప్రముఖులను పేరుపేరునా అభినందించారు..

పద్మభూషణ్: ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ నోరి దత్తాత్రేయుడు.

పద్మశ్రీ: యూజీసీ మాజీ ఛైర్మన్ మామిడాల జగదీశ్ కుమార్.

కళా రంగం: ప్రముఖ సినీ నటులు గద్దె బాబూ రాజేంద్ర ప్రసాద్, మాగంటి మురళీ మోహన్, మరియు కూచిపూడి నృత్యకారిణి దీపికారెడ్డి.

వైద్య రంగం: పాల్కొండ విజయ్ ఆనంద్ రెడ్డి, గూడూరు వెంకట్రావు.

సైన్స్ అండ్ ఇంజనీరింగ్: కృష్ణమూర్తి బాల సుబ్రహ్మణియన్, డాక్టర్ కుమారస్వామి తంగరాజ్, గడ్డమనుగు చంద్రమౌళి.

సాహిత్యం: వెంపటి కుటుంబ శాస్త్రి.

ఇతర రంగాలు: పశుసంవర్ధక, పాడి పరిశ్రమ విభాగంలో రామారెడ్డి మామిడి (మరణానంతరం), కళా రంగం నుంచి గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ (మరణానంతరం)లకు అభినందనలు తెలిపారు.

స్ఫూర్తిదాయకం..

'తెలుగు రాష్ట్రాల నుంచి ఇంతమంది ప్రతిభావంతులకు ఈ గౌరవం దక్కడం నాకెంతో ఆనందాన్ని కలిగించింది. వీరి సేవలు, కృషి సమాజానికి, ముఖ్యంగా యువతకు స్ఫూర్తిదాయకం. తెలుగు జాతి ఖ్యాతి ప్రపంచవ్యాప్తంగా మరింతగా వెలుగొందాలని ఆకాంక్షిస్తున్నాను' అని సీఎం చంద్రబాబు తన ప్రకటనలో పేర్కొన్నారు.సీఎం చంద్రబాబు నాయుడునిర్వహించారు.పార్లమెంట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై పార్టీ ఎంపీలకు ఆయన దిశానిర్దేశం నిర్దేశం చేశారు. రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులు, ఆర్థిక సహాయంపై చర్చించారు. పార్లమెంట్ సమావేశాల్లో అమరావతి చట్టబద్ధతపై బిల్లు పెట్టే చాన్స్ ఉందని ఉందన్న నేపథ్యంలో ఎంపీలకు చంద్రబాబు కీలక సూచనలు చేశారు. పోలవరం నిధులపైనా చర్చించారు. అమరావతికి ఇప్పటికే రూ. 15 వేల కోట్ల నిధులను విడుదల చేసిన విషయం తెలిసిందే. అయితే ఇదే తరహా సాయం చేయాలని పార్లమెంట్ సమావేశాల్లో కేంద్రాన్ని కోరాలని ఎంపీలకు చంద్రబాబు సూచించారు. విశాఖ రైల్వే జోన్, వెనుకబడిన జిల్లాలకు నిధులు, హైవేలు, ఇతర అంశాలను పార్లమెంట్ సమావేశాల్లో ప్రస్తావించాలని ఎంపీలకు సీఎం చంద్రబాబు తెలిపారు.కాగా ఈ నెల 28 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఫిబ్రవరి 1న బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నాయి.

## వివిధ రంగాల్లో వారు సాధించిన అత్యున్నత గుర్తింపు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం

పద్మ పురస్కారాలను ప్రకటించిన సందర్భంగా ఆయన స్పందిస్తూ, "తమ విశిష్ట సేవలతో దేశానికి, తెలుగు రాష్ట్రాలకు పేరు తెచ్చిన విజేతలందరికీ హృదయపూర్వక అభినందనలు. వివిధ రంగాల్లో మీరు సాధించిన అత్యున్నత గుర్తింపు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం. మీ సేవలు నిరంతరం కొనసాగాలని ఆశిస్తున్నాను" అని వైఎస్ జగన్ పేర్కొన్నారు.గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఒకరోజు ముందుగానే కేంద్రం పద్మ పురస్కారాల జాబితాను విడుదల చేసింది. ఈ క్రమంలో ఎక్స్ వేదికగా జగన్ పురస్కార గ్రహీతలకు అభినందనలు తెలియజేశారు. తెలుగు రాష్ట్రాల నుంచి 13 మంది ప్రముఖులకు పద్మ పురస్కారాలు లభించాయి. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా తెలుగు ప్రజలకు వైఎస్సార్?సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్? జగన్?మోహన్? రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు వైఎస్? జగన్? ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. 'గణతంత్ర దినోత్సవం సందర్భంగా మన దేశ సార్వభౌమత్వాన్ని ఘనంగా జరుపుకుందాం. ఐక్యత, అభివృద్ధికి ప్రేరణనిస్తూ జాతీయ జెండా ఎప్పుడూ ఎగురుతూ ఉండాలి. గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు.. జై హింద్' అని పేర్కొన్నారు. క్యాన్సర్? మరణ శాసనం కాదు... సరైన సమయంలో గుర్తిస్తే ఆ మహమ్మారిని జయించవచ్చని నిరూపించి అంతర్జాతీయంగా ప్రసిద్ధిగాంచిన తెలుగుతేజం, ప్రముఖ క్యాన్సర్? వైద్య నిపుణులు డాక్టర్? నోరి దత్తాత్రేయుడును 'పద్మ' పురస్కారం వరించింది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం పద్మ అవార్డులను ఆదివారం ప్రకటించింది. వైద్య విభాగంలో డాక్టర్? నోరి దత్తాత్రేయుడును పద్మభూషణ్?కు ఎంపిక చేసింది. దీంతో ఆయన చిన్న వయసు నుంచి నడయాడిన కృష్ణాజిల్లా మచిలీపట్నం, మంటాడ, తోట్లవల్లూరు ప్రాంతాల ప్రజలు హర్షం వ్యక్తంచేస్తున్నారు.నోరి దత్తాత్రేయుడు మంటాడ గ్రామంలో 1947 అక్టోబరు 21న జన్మించారు. తల్లిదండ్రులు కనకదుర్గ, సత్యనారాయణ. జిల్లాలోని తోట్లవల్లూరులో ప్రాథమిక విద్యాభ్యాసం, ఉన్నత, పీయూసీ, బీఎస్సీ విద్యను మచిలీపట్నంలోని జైహింద్? హైస్కూల్, ఆంధ్ర జాతీయ కళాశాలలో పూర్తిచేశారు. ఆ తర్వాత కర్నూలు ప్రభుత్వ మెడికల్? కళాశాల నుంచి 1971లో ఎంబీబీఎస్? పట్టా తీసుకున్న ఆయన... ఉస్మానియా మెడికల్? కళాశాలలో పీజీ పూర్తిచేశారు. 1962లో ప్రీ--యూనివర్సిటీ, 1965లో బీఎస్సీ, ఉస్మానియాలో ఎండీ చేసినప్పుడు అత్యధిక మార్కులు రావడంతో మెరిట్? స్కాలర్?షిప్? ఇచ్చారు.ఫిబ్రవరి 1972 నుంచి ఏడాదిపాటు గాంధీ ఆస్పత్రిలో పనిచేశారు. 1973 నుంచి 1976 వరకు హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీకి అనుబంధంగా ఉన్న రేడియం ఇన్?స్టిట్యూట్? అండ్? క్యాన్సర్? ఆస్పత్రిలో రెసిడెంట్? డాక్టర్?గా పనిచేశారు. అనంతరం అమెరికా వెళ్లారు. తల్లిదండ్రులకు 12 మంది సంతానంలో ఆఖరివాడైన నోరి దత్తాత్రేయుడు నాలుగో ఏటలోనే తండ్రిని కృష్ణా వరదల్లో కోల్పోయారు. అనంతరం.. అత్యంత పేదరికం అనుభవిస్తూ తన తల్లి కష్టాన్ని గుర్తెరిగిన ఆయన ప్రపంచంలోనే టాప్? అంకాలజిస్టుల్లో ఒకరిగా ఎదిగారు. క్యాన్సర్? వ్యాధికి సంబంధించి నాలుగు పుస్తకాలు, 200లకు పైగా పేపర్? ప్రజెంటేషన్లు చేశారు. ప్రస్తుతం న్యూయార్క్?లోని ప్రెస్? బైటేరియన్? హాస్పిటల్?లో రేడియేషన్? అంకాలజీ విభాగం వైస్? ఛైర్మన్?గా పనిచేస్తున్నారు. లక్యాన్సర్? చికిత్సల్లో విప్లవాత్మక మార్పులు ప్రవేశపెట్టడంలో నోరి దత్తాత్రేయుడు కీలకపాత్ర పోషించి ప్రపంచస్థాయిలో గుర్తింపు పొందారు. క్యాన్సర్? బాధితులకు రేడియేషన్? థెరపీలో రేడియేషన్? మోతాదును అత్యంత కచ్?చితంగా లెక్కించడం కోసం బ్రాకీ థెరపీని కంప్యూటర్? సాఫ్ట్?వేర్?తో అనుసంధానం చేయడంలో కీలకంగా వ్యవహరించారు. నేషనల్? క్యాన్సర్? ఇన్?స్టిట్యూట్? చేపట్టిన అనేక క్లినికల్? ట్రయల్స్?కు ఆయన ప్రధాన పరిశోధకుడిగా ఉన్నారు. ఆయన మెమోరియల్? స్లోన్?--కెట్టెరింగ్? క్యాన్సర్? సెంటర్? అలూమ్ని సొసైటీ విశిష్ట పూర్వ విద్యార్థుల అవార్డు పొందారు.క్యాన్సర్? నియంత్రణపై ప్రత్యేక దృష్టిపెట్టిన గత వైఎస్? జగన్? ప్రభుత్వం డాక్టర్? నోరిని సలహాదారునిగా నియమించింది. ప్రభుత్వ సలహాదారు (సమగ్ర క్యాన్సర్? సంరక్షణ)గా 2021లో నియమితులయ్యారు. గత ప్రభుత్వంలో కాంప్రహెన్సివ్? క్యాన్సర్? కేర్? రూపకల్పన, అమలులో డాక్టర్? నోరి సలహాలు, సూచనలు ఇచ్చారు. క్యాన్సర్?ను ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స చేస్తే మరణాలు, వ్యాధి భారాన్ని నియంత్రించేందుకు క్యాన్సర్? స్క్రీనింగ్? కార్యక్రమం రూపకల్పనలో కీలకంగా వ్యవహరించారు. ప్రస్తుత చంద్రబాబు ప్రభుత్వంలోనూ ఆయన సలహాదారునిగా ఉన్నారు.ప్రెస్ మీట్ పెట్టగానే మా గుంట నక్క ప్రెస్ మీట్ పెట్టారని, గుంట నక్క ప్రెస్ మీట్ ను గుడ్డిగా నమ్మి కేటీఆర్ ప్రెస్ మీట్ పెట్టారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. బంజారాహిల్స్ లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన కవిత..ఈ వ్యవహారంలో పెద్ద తిమింగలం మెగాను కాపాడేందుకు హరీశ్ రావు పాట్లు పడుతున్నారని ఆరోపించారు.

## రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలే ప్రభుత్వానికి మార్గదర్శకం

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆదివారం సాయంత్రం జాతినుద్దేశించి ప్రసంగించారు. న్యాయం, సోదరభావం అనే రెండు కీలకమైన అంశాలను మన రాజ్యాంగం నిర్వచించిందని, అవే గణతంత్రానికి పునాదులని ఆమె స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న దార్శనికత, రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలను ఆమె తన ప్రసంగంలో ప్రముఖంగా ప్రస్తావించారు.దేశాభివృద్ధి ప్రయాణంలో మహిళలు కీలక మైలురాళ్లను సృష్టిస్తున్నారని, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తున్నారని రాష్ట్రపతి ప్రశంసించారు. దేశ భద్రతకు కాపలా కాస్తున్న సాయుధ బలగాల శౌర్య పరాక్రమాలను కొనియాడుతూ, 'ఆపరేషన్ సిందూర్'ను ఆమె గుర్తుచేశారు. దేశ పురోభివృద్ధికి దోహదపడుతున్న రైతులు, శాస్త్రవేత్తలు, వైద్యులు, సైనిక, పోలీసు సిబ్బంది, వ్యాపారవేత్తలు, యువత సేవలను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేయడానికి ఎన్నికలలో పాల్గొనడం పౌరుల బాధ్యత అని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఇచ్చిన సందేశాన్ని రాష్ట్రపతి ఈ సందర్భంగా గుర్తుచేశారు. వందేమాతరం 150వ వార్షికోత్సవ వేడుకలతో పాటు సర్దార్ పటేల్, నేతాజీ సుభాష్ చంద్రబోస్?లకు నివాళులర్పించిన కార్యక్రమాలను కూడా ఆమె ప్రస్తావించారు.భారత ప్రజాస్వామ్య క్యాలెండర్‌లో అత్యంత ముఖ్యమైన ఈ వార్షిక ప్రసంగం దేశవ్యాప్తంగా కోట్లాది మంది పౌరులకు చేరింది. ఆదివారం రాత్రి 7 గంటలకు ప్రారంభమైన ఈ ప్రసంగాన్ని ఆకాశవాణి జాతీయ నెట్‌వర్క్‌తో పాటు అన్ని దూరదర్శన్ ఛానెళ్లలో ప్రసారం చేశారు. మొదట హిందీలో, ఆ తర్వాత ఆంగ్లంలో రాష్ట్రపతి ప్రసంగించారు. అనంతరం, దూరదర్శన్ ప్రాంతీయ ఛానెళ్లు వివిధ ప్రాంతీయ భాషలలో ఈ సందేశాన్ని ప్రసారం చేశాయి. దీనివల్ల దేశంలోని వివిధ రాష్ట్రాల ప్రజలు తమ మాతృభాషలో రాష్ట్రపతి సందేశాన్ని వినే అవకాశం కలిగింది.గణతంత్ర భారతదేశం ఆవిర్భవించిన తొలి నాళ్ల నుంచి రాష్ట్రపతి ప్రసంగం ఒక సంప్రదాయంగా కొనసాగుతోంది. ఇది దేశ ప్రగతి, విజయాలు, సవాళ్లను సమీక్షించుకోవడానికి ఒక అవకాశంగా నిలుస్తుంది. 1950లో భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన చారిత్రక రోజుకు గుర్తుగా గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఆ రోజునే మన దేశం సార్వభౌమ, ప్రజాస్వామ్య గణతంత్రంగా అవతరించింది. ఈ నేపథ్యంలో రాష్ట్రపతి ప్రసంగం, జనవరి 26 వేడుకలకు స్ఫూర్తిదాయకమైన స్వరాన్ని అందిస్తూ, ఐక్యత ప్రాముఖ్యతను మరోసారి గుర్తుచేసింది.లాభాల్లోనూ కాంగ్రెస్ నేతలు కక్కుర్తి పడ్డారునిన్నటి భట్టి విక్రమార ప్రెస్‌మీట్ ఉల్టా చోర్ కొత్వాల్ కో డాంటే అనే సామెతను తలపించింది. సామ్?ను సమర్థించుకునేందుకు సంబంధం లేని కాగితాలతో మసిపూసి మారేడుకాయ చేశారు. సైనిక్ స్కూల్‌లో బట్టలు ఆరబెట్టే మిషన్ కోసం పెట్టిన నిబంధనను తెచ్చి.. వేల కోట్ల సింగరేణి ఓబీ కాంట్రాక్టులకు ముడిపెట్టడం హాస్యాస్పదం. ఇది ప్రజలను తప్పుదోవ పట్టించడమే. జనవరిలో సైట్ విజిట్ నిబం ధన లేకుండా 7శాతం తకువకు టెండర్లు ఖరారైతే.. మే నెలలో ఆ నిబంధన పెట్టి అంచనా రేట్ల కంటే ఎకువకు ఎందుకు కట్టబెట్టారు సింగరేణి సామ్ సూత్రధారి రేవంత్‌రెడ్డి అయితే.. పాత్రధారి ఆయన బావమరిది సృజన్‌రెడ్డి అని.. సాక్షాత్తు దొంగే రేవంత్‌రెడ్డి అయినప్పుడు ఆయనతో మాట్లాడితే న్యాయం జరుగుతుందా అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ హరీశ్‌రావు సూటిగా ప్రశ్నించారు. 'నాకు లేఖ రాయండి, నేను రేవంత్‌రెడ్డితో మాట్లాడతా' అని భట్టి అనడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. సామ్‌కు ఎవరు బాధ్యులు ఎంత నష్టం జరిగింది లబ్ధిపొందిన వారెవరు ఈ మూడు కీలక ప్రశ్నల్లో ఒకదానికైనా భట్టి సమాధానం చెప్పకుండా దాటవేశారని మండిపడ్డారు.

అఖండ భూమి

మంగళవారం 27 - 01 - 2026

## కలెక్టర్ పి. శ్రీనివాసులు ఉత్తమ సామాజిక సేవ అవార్డు అందుకున్న డా" షేక్. ఇస్మాయిల్



**యర్రగొండపాలెం జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం సామాజిక సేవ సంఘ సంస్కర్త ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ షేక్ ఇస్మాయిల్ ఉత్తమ సామాజిక సేవ అవార్డుకు ఎంపికై సోమవారం మార్కాపురం కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు చేతులు మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. పశ్చిమ ప్రకాశం జిల్లాలో ఎంతోమంది నిరుపేద ప్రజలకు కుల మతాలకు పార్టీలకు అతీతంగా అనేక సేవలు అందించినందుకు ఆయనకు ఇలాంటి గౌరవం తగ్గడం అభినందనీయమని యర్రగొండపాలెం ప్రాంత ప్రజలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## అనాధ బాలలతో కలిసి గణతంత్ర దినోత్సవం వేడుకలు జరుపుకోవడం నాకు ఒక అదృష్టం అడ్వకేట్ పరిశా వెంకట్





**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** గణతంత్ర దినోత్సవం వేడుకలు అనాధ బాలుర మధ్య జాతీయ పండుగ జరుపుకోవడం ఒక అదృష్టం గర్వకారణం రాజ్యాంగ హక్కులు--బాధ్యతలపై విద్యార్థులకు అవగాహన గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఏయ్ పర్ సేవా ఫౌండేషన్ ఆహ్వానం మేరకు నిర్వహించిన కార్యక్రమానికి ప్రముఖ న్యాయవాది పరిశా వెంకట్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనాధ బాలుర మధ్య జాతీయ పండుగను జరుపుకోవడం ఎంతో సేవా సంతృప్తిని కలిగించిందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. విద్యార్థులను ఉద్దేశించి పరిశా వెంకట్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యత భారత రాజ్యాంగం అందించిన ప్రాథమిక హక్కులు ప్రతి పౌరుడు నిర్వర్తించాల్సిన మౌలిక బాధ్యతలు గురించి సులభమైన భాషలో వివరించారురాజ్యాంగం కేవలం చట్టాల సంకలనం కాదని ప్రజల హక్కులను కాపాడే జీవంతమైన పత్రిక అని ఆయన అన్నారు. హక్కులతో పాటు బాధ్యతలు పాటించినప్పుడే నిజమైన గణతంత్ర స్ఫూర్తి నిలుస్తుందని తెలిపారు. విద్యార్థులు చట్టపరమైన అవగాహనతో పాటు నైతిక విలువలను అలవరుచుకొని, భవిష్యత్తులో మంచి పౌరులుగా దేశాభివృద్ధికి తోడ్పడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో దేశభక్తి న్యాయం సమానత్వం పట్ల చైతన్యాన్ని పెంపొందించేలా సాగింది. ఈ సేవా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఏయ్ పర్ సేవా ఫౌండేషన్ నిర్వాహకులను పరిశా వెంకట్ అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయని ఆయన అన్నారు

## ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న బుజ్జి,ఏసురత్నం





**యర్రగొండపాలెం జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** వీధి నిర్వహణలో ప్రజలకు అందించిన ఉత్తమ సేవలకు గాను 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు చేతుల మీదుగా యర్రగొండపాలెం పట్టణ తహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న కంప్యూటర్ ఆపరేటర్ తుడిమేళ్ల ఏసురత్నం మరియు విఆర్ఏ కొర్రపోలు బుజ్జి ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు.

## ఘనంగా నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త. జయసూర్య జన్మదిన వేడుకలు



**నందికొట్కూరు జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు పట్టణం మార్కెట్ యార్డ్ నందు నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త. జయసూర్య జన్మదిన సందర్భంగా మన ప్రియతమ సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి గారి, మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ భాస్కర్ రెడ్డి, మిడ్తూరు మండల కన్వీనర్ కాతా. రమేష్ రెడ్డి,క్లస్టర్ ఇంచార్జ్ జాకీర్ హుసైన్,మద్దిలేటి,సొసైటీ చైర్మన్ మూర్తుజావాలి,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సుధాకర్, కౌన్సిలర్ రబ్బానీ జాకీర్, సర్వోత్తం రెడ్డి,శ్రీకాంత్, మిట్టకందల స్వాములు, ప్రతాప్,కళాకర్,ఆచారి, కుమార్,మహిళా నాయకురాళ్లు లక్ష్మీప్రసన్న, వనజ,మీనాక్షి దేవి,రాజు తదితరులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముద్ర స్కూల్ ఆధ్వర్యంలో ఘనంగా ఘనతంత్ర వేడుకలు.



**యర్రగొండపాలెం, జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలోని ముద్ర హై స్కూల్ నందు 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వాతంత్ర సమరయోధులు భారత రాజ్యాంగం నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ మరియు మహాత్మగాంధీ చిత్ర పటాలకు పూలమాలతో సత్కరించారు.అనంతరం పాఠశాల యాజమాన్యం చైర్మన్ శనగ సాయి కుమార్ రెడ్డి,కరెస్పాండంట్ శనగ సుబ్బారెడ్డి,డైరెక్టర్ శనగ నాగార్జున రెడ్డి,మరియు అడ్మినిస్ట్రటివ్ ఆఫీసర్ అన్నా రవి కుమార్ పతకావిష్కరణ గావించారు.అనంతరం ఆటల పోటీల్లలో గెలుపొందిన విద్యారిని,విద్యార్థులుకు బహమతులు అందచేసి,గణతంత్ర దినోత్సవ సందర్భంగా పిల్లలుకు స్వీట్స్ పంచి పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పుట్టిన గడ్డపై జాతీయ పతాకం ఎగురవేసిన నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి. రాజశేఖర్ రెడ్డి



**నందికొట్కూరు జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం పగిడ్యాల మండలం పాత ముచ్చుమర్రి గ్రామం తను పుట్టిన గడ్డపై టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి. రాజశేఖరరెడ్డి మువ్వన్నెల జెండా ఎగురవేసి ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు.77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం పాత ముచ్చుమర్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నందికొట్కూరు మాజీ శాసనసభ్యులు బైరెడ్డి. రాజశేఖర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి, గ్రామ ప్రజలతో కలిసి వేడుకలను అత్యంత వైభవంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మంది మహనీయుల త్యాగఫలితం, భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్, భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్ వంటి మహనీయుల త్యాగాలను నేటి తరం వారు స్మరించుకుంటూ,వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెచ్ ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామానికి చెందిన, పెద్దలు, యువకులు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పారుమంచాల గ్రామంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు

ముఖ్యఅతిథిగా... మాధవరం. ప్రకాశం..

సర్పంచ్, పారు మంచాల గ్రామం...



**నందికొట్కూరు జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** 77వ గణతంత్ర వేడుకలు ఘనంగా మండలంలోని పారుమంచాల గ్రామంలో సోమవారం రోజు 77 వ గణతంత్ర దినోత్సవం బస్టాండు అవరంలో సచివాలయ సెక్రటరీ శాలు భాష ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది గణతంత్ర వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా గ్రామ సర్పంచ్ మాధవరం. ప్రకాశం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎం. కర్ణ.మండల అధ్యక్షులు రంగస్వామి, రంగన్న,రసూల్, స్వచ్ఛభారత్ కార్మికులు గ్రామ ప్రజలతో కలిసి ముందుగా గాంధీ విగ్రహానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా పూలమాలలు వేసి అనంతరం సచివాలయం సర్పంచ్ మాధవరం.ప్రకాశం జెండా ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ మనకు స్వతంత్రం రాకముందు మన భారత దేశ ప్రజలు బానిసలుగా అమెరికా దేశస్థుల క్రింద వెట్టి చాకిరి చేసేవారని అందుకో దేశ ప్రజలు స్వతంత్రం కొరకు పెద్ద ఎత్తున పోరాటం నిర్వహించారని ఆ పోరాటంలో సుభాష్ చంద్రబోస్ అల్లూరి సీతారామరాజు బాక్సింగ్ లాంటి ఎంతోమంది ప్రాణత్యాగాలు చేసిన అనంతరం స్వతంత్రం వచ్చిందని మన దేశ పరిపాలన ఏ విధంగా పరిపాలించాలి. అనే అంశంపై భారత రాజ్యాంగం రూపొందించిన డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ ఈరోజు అమలు లోకి వచ్చిన దినమని ప్రపంచం లోకెల్లా అతి పెద్ద రాజ్యాంగం అని తెలిపారు అప్పటికీ ఇప్పటికీ చూస్తే కొంత మార్పు జరిగిందని రాజ్యాంగంలో ఉన్న అంశాలన్నీ అమలు అయితే ఇంకా మార్పు జరుగుతుందని అన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందన్నారు అనంతరం స్వచ్ఛభారత్ కార్మికులకు మూడు చక్రాల బండ్లు సభ్యులు సర్పంచ్ చేతుల మీదుగా అందజేశారు.అనంతరం ఎలిమెంటరీ స్కూల్ లో ఉపాధ్యాయులు చైర్మన్ తో కలిసి జెండా ఆవిష్కరించారు అనంతరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జెండా ఆవిష్కరించి అనంతరం హై స్కూల్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు .ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం శాఖ కార్యదర్శి శ్రీను.కే శ్రీను తదితరులు పాల్గొన్నారు

## ప్రపంచంలో అతిపెద్ద రాజ్యాంగం భారత రాజ్యాంగం

డాక్టర్ గ్లోరి యానెట్ సొపాటి

తెలుగుదేశం పార్టి పార్లమెంట్ అధికార ప్రతినిధి

**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ జనవరి 26 (అఖండ భూమి న్యూస్) :** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ఆదేశానుసారం పిట్టలవానిపాలెం మండలం సంగుపాలెం సచివాలయం ఆవరణ లో జాతీయ పతాకాన్ని డాక్టర్ గ్లోరి యానెట్ సొపాటి బాపట్ల పార్లమెంట్ అధికార ప్రతినిధి తెలుగుదేశం పార్టి ఎగురవేశారుఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో భారత రాజ్యాంగం ప్రపంచంలోనే పెద్ద రాజ్యాంగం అని 395 ఆర్టికల్స్ 8 షెడ్యూల్ తో నిర్మితమై ప్రస్తుతం సవరణల అనంతరం 467 ఆర్టికల్స్, 12 షెడ్యూల్ తో అమలు జరుగుతుంది దేశంలో స్వేచ్ఛ శాంతి సమానత్వంతో సుఖశాంతులతో జీవించాలనేదే మన రాజ్యాంగ ముఖ్య ఉద్దేశం అని ఈ దశగా మనందరం స్వేచ్ఛగా జీవించుటకు శాంతి స్థాపనకు సమ సమాజంలో సమానత్వం పాటించాలని కోరారు. అదే కాకుండా రాజ్యాంగంలో పొందుపరిచిన విధంగా పేదరిక నిర్మూలనకు, అంటరానితన నిర్మూలనకు, కుల వివక్ష నిర్మూలనకు, లింగ వివక్ష నిర్మూలనకు ఆర్థిక వనరులు సాధించే దిశగా మనమందరం కృషి చేయాలని అప్పుడే దేశంలో ప్రజలు సుభిక్షంగా ఉండగలరని. ఇదే కాకుండా దేశం ఆర్థిక అభివృద్ధి, శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధి పథంలో నడుస్తూ ప్రపంచంలోనే శక్తివంతమైన దేశంగా వెలుగొందింది అనుటలో మనమందరము గర్వించదగ్గ విషయము దీని అంతటికి కారణం విద్య అని అందరూ విద్యను అభ్యసించాలని, విద్యాభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా ప్రతి ఒక్కరిని కోరారు. ముఖ్యముగా భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం గల దేశంగా ఉంది కులాలు వేరైనా మతాలు వేరైనా ప్రాంతాలు వేరైనా భాషలు వెరైనా మనమందరం భారతీయులం మన దేశం భారతదేశం అని గర్వముగా చెప్పుకోగలుగుతున్నాము. ఈ కార్యములో గ్రామ పార్టి అధ్యక్షులు కడియాల ప్రసాద్ సంగుపాలెం ఎంపీటీసీ చెన్నుబోయిన గంగయ్య గ్రామ సర్పంచ్ శివ కుమారి



సచివాలయ సిబ్బంది ఈఎన్ఎం ఆశ వర్కర్లు గ్రామస్థులు పార్టి నాయకులు, అభిమానులుకార్యకర్తలు పాల్గొన్నారు

## నందికొట్కూరులో ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవం వేడుకలు

సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా

నందికొట్కూరు ఇంచార్జ్....ఖలీల్ ఆధ్వర్యంలో...





**నందికొట్కూరు జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా నందికొట్కూరు అసెంబ్లీ పరిధిలో ఎస్ డి పి ఐ (సోషియల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా) ఆధ్వర్యంలో అసెంబ్లీ అధ్యక్షులు ఖలీల్ నాయకత్వంలో భారతదేశ 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా జాతీయ జెండాను గౌరవప్రదంగా ఆవిష్కరించారు.అనంతరం ఎస్ డి పి ఐ జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ, జాతీయ జెండా మన దేశ సార్వభౌమత్వం, ఐక్యత, త్యాగాలు మరియు రాజ్యాంగ విలువలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. అదేవిధంగా ఎస్ డి పి ఐ అసెంబ్లీ సెక్రటరీ ఆరిఫ్ మాట్లాడుతూ, జాతీయ గీతం ఆలాపన అనంతరం స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం అనే రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతిజ్ఞగా స్వీకరించామని తెలిపారు. జాతీయ జెండాకు నమస్కరిస్తూ దేశానికి సేవ చేయాలనే సంకల్పాన్ని కార్యకర్తలు పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఎస్ డి పి ఐ పార్టీ అసెంబ్లీ కమిటీ నాయకులు, కార్యకర్తలతో పాటు ఆల్ ఇండియా డెమోక్రటిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి డి.కుమార్, మాల మహానాడు తాలూకా ప్రెసిడెంట్ పబ్బతి. శివప్రసాద్, మాల మహానాడు నాయకులు, యువత మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలకు మరింత శోభ చేకూర్చారు. కార్యక్రమం ముగిసిన అనంతరం, మానవీయత మరియు సామాజిక బాధ్యతలో భాగంగా నందికొట్కూరు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. రోగుల ఆరోగ్యం పట్ల చింతనతో, వారికి మానసిక ధైర్యం కలిగించాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఎస్ డి పి ఐ నాయకులు తెలిపారు. ఈ 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జాతీయ జెండా గౌరవం, రాజ్యాంగ విలువల పట్ల నిబద్ధతతో పాటు ప్రజాసేవే లక్ష్యంగా ఎస్ డి పి ఐ పార్టీ ముందుకు సాగుతుందని మరోసారి చాటిన కార్యక్రమంగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## రాజ్యాంగ లక్ష్యాలను,స్ఫూర్తిని కొనసాగించాలి

బ్రిలియంట్ హైస్కూలు కరస్పాండెంట్ కుల్లాయప్ప

బ్రిలియంట్ హైస్కూలు నందు ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**యర్రగొండపాలెం జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** స్వాతంత్ర్య సమరయోధుల ఆకాంక్షలను నెరవేరుస్తూ,రాజ్యాంగ స్ఫూర్తిని,లక్ష్యాలను కొనసాగించాలని బ్రిలియంట్ హైస్కూలు కరస్పాండెంట్ బి.కుల్లాయప్ప అన్నారు. 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఎర్రగొండపాలెం బ్రిలియంట్ హైస్కూలు నందు ఘనంగా జరిగాయి.. ఈ సందర్భంగా కుల్లాయప్ప మాట్లాడుతూ భారతదేశ గణతంత్రం ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిందని, బలమైన దృఢమైన ప్రజాస్వామ్య దేశంగా భారతదేశం నిలవడానికి రాజ్యాంగ నిర్మాతల ఆలోచన, ముందుచూపే కారణమని అన్నారు.. ఆర్థికంగా,సామాజికంగా, సాంకేతికంగా, భారతదేశం ప్రపంచ దేశాలతో పోటీపడుతూ వేగంగా అభివృద్ధి చెందడానికి దేశానికి రాజ్యాంగం వేసిన బలమైన పునాదులే కారణం అన్నారు.. స్వేచ్ఛ,న్యాయం, సమానత్వం,సౌభ్రాతృత్వం మన దేశ గణతంత్రానికి ఆభరణాలు గా నిలిచాయన్నారు.విద్యార్థులు క్రమశిక్షణ తో చదువుకొని ఉన్నతంగా ఎదిగి తల్లిదండ్రులకు దేశానికి మంచి పేరు తేవాలని అన్నారు..గణతంత్ర దినోత్సవం గుర్తు చేస్తూ విద్యార్థులు వివిధ అకృతలను తయారుచేసి ప్రదర్శించారు. విద్యార్థినీలు భారతీయ సాంప్రదాయలను తెలియజేస్తూ విభిన్న రాష్ట్రాల మహిళలు ధరించే వస్త్రధారణతో అలరించారు.. కార్యక్రమంలో బ్రిలియంట్ హైస్కూలు ఉపాధ్యాయ బృందం,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## పార్టీ పటిష్టతకు గ్రామస్థాయి పునాదులు బలోపేతం కావాలి.తాటిపర్తి.

పార్టీ సంస్థాగత నిర్మాణం పటిష్టంగా ఉండాలి.



**యర్రగొండపాలెం, జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** గ్రామస్థాయిలో వైఎస్సార్ సీపీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త, నాయకుడు కృషి చేయాలని ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు.స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో అయన మాట్లాడారు.పార్టీ అధిష్టానం ఆదేశం మేరకు పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని,పార్టీ అన్ని విభాగాల కమిటీలను వెంటనే నియమించేందుకు కృషి చేయాలన్నారు.దీని కోసం పార్టీ కోసం నిరంతరం కష్టపడే వారిని గుర్తించి కమిటీలలో స్థానం కల్పించాలని సూచించారు.పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తను అధిష్టానం గుర్తిస్తుందని,ఏ ఒక్కరికీ అన్యాయం జరిగే పరిస్థితి ఉండదని,కమిటీల్లో ఉత్సాహంగా పనిచేసే వారికి ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు.భవిష్యత్లో పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుం దన్నారు.అలాగే ప్రస్తుతం కూటమి ప్రభుత్వం పాలనలో పూర్తిగా విఫలమైందని, ఎప్పుడూ లేని విదంగా నాయకులు అవినీతికి పాల్పడుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా తేదేపా ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు.



**యర్రగొండపాలెం, జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవాన్ని నియోజకవర్గ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు మరియు పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన వీరుల త్యాగాలను స్మరించుకుంటూ,భారత రాజ్యాంగం గొప్పతనాన్ని,ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు.దేశ అభివృద్ధికి,సమాజ శ్రేయస్సుకు మనమంతా కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొని దేశభక్తి నినాదాలతో కార్యక్రమాన్ని అలరించారు.

## బాపట్ల ఉత్తమ తహసిల్దార్ గా షాలిమా

**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** మోంధా తుపాన్ విపత్తు సమయంలో బాపట్ల తహసీల్దార్ అత్యుత్తమంగా విధులు నిర్వహించిన నేపథ్యంలో ఉత్తమ తహసిల్దార్ గా ఎంపికైనారు 77వ గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ వి వినోద్ కుమార్తాసిల్దార్ షాలిమా కు ప్రశంస పత్రం అందజేశారు



## భారత దేశ ప్రజలందరికీ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

మాల మహానాడు నందికొట్కూరు తాలూకా అధ్యక్షులు పబ్బతి. శివప్రసాద్ ఆధ్వర్యంలో...



**నందికొట్కూరు జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు మాలమహానాడు అధ్యక్షులు పబ్బతి.శివ ప్రసాద్ ఆధ్వర్యంలో మీడుతూర్ కూడలి లో గల ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ గారి విగ్రహానికి పూల మాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు అంబేద్కర్ గారు రచించిన రాజ్యాంగం 1950 జ నవరి 26వ తేదీన అమలులోకి వచ్చి, భారత దేశం గణతంత్ర దేశంగా అవతరించిన రోజు. దేశానికి ఒక రాజనీతి పాలనా వ్యవస్థను రూపొందించి ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య విలువలతో కూడిన దేశంగా దశ దిశను చూపిన మహానుభావుడు డా. బాబాసాహెబ్ అంబేద్కర్ గారు. దేశ ప్రజలందరికీ స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం, హక్కులను కల్పించిన గొప్ప మానవతావాది. రాజ్యాంగం ద్వారా ఏడు దశాబ్దాలుగా నిర్విఘ్నంగా మన దేశ ప్రజాస్వామ్య పాలన కొనసాగుతున్నది అంటే అది కేవలం డా. బాబాసాహెబ్ అంబేద్కర్ గారి కృషి ఫలితమే. అని కొని యాడారు. జై భీమ్. జోహార్ డా బాబాసాహెబ్ అంబేద్కర్ ఈ కార్యక్రమంలో: నందికొట్కూరు మాల మహానాడు ఉపాధ్యక్షులు పుల్లన్న,మాల మహానాడు నాయకులు అయ్యన్న, పాలమర్రి నాగరాజు,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అఖండ భూమి

మంగళవారం 27 - 01 - 2026

# 77 వ గణతంత్ర దినోత్సవం వేడుకలలో పాల్గొన్న శాసనసభ్యులు గొల్లపల్లి శ్రీనివాస అశోక్

**యానం జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** 77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా యానం జి.ఎం.సి. బాలయోగి స్టేడియంలో జరిగిన గణతంత్ర వేడుకలకు పాల్గొన్న యానం శాసనసభ్యులు గొల్లపల్లి శ్రీనివాస అశోక్.ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి అంకిత్ కుమార్ ఐ.ఎ.ఎస్,ఎస్పీ-వరదరాజన్,సి.ఐ షణ్ముఖ సుందరం, తదితరులు పాల్గొని జెండా వందనం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి లా అండ్ ఆర్డర్,ట్రాఫిక్ పోలీసు శాఖ, ఇండియన్ రిజర్వ్ బెటాలియన్ పోలీసు శాఖ,హోంగార్డ్స్, స్కూలు-కాలేజీ విద్యార్థులు తదితరులు కవాతులు నిర్వహించారు.ఈ సందర్భంగా యానం శాసనసభ్యులు గొల్లపల్లి శ్రీనివాస అశోక్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగపలం అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ నేటి గణతంత్ర సంబరం దేశభక్తిని రగిలించే 77 వ గణతంత్ర దినోత్సవం(రిపబ్లిక్ డే)జనవరి 26 అని...భారతదేశ రాజ్యాంగానికి 1950 జనవరి 26న ఆమోదం లభించిందని దానికి గుర్తుగా ప్రతీ యేటా గణతంత్ర దినోత్సవాన్ని జరువుకుంటున్నానని, భారతదేశానికి 1947లో బ్రిటీష్ వారి నుండి స్వాతంత్ర్యం లభించినప్పటికీ 1950 జనవరి 26 నుండి భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిందని దీంతో భారతదేశం ఒక సార్వభౌమ అధికారం కలిగిన గణతంత్ర దేశంగా గుర్తింపు పొందిందని, భారతదేశంలోని అన్ని ప్రాంతాల నుంచి గెలుపొందిన రాజనీతివేత్తలు- రాజకీయ నేతలు వివిధ రంగాలనుంచి నియమించిన నిపుణులు కలిపి చర్చలునిర్ణయాల ద్వారా భారత రాజ్యాంగాన్ని రాశారని 1946 నిండి 1949 వరకూ ఈ బృంద పార్లమెంటు హాలులో సమావేశమై చర్చలు చేశారని,గణతంత్ర దినోత్సవాలలో భారతదేశ గొప్పతనాన్న, సాంస్కృతిక వారసత్వం దేశపురోగతి విజయాలను గుర్తు చేసుకుంటున్నామని, రాజ్యాంగ ముసాయిదా కమిటీకి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అధ్యక్షత వహించి రిపబ్లిక్ ప్రకటించారని కాబట్టి ఈరోజును గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నానని, దేశానికి స్వాతంత్ర్యం తెచ్చేందుకు పోరాడిన స్వాతంత్ర్య సమరయోధులను- త్యాగమూర్తులను- స్మరిస్తూ వందనం చేసే రోజు జనవరి 26 అని, నేడు మనమంతా స్వయం పాలనతో స్వేచ్ఛగా జీవిస్తున్నామంటే కారణం ఆ సమరయోధుల ఆ త్యాగమూర్తులేనని అందుకే వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ మన భారతదేశ ప్రజల గుండెల్లో నిండిన దేశభక్తిని చాటుతూ సగర్వంగా భరత మాతకు వందనాలు తెలుపుకుంటూ సమరయోధుల త్యాగఫలం నేటి 77 వ గణతంత్ర దినోత్సవం అమరవీరుల త్యాగ పలాన్ని అనుభవిస్తూ వారిఆత్మకు శాంతి అర్పించే నివాళి జనవరి 26 అని ఈ సందర్భంగా



శాసనసభ్యులు గొల్లపల్లి శ్రీనివాస అశోక్ తెలిపారు.

# మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కోట్ల





**డోన్ ప్రతినిధి గణేష్, జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** డోన్ శాసనసభ్యులు శ్రీ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథిగా మునిసిపల్ కార్యాలయం లో ఘనతంత్ర వేడుకల్లో పాల్గొన్నారు.అనంతరం మాట్లాడుతూ, భారత రాజ్యాంగం దేశానికి మార్గదర్శకమని, ప్రజాస్వామ్య విలువలను ప్రతి ఒక్కరూ కాపాడాలని పిలుపునిచ్చారు. ప్రజలకు సేవ చేయడమే ప్రభుత్వ ఉద్యోగుల ప్రధాన బాధ్యత అని పేర్కొంటూ, తమ విధుల్లో నిబద్ధతతో పనిచేస్తున్న ఉద్యోగులను ఎమ్మెల్యే అభినందించారు.ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన మున్సిపల్ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేసి, వారి సేవలను ప్రశంసించారు. ఇలాంటి ఉద్యోగుల కృషి వల్లనే పట్టణ అభివృద్ధి సాధ్యమవుతోందని తెలిపారు. అలాగే డోన్ మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో మెప్మ (వీజూపీూ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెప్మ బజార్?ను కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ప్రారంభించారు, స్వయం ఉపాధి ద్వారా ఆర్థిక స్వావలంబన సాధించడమే మెప్మ కార్యక్రమాల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు తమ ప్రతిభను ప్రదర్శించి, ఉపాధి అవకాశాలను విస్తరించుకునేందుకు మెప్మ బజార్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.ప్రభుత్వం మహిళలు, పేద వర్గాల అభ్యున్నతికి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే సూచించారు. ఇలాంటి బజార్లు స్థానిక ఉత్పత్తులకు మార్కెట్ కల్పించడంతో పాటు ప్రజలకు నాణ్యమైన వస్తువులు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, మెప్మ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల సభ్యులు, రిసోర్స్ పర్సన్స్, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు పట్టణ ప్రజలు ప పాల్గొన్నారు. మెప్మ బజార్ ప్రారంభంతో మున్సిపల్ కార్యాలయ ప్రాంగణం సందడి మరియు ఉత్సాహంతో నిండిపోయింది.

## నందికొట్కూరు పట్టణంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సిపిఐ ఆధ్వర్యంలో

ముఖ్య అతిథిగా..

సిపిఐ జిల్లా నాయకులు..వి.రఘురామ్ మూర్తి...



**నందికొట్కూరు జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు పట్టణం పటేల్ కూడలిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి.రఘురామ్ మూర్తి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల త్యాగాల వల్ల స్వాతంత్రం లభించిందని, కానీ పాలక పక్షాల వైఖరితో నేటికీ బడుగు బలహీన వర్గాల కార్మిక, కర్షక లోకానికి సంక్షేమ ఫలాలు అందడం లేదని, వాటికోసం పోరాడాల్సిన ఆవశ్యకతను వివరించారు. అనంతరం ప్రతిజ్ఞ కార్యక్రమం చేపట్టారు.భారత పౌరులమైన మేము భారత రాజ్యాంగ పీఠిక ప్రకటించిన ఆశయాలకు బద్ధులమై ఉంటామని, భారతదేశాన్ని సార్వభౌమ, సామ్యవాద,లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్య వ్యవస్థగా నిర్మించేందుకు పూనిక వహిస్తామని.దేశ ప్రజలందరికీ సామాజిక ఆర్థిక రాజకీయ న్యాయం ద్వారా సమాన అవకాశాలు పొందేలా కృషి చేస్తామని.. కుల మత భాషా పరమైన విద్వేషాలకు లోను కాకుండా సోదర భావం పెంచుకొని దేశ సమైక్యతకు దోహదం చేస్తామని రాజ్యాంగ పీఠిక ప్రస్తావించిన లక్షల సాధనకు పాటుపడతామని ప్రతిజ్ఞ చేస్తున్నాము. అని అందరూ ముక్తకంఠంతో ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు శ్రీనివాసులు, మధు,మహేష్ , ప్రతాప్, మున్నా,రామకృష్ణ,వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ లో పేదలకు ఉచిత అన్నదానం

ఈ వారం దాత స్వర్గీయ మండపాక అప్పారావు మాస్టారు జ్ఞాపకార్థం వారి కుమారులు వీరేంద్ర, హరిబాబు ఆర్థిక సహాయంతో



**కాకినాడ జిల్లా జగ్గంపేట జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** స్థానిక కాకినాడ రోడ్ లోని ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద ప్రతి సోమవారం జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత అన్నా క్యాంటీన్ కు ఈ వారం దాత జగ్గంపేట మండలం రామవరం గ్రామానికి చెందిన టీచరుగా, జిల్లా సత్యసాయి బాలవికాస్ గురువుగా అనేక సేవలందించిన స్వర్గీయ మండపాక అప్పారావు మాస్టారు జ్ఞాపకార్థం వారి కుమారులు వీరేంద్ర, హరిబాబు ఆర్థిక సహాయంతో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు జీను మణిబాబు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా ఎమ్మెల్యే నెహ్రూ, నవీన్ ఆధ్వర్యంలో ధాతల సహకారంతో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ కు ఈ వారం మండపాక అప్పారావు మాస్టారు జ్ఞాపకార్థం వారి కుమారులు వీరేంద్ర, హరిబాబు ఆర్థిక సహాయంతో 500 మందికి అన్నదానం నిర్వహించామని తొందరలోనే గోకవరం రోడ్డులోని పంచాయతీరాజ్ గెస్ట్ హౌస్ వద్ద ప్రభుత్వ అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జీను మణిబాబు, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్తకొండ బాబు, దేవరపల్లి మూర్తి, రాయి సాయి, దొడ్డిపట్ల బుజ్జి, మండపాక శ్రీ బాబు,మాదేపల్లి వెంకటరమణ,దాపర్తి సీతారామయ్య, వేములకొండ జోగారావు, పీలమహేష్, నే దూరి గణేష్, నలమాటి ఆనంద్, కోడూరి రమేష్, తుమ్మల కిషోర్, పలివెల యేసు రాజు, ముక్క పాలు బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

ముఖ్య అతిథులుగా హాజరై రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బలబద్రవీరభద్రరావు



**కాకినాడ జిల్లా జగ్గంపేట జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** స్థానిక ఆర్యవైశ్య కళ్యాణమండపం వద్ద 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం, వాసవి క్లబ్, వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) జగ్గంపేట ఎగ్జిక్యూటివ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ బలబద్ర వీరభద్రరావు ముఖ్య అతిథిగా హాజరై జండా ఆవిష్కరించి వందనం చేశారు. పిల్లలకు బిస్కెట్స్, చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ1947లో స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, రాజ్యాంగం అమలులోకి వచ్చిన జనవరి 26,1950 నుండి దేశం పరిపాలన పరంగా పూర్తిగా ప్రజా స్వామ్యంగా మారింది. రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వ పునాదులను స్మరించుకుంటాం అన్నారు. దేశానికి స్వతంత్రాన్ని తీసుకొచ్చిన స్వతంత్ర సమరయోధులను ఈ సందర్భంగా మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో బోండా నూకబాబు, మానేపల్లి బంగార్రాజు, దారా శ్రీనివాసు, మానేపల్లి వీర్రాజు గుప్తా, బొండాడ జగన్, బి వీరసత్య, మాజేటి సత్యనారాయణ, కొత్త రాము, కంచర్ల బాబు, నిట్టల శ్రీనివాస్, మతంశెట్టి సాయిబాబా, పాబోలు స్వామి, ఆర్యవైశ్య సేవా సంఘం, వాసవి క్లబ్, పనిత క్లబ్, సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ ప్రజ్ఞ స్కూల్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

శోభాయాత్ర,మొక్కలు పంపిణీ...శోభాయాత్రను ప్రారంభించిన మండల టీడీపీ అధ్యక్షులు జీను మణిబాబు



**కాకినాడ జిల్లాజగ్గంపేట, జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** భారత 77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం జగ్గంపేట శ్రీ ప్రజ్ఞ విద్యా సంస్థల చైర్మన్ బండారు నాగబాబు ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల టీడీపీ అధ్యక్షులు,జె వి ఆర్ గ్రూప్స్ అధినేత జీను మణిబాబు ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ పతాకావిష్కరణ చేశారు.అనంతరం జీను మాట్లాడుతూ స్వతంత్ర ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన మహాత్ముల జీవిత చరిత్రలను విద్యార్థులు తెలుసుకోవాలన్నారు.వారి పోరాట పటిమను, ఆదర్శాలను అవగాహన చేసుకోవాలని కోరారు. భారత రాజ్యాంగాన్ని అమలు చేసి 77 సంవత్సరాలు పూర్తి అయ్యిందని చెప్పారు.విద్యార్థులు దేశం గురించి తెలుసుకుని దేశ భక్తిని అలవర్చుకోవాలని మణిబాబు అన్నారు. జగ్గంపేట వీధుల్లో ర్యాలీ నిర్వహించి ఇంటింటికి మొక్కలు పంపిణీ చేయడం జరిగింది.ర్యాలీలో బస్టాండ్ సెంటర్ లో చిన్నారులు ప్రదర్శించిన పిరమిడ్స్, స్వతంత్ర సమరయోధుల వేషధారణలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ తుమ్మల శ్వేత, కాలేజ్ ప్రిన్సిపాల్ కె అభి, హై స్కూల్ ప్రిన్సిపాల్ అడపా సాయి దీప్తి, ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపాల్ తోట నాగలక్ష్మి, ఇంచార్జ్ కొల్లా శ్రీనివాస్, పులిగ పవన్, అడపాఆనంద్ ,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్సై లక్ష్మీకాంతం ఆధ్వర్యంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ప్రత్తిపాడు, జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తూ దాని బాటలో నడవడమే నిజమైన దేశభక్తి అని ప్రత్తిపాడు ఎస్సై ఎస్ లక్ష్మీకాంతం పేర్కొన్నారు.భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన చారిత్రక గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై లక్ష్మీకాంతం జాతీయ జెండాను ఆవిష్కరించి త్రివర్ణ పతాకానికి సెల్యూట్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రూపకల్పన చేసిన రాజ్యాంగం భారత ప్రజలకు సమానత్వం, స్వేచ్ఛ,న్యాయం అనే మౌలిక విలువలను అందించిందన్నారు.స్వాతంత్ర్య సమరయోధుల రక్త త్యాగాల ఫలితంగానే నేడు భారతదేశం ప్రజాస్వామ్య గణతంత్రంగా వెలుగొందుతోందని,ఆ విలువలను కాపాడుకోవడం ప్రతి భారతీయుడి ధర్మమని ఎస్సై పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది,విద్యార్థులు పాల్గొని గణతంత్ర దినోత్సవాన్ని జాతీయ స్ఫూర్తితో జరుపుకున్నారు.

## నందికొట్కూరు మున్సిపాలిటీ కార్యాలయంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

మునిసిపల్ కమిషనర్ జి. వెంకటరామిరెడ్డి..




**నందికొట్కూరు జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నందికొట్కూరు మునిసిపల్ కమిషనర్ జి. వెంకటరామిరెడ్డి గణతంత్ర దినోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం దేశ ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం వంటి మౌలిక హక్కులను కల్పించిందని పేర్కొన్నారు. డాక్టర్. బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ బలంగా కొనసాగుతోందని అన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని ప్రతి పౌరుడు బాధ్యతగా భావించి, రాజ్యాంగ విలువలను పాటిస్తూ దేశ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. మునిసిపాలిటీ పరిధిలో పరిశుభ్రత, అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

రెయిన్బో పాఠశాల చైర్మన్ దొంతా కిరణ్ గౌడ్




**యర్రగొండపాలెం జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** స్థానిక రెయిన్బో పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల చైర్మన్ దొంతా కిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు వైభవంగా నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలతో అలరించారు. ముందుగా పాఠశాల చైర్మన్ కిరణ్ గౌడ్ జాతీయ జెండాను ఎగురవేశారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందజేశారు . భారత గణతంత్ర దినోత్సవం ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. తదుపరి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## యర్రగొండపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు....



**యర్రగొండపాలెం జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి ఎన్ సి సి క్యాడెట్ల గౌరవ వందనం స్వీకరిస్తున్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎర్రగొండపాలెం ప్రధానోపాధ్యాయులు శ్రీ యం. డి.ఖాసిం. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు గణతంత్ర దినోత్సవం ఆవిర్భావం మరియు ప్రాముఖ్యతను ఉద్దేశించి మాట్లాడుతూ రాజ్యాంగం అమలులోకి వచ్చిన తేది జనవరి 26 ను గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటామని రాజ్యాంగాన్ని డా.బి.ఆర్ అంబేద్కర్ రచించారని భారతదేశం వివిధ మతాలు,ఆచారాలు ఉన్నప్పటికీ రాజ్యాంగం ఇచ్చిన హక్కులతో అందరం సమానత్వం, సౌభ్రాతృత్వం తో కలిసి మెలిసి జీవనం కొనసాగిస్తున్నామని మీరు కూడా రాజ్యాంగం ఇచ్చిన హక్కులను ఉపయోగించుకుంటూ చక్కగా చదువుకుని మహనీయుల బాటలో నడిచి దేశానికి సేవ చేసి మంచి పేరు తీసుకురావాలని హితవు పలికారు అలాగే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు వ్యాయామ ఉపాధ్యాయులు తుల్లిబిల్లి త్రినాధ్ ,పి.మాధ్యూలను ప్రత్యేకంగా అభినందించారు.తదుపరి క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు,మిఠాయిలు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో సహ ఉపాధ్యాయులు మరియు కార్యాలయ సిబ్బంధి పాల్గొన్నారు.

## 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు పుల్లలచెరువు మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి



**పుల్లల చెరువు జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** పుల్లల చెరువు మండల కేంద్రంలోని 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పుల్లల చెరువు మండల తహసిల్దార్ వారి కార్యాలయం,ఎంపీడీఓ ఆఫీస్, మరియు జడ్.పి.హెచ్.ఎస్ హై స్కూల్,సచివాలయం 1 వద్ద జరిగిన గణతంత్ర దినోత్సవం వేడుకల్లో పాల్గొన్న పుల్లలచెరువు మండల టీడీపీ అధ్యక్షులు పోట్ల గోవిందు ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ పతాకావిష్కరణ చేశారు.అనంతరం గోవిందు మాట్లాడుతూ స్వతంత్ర ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన మహాత్ముల జీవిత చరిత్రలను విద్యార్థులు తెలుసుకోవాలన్నారు.వారి పోరాట పటిమను, ఆదర్శాలను అవగాహన చేసుకోవాలని కోరారు. భారత రాజ్యాంగాన్ని అమలు చేసి 77 సంవత్సరాలు పూర్తి అయ్యిందని చెప్పారు.విద్యార్థులు దేశం గురించి తెలుసుకుని దేశ భక్తిని అలవర్చుకోవాలని మణిబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో పుల్లలచెరువు మండల టిడిపి ఉపాధ్యక్షులు ఇదేమ్మ యాదవ్, పుల్లలచెరువు మండల టిడిపి నాయకులు మేడికొండ లక్ష్మి నారాయణ, గజ్వల్లి భాస్కరరావు, కొలుకులూరి కుమార్,టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కేశనపల్లి బక్కయ్య విద్యా కమిటీ చైర్మన్ కొలకులూరి కృష్ణయ్య, జనసేన బుజ్జి జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ హెచ్ఎం వెంకట ప్రభువు జి తదితరులు పాల్గొనడం జరిగింది.

## భారతదేశం ప్రజలందరికీ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

ముఖ్య అతిథులుగా .. ఏపీ ఈడబ్ల్యుఐడీసీ రాష్ట్ర డైరెక్టర్ జి.నాగముని మరియు మరొక డైరెక్టర్ ఎన్. రాఘవేంద్ర



**నందికొట్కూరు జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలో ముఖ్య అతిథులుగా ఏపీఈడబ్ల్యూఐడీసీ రాష్ట్రడైరెక్టర్ జి.నాగముని మరొక డైరెక్టర్ ఎన్ రాఘవేంద్ర పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశం ప్రజలందరికీ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మనం ఎందరో మహానుభావుల త్యాగఫలం వలన మరి ముఖ్యంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి యొక్క కృషితో మనము ఈరోజు ఈ గణతంత్ర వేడుకలను ఘనంగా జరుపుకుంటున్నామని వారు అన్నారు. అంతేకాకుండా మన దేశానికి గణతంత్ర దినోత్సవం వచ్చిన తర్వాత మన దేశం అన్ని రంగాలలో ముందడుగు వేస్తుందని అని ఆయన అన్నారు. అనంతరం ఏపీఈ డబ్ల్యూ ఐడీసీ రాష్ట్ర డైరెక్టర్ జి. నాగముని మరియు మరొక డైరెక్టర్ ఎన్.రాఘవేంద్ర, కర్నూలు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సూపరింటెండెంట్, అసిస్టెంట్ ఇంజనీర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగిరెడ్డి,సిబ్బంది,మరియు ఈ కార్యక్రమంలో స్టేట్ డైరెక్టర్ నాగముని యొక్క ఫ్రెండ్స్ న్యాయవాదులు బి చిన్నయ్య,ఎన్ నవీన్ కుమార్,మాధవ కృష్ణ ప్రసాద్, ఏఎస్ఐ యేసు,రత్నం, లాజర్,మద్దయ్య,ప్రభుదాస్,స్టాలిన్,డోన్ రఘు, తిరుమలేశు, బాలస్వామి,వెంకీ, సాయి చక్రవర్తి, ఏం సుధాకర్, మేకల అయ్య స్వామి,మరి కొంతమంది మిత్రులు పాల్గొని 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా జయప్రదం చేయడం జరిగింది.

## ఎస్సై సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**పుల్లల చెరువు జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తూ దాని బాటలో నడవడమే నిజమైన దేశభక్తి అని పుల్లల చెరువు ఎస్సై ఎల్ సంపత్ కుమార్ పేర్కొన్నారు.భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన చారిత్రక గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పుల్లల చెరువు పోలీస్ స్టేషన్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై సంపత్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించి త్రివర్ణ పతాకానికి సెల్యూట్ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై సంపత్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రూపకల్పన చేసిన రాజ్యాంగం భారత ప్రజలకు సమానత్వం, స్వేచ్ఛ,న్యాయం అనే మౌలిక విలువలను అందించిందన్నారు.స్వాతంత్ర్య సమరయోధుల రక్త త్యాగాల ఫలితంగానే నేడు భారతదేశం ప్రజాస్వామ్య గణతంత్రంగా వెలుగొందుతోందని,ఆ విలువలను కాపాడుకోవడం ప్రతి భారతీయుడి ధర్మమని ఎస్సై పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది,విద్యార్థులు పాల్గొని గణతంత్ర దినోత్సవాన్ని జాతీయ స్ఫూర్తితో జరుపుకున్నారు.

## భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ప్రత్తిపాడు జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడులో సోమవారం కాకినాడ జిల్లా భారతీయ కిసాన్ సంఘ్ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి.ఈకార్యక్రమంలో ముందుగా భరతమాత చిత్రపటానికి పూజలు చేసి,జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు.అనంతరం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యల్లపు సూర్యనారాయణ,జిల్లా అధ్యక్షుడు రాసంశెట్టి రాజా,జిల్లా కోశాధికారి కంపరపు నాగేశ్వరరావు గణతంత్ర దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మాసిన రామసాయి,పెదిరెడ్ల గంగారావు,కుంచే నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## స్వాతంత్ర్య సమరయోధుల త్యాగఫలాలే ఈ ఘనతంత్ర దినోత్సవం.తాటిపర్తి.



**యర్రగొండపాలెం, జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** ఎందరో అమర వీరుల త్యాగఫలమే ఈ రోజు మనం పీల్చే స్వేచ్ఛావాయువులని నియోజకవర్గ వైకాపా శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. నేడు 77వ ఘనతంత్ర వేడుకల సందర్భంగా పట్టణంలోని తన పార్టీ కార్యాలయం నందు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు హాజరుకాగా పతాకావిష్కరణ గావించి ఘనంగా వేడుకలు నిర్వహించారు.

## కుక్కునూరు మండల కాంగ్రెస్ పార్టీకార్యాలయం నందు 77వ గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు



**జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** న ఏలూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ రాజనాల రామ్మోహన్ రావు గారు పోలవరం నియోజకవర్గ కోఆర్డినేటర్ శ్రీ బండి విజయభాస్కరరావు గారు ¬ా×జజ ప్రధాన కార్యదర్శి శ్రీ గౌతు సత్యేంద్ర బాబు గారి ఆదేశాల మేరకు కుక్కునూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గజ్జి రాజు గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఆఫీసు నందు జాతీయ జెండా ఎగరవేసి గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమానికి ఏలూరు జిల్లా కాంగ్రెస్ పార్టీజనరల్ సెక్రటరీ వడ్డే రఘుబాబు కుక్కునూరు మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పసుపులేటి సత్యనారాయణ జిల్లా కాంగ్రెస్ ఎస్ టి సెల్ ఉపాధ్యక్షులు మడకం వీరయ్య మండల ఎస్ టి సెల్ అధ్యక్షులు వర్షా నాగేశ్వరరావు కిసాన్ సెల్ అధ్యక్షులు గుగులోతు వీరయ్య మండల కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ మడిపల్లి వెంకటేశ్వరరావు మండల సోషల్ మీడియా అధ్యక్షులు కులికి పోగు రాంబాబు కార్యకర్తలు గజ్జి రాముడు మరియు మండల నాయకులు అభిమానులు ఈ కార్యక్రమాలకు పాల్గొనడం జరిగినది.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**జి.మాడుగుల, జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** మండలంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు.స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రాజ్ కుమార్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ డేవిడ్ రాజు, పోలీస్ స్టేషన్లో సీఐ శ్రీనివాస్ రావు లు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ గౌరీ ప్రసాదాలు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.

## రెండు నెలలుగా సింగల్ డిజిట్ కు పరిమితం అయిన ఉష్ణోగ్రత.



**జి. మాడుగుల. జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** శీతాకాలం మొదలు నుండి చలి వణికిస్తోంది. ఉదయం 10 గంటల వరకు సూర్య కిరణాలు రాకపోగా మధ్యాహ్నం 3 గంటలకే భానుడు నిద్దరోతున్నాడు.దీంతో చలి తీవ్రత విపరీతంగా పెరిగిపోతోంది. ప్రతి రోజు పనికి పోయే రైతులు, ఉదయం పాఠశాల కు వెళ్ళే విద్యార్థులు, కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కేవలం రోజులో రెండు గంటలు మాత్రమే సూర్యకిరణాలు కనిపిస్తుండటం తో పాటు పొగ మంచు విడకపోగా ఏపని జరగడం లేదని అభిప్రాయం వ్యక్తమవుతోంది. తాజాగా సోమవారం 7.3 డిగ్రీల ఉష్ణోగ్రతల నమోదు అయ్యిందని చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన శాఖ వాతావరణ విభాగం అధిపతి ఆళ్ల అప్పలస్వామి తెలిపారు.గడిచిన డిసెంబర్ నెల మొత్తం సింగల్ డిజిట్ కు పరిమితమైన ఉష్ణోగ్రత జనవరి నెలలో కూడా అదే స్థాయిలో కొనసాగుతుంది. ఇప్పటి వరకు మండలంలో గరిష్టంగా జనవరి 12 న 13.2 డిగ్రీలు నమోదు కావడం విశేషం. అప్పటి నుండి ఇప్పటివరకు కనిష్ట స్థాయి కే పరిమితం అవుతుంది. కనిష్టంగా డిసెంబర్ నెలలో 2.6 డిగ్రీలు, గరిష్టంగా జనవరి నెలలో 13.2 డిగ్రీలు నమోదు కావడం విశేషం. ఉష్ణోగ్రతలు తక్కువగా నమోదు కావడంతో వృద్ధులు, గర్భిణీలు బాలింతలు చంటి పిల్లలు జాగ్రత్తగా ఉండాలని వైద్యులు తెలిపారు.నెలల తరబడి ఉష్ణోగ్రతలు కనిష్టంగా నమోదు అవుతుండడం ప్రజలకు ఇబ్బందిగా మారిన, పర్యాటకులకు మాత్రం అనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజూ చలి మంటలు వేసుకొని ప్రజలు తమ కార్యక్రమాలు చేపడుతున్నారు.

## ప్రతి ఒక్కరిలో దేశభక్తిని పెంపొందించుకోవాలి

ఎంపీడీవో షేక్ మెహబూబ్ సుభాని.



**( రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జి: సిహెచ్ రాంబాబు. జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ సుభాని మాట్లాడుతూ 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా చెరుకుపల్లి మండల పరిషత్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేసి విద్యార్థులు ఉద్దేశించి ప్రసంగించారు. ఎందరో మహానుభావులు స్వాతంత్రం కోసం ప్రాణత్యాగం చేస్తే మనకు నేడు స్వతంత్ర భారత దేశంలో ఘనంగా వేడుకలు జరుపుకో గలుగుతున్నామని అన్నారు విద్యార్థి దశ నుండి చిన్నారులకు దేశం పట్ల భక్తి భావాలను పెంపొందించుకోవాలని దేశం కోసం పాటు పడటం గర్వంగా ఉంటుందని అన్నారు. నేడు ప్రపంచంలో మన భారతదేశం అన్ని రంగాల్లో మిగిలిన దేశాలు అన్నింటి కన్నా కూడా త్వరితగతిన అభివృద్ధి చెందుతూ ప్రపంచానికి దిక్సూచిగా మారుతుందని ఇది మన మహానుభావుల త్యాగాల ఫలితంగా వచ్చిన గణతంత్ర భారతా వని అన్నారు. అనంతరం జెండా ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించి విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్ ఆవరణ ఎస్ఐ టి అనిల్ కుమార్, తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో తాసిల్దార్ సిహెచ్ పద్మావతి, సబ్ రిజిస్టర్ కార్యాలయ ఆవరణలో, ఐకెపి, విద్యుత్ శాఖ ఆవరణలో ఆయా శాఖల అధికారులు, మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల కార్యాలయ వద్ద సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, పాఠశాలలో ఉపాధ్యాయులు జాతీయ జెండాను ఎగరవేసి స్థానికులకు విద్యార్థిని విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను తెలియజేసిమిఠాయిలు పంచారు.

## గునుపూడి లో సాంస్కృతిక కళావేదికను ప్రారంభించిన ఎస్సై వై తారకేశ్వరరావు ఎంఈఓ 2 కామిరెడ్డి వరహాల బాబు





**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల గునుపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వం చదువుకున్న విద్యార్థులు సహకారంతో నాతవరం గ్రామానికి చెందిన పైల ఆధ్వర్యంలో సాంస్కృతిక కళావేదిక మూడు లక్షలు సుమారు ఖర్చుతో వేదిక నిర్మాణం చేపట్టడం జరిగింది . ఈ కార్యక్రమాన్ని రిపబ్లిక్ డే సందర్భంగా సోమవారం పూర్వ విద్యార్థులు అందరూ కలిసి నాతవరం పోలీస్ స్టేషన్ ఎస్ఐ వై తార్కేశ్వరరావు మండల విద్యాశాఖ టు అధికారి కామిరెడ్డి వరహాలు బాబు తో ప్రారంభించడం జరిగింది . ఈ సందర్భముగా ముందుగా జండా వందనం చేసి జాతీయ గీతం పాడి వారు మాట్లాడుతూ స్కూల్లో కళావేదిక ఎంతైనా అవసరమని గుర్తించి పూర్వ విద్యార్థులు సహకారంతో ఎంత మంచి సాంస్కృతిక కళావేదిక ఏర్పాటు చేయడం ఎంతో ఆనందదాయకంగా ఉందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో నాతవరం గ్రామానికి చెందిన పైల పోతురాజు సుర్ల వెంకటరమణ ఎక్స్ సర్పంచ్ గొర్లి నాగేశ్వరరావు వి అమ్మన్న బాబు హైదరాబాదు మిరపల వెంకటరమణ సర్పంచ్ కొండయ్య శెట్టి ఎస్ వి ఎస్ ఎన్ మూర్తి అంకంరెడ్డి రాంబాబు వేమల సూర్యనారాయణమూర్తి సర్పంచ్ గునుపూడి ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కొంద్రు మరిడియా సుర్ల స్వామి నాయుడు ఎక్స్ సర్పంచ్ కొమ్మన వరహాల బాబు చిటికెల నాగేశ్వరరావు పూర్వ విద్యార్థులు గ్రామ ప్రజలు పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# గోకవరం డ్రైవర్స్ కాలనీ పాఠశాలలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

త్రివర్ణ పతాక ఆవిష్కరణతో వెల్లివిరిసిన దేశభక్తి భావాలు

**గోకవరం, జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండల కేంద్రంలోని స్థానిక డ్రైవర్స్ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడ్డాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చిరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం దేశభక్తి భావాలతో నిండిపోయింది. వేడుకలలో భాగంగా ముందుగా పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ నక్కా రామరాజు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి మహాత్మా గాంధీ, డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నక్కా రామరాజు మాట్లాడుతూ, జాతీయ పతాకానికి వందనం చేసే అదృష్టం ప్రతి ఒక్కరికీ దక్కదని, అలాంటి గొప్ప అవకాశం తనకు లభించినందుకు భారతదేశ పౌరుడిగా గర్వపడుతున్నానని అన్నారు. అనేక మంది మహానుభావులు చేసిన త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా భారతదేశంలో జీవిస్తున్నామని పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయులు అచ్చిరాజు మాట్లాడుతూ, గణతంత్ర దినోత్సవం అనేది కేవలం పండుగ మాత్రమే కాకుండా, భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కులు, బాధ్యతలను ప్రతి పౌరుడు గుర్తు చేసుకునే రోజు అని తెలిపారు. విద్యార్థులు భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తూ, రాజ్యాంగ స్ఫూర్తితో



నడుచుకుంటేనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని సూచించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు, చాక్లెట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, రాజ్యాంగ విలువల పట్ల అవగాహన పెంపొందించేలా సాగింది. ఈ వేడుకల్లో ప్రధానోపాధ్యాయులు అచ్చిరాజు, పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. డ్రైవర్స్ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలు అందరిలోనూ జాతీయ భావాలను మరింత బలపరిచాయి.

## మల్లవరం గాంధీ విగ్రహం వద్ద వంకాయ బాంబుల దాడి

బేసిమెంట్ కుప్పకూలి విగ్రహానికి పగుళ్లు స్థానికుల ఆగ్రహం



**గోకవరం, జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం పరిధిలోని మల్లవరం గ్రామంలో అర్ధరాత్రి ఉద్రిక్త ఘటన చోటుచేసుకుంది. మద్యం మత్తులో ఉన్న కొంతమంది ఆకతాయిలు గ్రామంలోని గాంధీ విగ్రహం వద్ద వంకాయ బాంబులు పేల్చిన ఘటన స్థానికుల్లో తీవ్ర ఆందోళనకు దారి తీసింది. తెల్లవారుజామున జరిగిన ఈ బాంబుల పేలుళ్ల తాకిడికి గాంధీ విగ్రహం బేసిమెంట్ తీవ్రంగా దెబ్బతిని భాగం కుప్పకూలింది. అలాగే విగ్రహానికి కూడా పగుళ్లు రావడంతో గ్రామస్థులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. దేశ స్వాతంత్ర్య సమరయోధుడైన మహాత్మా గాంధీ విగ్రహాన్ని లక్ష్యంగా చేసుకుని జరిగిన ఈ చర్యను గ్రామ ప్రజలు తీవ్రంగా ఖండించారు. సమాచారం అందుకున్న వెంటనే స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గ్రామ సర్పంచ్ అర్జున్ రావు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ఇది క్షమించరాని చర్య అని పేర్కొన్నారు. ఈ ఘటనకు పాల్పడిన దోషులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు. గాంధీ విగ్రహం వంటి జాతీయ చిహ్నాలపై దాడులు చేయడం సమాజానికి తీరని నష్టం కలిగించడమేనని, బాధ్యులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు. ఈ ఘటనపై పోలీసులు వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## కావూరు గ్రామంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవం

గ్రామ సర్పంచ్ చెల్లి జ్యోతి రవికుమార్



**( రేపల్లె నియోజకవర్గం ఇన్చార్జి: సిహెచ్ రాంబాబు. జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని గ్రామస్థాయిలో స్వచ్ఛభారత్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని కావూరు గ్రామపంచాయతీ సర్పంచ్ చెల్లి జ్యోతి రవికుమార్ అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగరవేసి గ్రామస్తులకు మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా చెల్లి జ్యోతి మాట్లాడుతూ భారతదేశంలో భారత రాజ్యాంగం ప్రపంచంలోనే పెద్ద రాజ్యాంగం అనే 395.ఆర్టికల్స్ 8.షెడ్యూల్ తో నిర్మితమైన ప్రస్తుతం సవరణల అనంతరం 467.ఆర్టికల్స్ 12.షెడ్యూల్ తో అమలు జరుగుతుందని దేశంలో స్వేచ్ఛ శాంతి సమానత్వంతో సుఖశాంతులతో జీవించాలని మన రాజ్యాంగ ముఖ్య ఉద్దేశం అని ఈ దశగా మనందరం స్వేచ్ఛగా జీవించుటకు శాంతిస్థాపనకు సమాజంలో సమాన సమానత్వం పాటించాలని కోరారు గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతని తద్వారా ఆరోగ్యకరమైన వాతావరణంలో జీవనాన్ని సాగించవచ్చని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందని వాటిని ప్రజలందరూ అవగాహన కలిగి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దో గేంద్ర కుమార్ , సుఖవాశి వాసు, రవికుమార్, కొడాలి శ్రీనివాసరావు పంచాయతీ సిబ్బంది , కొడాలి రామకృష్ణ గ్రామ పెద్దలు ,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే యావత్ దేశానికి శిరోధార్యం...

పి.వి.రావు. మాల మహానాడు నందికొట్కూరు తాలూకా అధ్యక్షులు.. డాక్టర్.డి. వెంకటేష్..



**నందికొట్కూరు జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** భారతరత్న డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే యావత్ భారత దేశానికి శిరోధార్యమని పి.వి.రావు.మాల మహానాడు నందికొట్కూరు తాలూకా అధ్యక్షులు డాక్టర్.వెంకటేష్ అన్నారు.ఈ మేరకు నందికొట్కూరు పట్టణం లో సోమవారం77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పి. వి.రావు.మాల మహానాడు నందికొట్కూరు తాలూకా నాయకులు ఘనంగా నిర్వహించారు. తొలుత నందికొట్కూరు డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ సెంటర్లోని భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్.బి. ఆర్. అంబేద్కర్ యొక్క విగ్రహానికి పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అధ్యక్షులు డాక్టర్. వెంకటేష్ మాట్లాడుతూ రాజ్యాంగంలో భారతరత్న డాక్టర్.బాబాసాహెబ్ అంబేద్కర్ పౌరులందరికీ సమాన హక్కులు కల్పించారన్నారు. 1935 భారత చట్టం స్థానంలో డ్రాఫ్టింగ్ కమిటీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం 1949 నవంబర్ 26 తారీఖున ఆమోదించడం జరిగింది.1950 జనవరి26 వ తారీఖున అమల్లోకి వచ్చింది.ఈరోజు నుండి భారతదేశం ప్రజాస్వామ్య, సార్వభౌమ, లౌకిక,సామ్యవాద,సర్వసత్తాక, అమల్లోకి వచ్చింది.ఈ జనవరి 26ను భారత గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటారు.భారతదేశ బ్రిటిష్ ఇండియా చట్టాలను పక్కనపెట్టి స్వతంత్రంగా రాజ్యాంగ పర్యవేక్షణలో దేశానికి దిశ దశలు నిర్దేశించింది అంబేద్కర్ రచించిన రాజ్యాంగమేనని అని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు డాక్టర్.రాజు, పడిగెల.నాగేంద్ర, వాడాల.శేషు, సుబ్బన్న, వరమయ్య, నల్లమల్ల వెంకటేశ్వర్లు,యాట.ప్రదీప్,నాగన్న, పాలమర్రి,శేషన్న,దాసరి, శేఖర్,మధు,మల్ రెడ్డి,రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## 77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించిన లిల్లీ ప్రకాష్ వాణి



**పుల్లల చెరువు అఖండ భూమి జనవరి 26 న్యూస్:** మార్కాపురం జిల్లా పుల్లల చెరువు మండలంలోని కేజీబీవీ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రిన్సిపల్ లిల్లీ ప్రకాష్ వాణి ఆధ్వర్యంలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ లిల్లీ ప్రకాష్ వాణి ముువ్వెన్నుల జాతీయ జెండా ఆవిష్కరించారు కార్యక్రమం లో పాల్గొన్న ఉపాధ్యాయనీయులకు విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగ ప్రిన్సిపల్ లిల్లీ ప్రకాష్ వాణి గణతంత్ర దినోత్సవ గురించి మాట్లాడుతూ భారతదేశం ప్రజలందరికీ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మనం ఎందరో మహానుభావుల త్యాగఫలం వలన మరి ముఖ్యంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి యొక్క కృషితో మనము ఈరోజు ఈ గణతంత్ర వేడుకలను ఘనంగా జరుపుకుంటున్నామని వారు అన్నారు. అంతేకాకుండా మన దేశానికి గణతంత్ర దినోత్సవం వచ్చిన తర్వాత మన దేశం అన్ని రంగాలలో ముందడుగు వేస్తుందని అని ఆయన అన్నారు. గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యత తోపాటు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను వివరించారు.

## 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు



**జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** ఏలూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ రాజనాల రామ్మోహన్ రావు గారి అధ్యక్షతన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వందేమాతర గీతాలాపనతో ప్రారంభించి జండా వందన సమర్పణ చేశారు. సేవాదళ్ సభ్యులు గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలు చేసిన రోజుని దేశానికి చొక్కా నెల రాజ్యాంగ వ్యవస్థ ఉన్నదని దానిపై ప్రస్తుతం దాడి చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి, కాబట్టి అందరూ బాధ్యత కలిగి ప్రతి పౌరుడు రాజ్యాంగాన్ని కాపాడు కావాల్సిన బాధ్యత ఉన్నదని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమ్ముల కృష్ణ ప్రతాప సుబ్రహ్మణ్యం శర్మ చక్రవర్తి, కడలి అన్నారావు మూర్తి ప్రసాదు చుక్క గుప్తా దండ బోచంద్రశేఖర్ వేల్పుల వెంకటేశ్వరరావు కొమ్మన్న సాంబశివరావు పార్టీ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తుగ్గలి లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**తుగ్గలి జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** తుగ్గలి మండల పరిధిలోని ప్రభుత్వ కార్యాలయంలో, ప్రవేట్ స్కూల్స్ నందు 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా మువ్వెన్నుల జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నోవి హై స్కూల్, సాధన విద్యానికేతన్ స్కూల్స్ నందు విద్యార్థులకు సమరయోధుల త్యాగాల గురించి గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యత గురించి వివరించారు. భారత రాజ్యాంగం అందించిన ప్రాథమిక హక్కులు ప్రతి పౌరుడు నిర్వర్తించాల్సిన మౌలిక బాధ్యతలు గురించి సులభమైన భాషలో వివరించారు. రాజ్యాంగం కేవలం చట్టాల సంకలనం కాదని ప్రజల హక్కులను కాపాడే జీవంతమైన పత్రిక అని ఆయన అన్నారు. హక్కులతో పాటు బాధ్యతలు పాటించినప్పుడే నిజమైన గణతంత్ర స్ఫూర్తి నిలుస్తుందని తెలిపారు. విద్యార్థులు చట్టపరమైన అవగాహనతో పాటు నైతిక విలువలను అలవరుచుకొని, భవిష్యత్తులో మంచి పౌరులుగా దేశాభివృద్ధికి తోడ్పడాలని వారు ఆదేశించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో దేశభక్తి న్యాయం సమానత్వం పట్ల చైతన్యాన్ని పెంపొందించేలా సాగింది. ఈ కార్యక్రమంలో తుగ్గలి సచివాలయం నందు పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, సర్పంచు రవి, నోవి హైస్కూల్ నందు హెచ్ఎం తిప్పయ్య, సాధన విద్యానికేతన్ నందు దండు భాస్కర్ యాదవ్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతు టీవీ ఆటలు పోటీలకు విశేష స్పందన



**అనంతపురం( ఏబీ నెట్వర్క్) జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** అనంతపురం జిల్లా కూడేరు మండలం కమ్మూరు గ్రామంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం సాయంత్రం రైతు టీవీ ఆధ్వర్యంలో రైతులకు ఆటపాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున మహిళల తో పాటు రైతులు కూడా హాజరు కావడంతో క్రీడా ప్రాంగణం సందడిగా మారిపోయింది. మహిళలకు మ్యూజికల్ చైర్, మ్యాచింగ్ గేమ్ లను నిర్వహించగా ఉత్సాహంతో మహిళలు పాల్గొనడం విశేషం. పురుషుల విభాగంలో పోటీలను నిర్వహించారు. ఇరుసు భాగంలో మొదటి బహుమతి ఎర్రిస్వామి గెలుపొందగా రెండవ బహుమతి రాజశేఖర్ మూడవ బహుమతి అంజి గెలుపొందారు. రైతు టీవీ చైర్మన్ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రభాకర్, మాజీ జెడ్పిటిసి రామచంద్ర, సర్పంచ్ రంగారెడ్డి, మాజీ సర్పంచ్ ఎర్రిస్వామిలు అందజేశారు.

## జగనన్న కాలనీ సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన చేస్తాము.

సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. నాగేశ్వరావు డిమాండ్...



**నందికొట్కూరు జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు మున్సిపాలిటీ కొణిదల రోడ్డులో సోమవారం జగనన్న కాలనీ ప్రజలతో పి. గోకారి అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఎం. నాగేశ్వరావు మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం జగనన్న కాలనీ పట్ల సవతి తల్లి ప్రేమ చూపుతుందని ఆరోపించారు. ఎస్సీ.ఎస్టీ.బీసీ మైనార్టీ కులాల చెందిన ఇల్లు లేని పేదలు గత ప్రభుత్వంలో సెంటు స్థలంలో ప్రభుత్వం ఇచ్చిన 1.80000 సరిపోకపోవడంతో ఒక్కొక్కరు10 లక్షల దాకా ఖర్చు పెట్టుకుని ఇండ్లు నిర్మించుకున్నారని కాలనీలో రోడ్లు,కరెంటు, నీటి వసతి మౌలిక వసతులు లేకపోవడం మూలంగా కాలనీ ప్రజలు తీవ్ర అవస్థలు గురవుతున్నారని వారు ఆరోపించారు. కరెంటు లేకపోవడం వల్ల విశ్వసర్పాల సంచరించడం వల్ల ప్రజల ఆందోళన గురవుతున్నారని వారు తెలిపారు. జగనన్న కాలనీలో అంగన్వాడి సెంటర్ ఏర్పాటు చేయాలని, ప్రజా పంపిణీ చౌక డిపో, మరియు గ్యాస్ డెలివరీ చేయాలని వారు కోరారు ఈ సమస్యలు పరిష్కారం కోసం ఆందోళన చేపడతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్ ఉస్మాన్ భాష కాలనీవాసులు మద్దిలేటి, షేక్షావలి, వెంకటరమణ, మా భాష, ఖాజావలి, వేణుగోపాల్, అల్లి భాష, నూర్ భాషా, మహేష్, హుస్సేన్ భాష, లక్ష్మీదేవి, ఫాతిమా, పరిదాబి తదితరులు పాల్గొన్నారు.

## గ్లోబల్ అలుమ్ని వెల్ఫేర్ ట్రస్ట్ (స్కూల్ మేట్స్ ) రంప యర్రం పాలెంఆధ్వర్యంలో జనవరి 26 రిపబ్లిక్ డే విద్యార్థులకు బహుమతులు



**గోకవరం జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని రంప యర్రంపాలెం గ్రామంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు స్థాపించిన స్కూల్ మేట్స్ ట్రస్టు ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే సందర్భంగా పిల్లలకు ఆటలు పోటీలు పెట్టడం జరిగినది పోటీలో విజయం సాధించిన విద్యార్థులకు మెడల్స్ బహకరించడం జరిగింది స్కూల్స్ లో కబడి.వాలీబాల్ ,రన్నింగ్,షటిల్ రన్, మైనర్ గేమ్స్, మేజర్ గేమ్స్, ఆడించి ఆ పోటీలో విజయం సాధించిన విద్యార్దులకు ట్రస్ట్ తరుపున బహుతులు ఇవ్వడం జరిగినది ఈ సంవత్సరం రంప యర్రంపాలెం స్కూల్స్ తో పాటు గోకవరం హై స్కూల్,కామరాజుపేట హైస్కూల్,తంటికొండ హై స్కూల్,తిరుమలయపాలెం హై స్కూల్,గుమ్మలదొడ్డి హై స్కూల్,, ఆర్అర్ కాలని హై స్కూల్,అచ్చుతాపురం యు పి స్కూల్, గంగంపాలెం స్కూల్,జగన్నాధపురం స్కూల్, సీతానగరం గవర్నమెంట్ హై స్కూల్,సంజీవ్ నగర్ స్కూల్, రంప యర్రంపాలెం ఎంపీపీ స్కూల్స్ పెంటపల్లి యు పి స్కూల్ ,తిరుమలయపాలెం ఎంపీపీ స్కూల్,ఫస్ట్ సెకండ్ ప్రైజ్స్ ట్రస్టు అధ్యక్షులు కాకర విష్ణుఆధ్వర్యంలో ట్రస్ట్ సభ్యులు ఈ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు పలువురు మాట్లాడుతూ స్కూలు మేట్స్ ట్రస్టు తరఫున పాఠశాలలో అనేక కార్యక్రమాలు నిర్వహించడం రాఘవులు,జాజుల అవతారం, పాటి రాజా,జనసేనా నాయకులు గుల్లింకల నాని,నవనాసి విష్ణు , స్కూల్ చైర్మన్ గంటా శ్రీను,ట్రస్ట్ ప్రెసిడెంట్ కాకర విష్ణు రిటైర్ హెడ్ మాస్టర్ వంగలపూడి వెంకటేశ్వరరావునందం పాపారావు,ఉంగరాల అది విష్ణు, పెనుగొండ సత్యానందం నందం బాబి,ఉంగరాల రాంబాబు,హై స్కూలు హెడ్ మాస్టర్ అబ్బులు స్కూల్ టీచర్స్ పెడిరెడ్ల రాజు,,పీడీ రామకృష్ణ,ఉపాధ్యాయులు స్కూల్ మెట్ ట్రస్ట్ మెంబెర్స్ పాల్గొన్నారు

# వేద స్కూల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**చిలకలూరిపేట జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** స్థానిక వేద స్కూల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమము వందేమాతర గేయముతో ప్రారంభమైనది .విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చిన్నారులు ప్రదర్శించిన జాతీయ నాయకులు వేషధారణలు, ఉపన్యాసములు అందరినీ అలరించారు .ఈ సందర్భంగా ఎన్ సి సి విద్యార్థులు చేసిన కవాతులు, విన్యాసాలు విద్యార్థులందరినీ ఆకర్షించాయి. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ శ్రీ గిరి పెర్సీస్వరూప విద్యార్థులను ఉద్దేశించి గణతంత్ర దినోత్సవం జరుపుకోవటము ఆనందదాయకం. మన రాజ్యాంగం అమలు కాబడిన ఈరోజును గణతంత్ర దినోత్సవం గా జరుపుకుంటాం. క్రమశిక్షణతో కూడిన విద్య దేశాభివృద్ధికి ,మన జీవనశైలికి పెద్దపీట వేస్తుందని ,మహాత్ముల అడుగుజాడలలో నడవడమే మన కర్తవ్యం అని ప్రతి విద్యార్థి తెలుసుకోవాలి. విద్యార్థినీ విద్యార్థులు అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే పాఠశాల అకడమిక్ డైరెక్టర్ సత్య దీప్తి శామ్యూల్ విద్యార్థులు ఉద్దేశించి మనకు ఆగస్టు 15న స్వాతంత్రము వచ్చినప్పటికీ మనకు పరిపాలన విధానాన్ని అమలు కాబడినది మాత్రము 1950 జనవరి 26 నాడు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ నేతృత్వంలో ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగముగా నిలిచినది .అంతేకాక భారత ప్రజల సంక్షేమమే ప్రధానంగా మన రాజ్యాంగము నిలిచినది ప్రజలకు స్థితిగతులకు అనుకూలంగా సవరణ కూడా చేసుకోవడానికి వీలు కల్పించింది మన రాజ్యాంగం అని తెలిపారు . గణతంత్ర దినోత్సవం క్రమశిక్షణకు పట్టుదలకు ,ఐక్యతకు అభివృద్ధికి దోహదం చేస్తుంది. మన రాజ్యాంగము అమలు కావడిన రోజు జనవరి 26న కాబట్టి ఆరోజు మన దేశ పరిపాలన విధానము అమలు కాబడింది కావున ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపాధ్యాయ సిబ్బందికి ఉపాధ్యాయేతర సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాల ఆపరేషన్ డైరెక్టర్ జోసెఫ్ విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు .అలాగే పాఠశాల ప్రిన్సిపాల్ డేనియల్ విద్యార్థిని గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ గణతంత్రం అంటే పరిపాలన విధానము ఈరోజు మన దేశమంతటా మన పరిపాలన విధానము మనచే అమలు కాబడినది జనవరి 26 నాడే ఈరోజు త్రివర్ణ పతాకాన్ని రాష్ట్రపతి భవనంలో ఆవిష్కరించబడుతుంది. మన భారత సైనికులచే విన్యాసాలు, వైమానిక దళాల ప్రదర్శనలు మరియు భారతదేశానికి అకుంఠిత సేవలు అందించిన వారికి జాతీయ పురస్కారాలు అందించి ప్రోత్సహించేటటువంటి సాంప్రదాయము ఉన్నది. దేశభక్తుల ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవడమే మన రాజ్యాంగానికి మనం ఇచ్చే గౌరవం .రాజ్యాంగాన్ని అమలు చేయడం మన అందరి కర్తవ్యం .గౌరవించడం మన బాధ్యత ఆచరించడం మన సంప్రదాయం అని ప్రతి ఒక్కరు గుర్తించాలి అని తెలిపారు. నేటి విద్యార్థులే రేపటి భావ్యభారత దేశ పౌరులు గుర్తు చేశారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు వక్తృత్వము వ్యాసరచన మొదలైన పోటీ నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఉపశాఖ ఆధిపతులు శ్రీలక్ష్మి మరియు ఉపాధ్యాయ బృందము విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# గణతంత్రాన్ని రణ తంత్రంగా, రుణ యంత్రంగా మార్చిన భారతీయ జనతా పార్టీ

చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ.

**చిలకలూరిపేట జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** భారతదేశాన్ని త్యాగధనులు మహనీయులు రాజ్యాంగ నిర్మాతలు విశిష్టమైన గణతంత్ర రాజ్యాంగ తీర్చిదిద్దితే ప్రస్తుత భారతీయ జనతా పార్టీ పాలకులు,రణ తంత్రం గా,రుణ యంత్రం గా మార్చి దేశాన్ని దేశ ప్రజలను అప్పుల ఊబిలో కూరుకు పోయేలా చేశారని రాష్ట్ర కాంగ్రెస్ మాజీ కార్యదర్శి గోవిందు శంకర శ్రీనివాసన్ అన్నారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మొండితోక ప్రసన్న అధ్యక్షతన జరిగిన గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో భాగంగా జాతీయ జెండాను రాష్ట్ర కాంగ్రెస్ మాజీ కార్యదర్శి గోవిందు శంకర శ్రీనివాస్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బేతంచెర్ల రామకోటేశ్వరరావు ప్రముఖ దంత వైద్య నిపుణులు డాక్టర్ రావి సాంబశివరావు లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శంకర్ శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దేశానికి కన్న తల్లిలా స్వతంత్రం తీసుకువచ్చి కన్నబిడ్డలా లాలించి ఆలించి పాలించిందని అన్నారు. 77 సంవత్సరాల తరువాత కూడా భారతదేశం ఎటువంటి ఒడిదుడుకులకు లోను కాకుండా విజయవంతంగా ముందుకు సాగుతుందంటే కారణం భారత రాజ్యాంగమేనని అన్నారు. డాక్టర్ రావి సాంబశివరావు మాట్లాడుతూ పాలకులు ఈ 77 సంవత్సరాల్లో అనేక సంస్కరణలు ప్రవేశపెట్టినప్పటికీ విద్యా



వైద్యం పేదవాడికి అందని ద్రాక్ష లాగే ఉందని ప్రస్తుత పాలకులు విద్యా వైద్యాన్ని పేద ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే నిజమైన ప్రజాపాలన అని అన్నారు. ఈ కార్యక్రమంలో మరో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ మాట్లాడుతూ భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ తన పాలనా కాలంలో గణతంత్రాన్ని ప్రజాయంత్రంగా తీర్చిదిద్దితే ప్రస్తుత బీజేపీ పాలకులు రణ తంత్రంగా రుణ యంత్రంగా మార్చారని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో దేశ ఆర్థిక పరిస్థితి ఒప్పుల కొప్పు వయ్యారి భామ లా ఉంటే బిజెపి పాలనలో అప్పుల కుప్ప అయ్యో రామా అనే చందంగా దిగజారిపోయిందని విమర్శించారు. పార్టీ పదవుల పంపిణీ చిలకలూరిపేట నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చే రెడ్డి శ్రీరామ రెడ్డి ,సాగి మల్లికార్జున రావు కొవూరి శ్రీధర్ ఎర్రగళ్ల రవికుమార్ రెడ్డెం నర్సిరెడ్డి లను పల్నాడు జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులుగా నియమించారు. వీరికి నియామక పత్రాలను గోవిందు శంకర శ్రీనివాస్ యం ప్రసన్న షేక్ బాజీ సాగి నరసింహారావు తదితర పార్టీ నాయకులు అందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ రాష్ట్ర కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి గోవిందు శంకర్ శ్రీనివాస్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బేతంచెర్ల రామకోటేశ్వరరావు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం ప్రసన్న జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చే రెడ్డి శ్రీరామ రెడ్డి సాగి మల్లికార్జున్ రావు రాష్ట్ర కాంగ్రెస్ మైనారిటీ సెల్ నాయకులు హాజీ షేక్ సలాం షేక్ నసీరుద్దీన్, షేక్ ఫక్రుద్దీన్, జాస్తి నాగాంజనేయులు ఎర్రగళ్ల రవికుమార్ కోవూరి శ్రీధర్ రెడ్డెం నర్సిరెడ్డి, తలారి సంతోష్ తాళ్లూరి నాగేశ్వరరావు తాళ్లూరి రామారావు వేముల ఆంజనేయులు దావల మరియ దాసు యువజన కాంగ్రెస్ నాయకులు ఇంటూరి భవాని వెంకటేష్ చిలకా నాగరాజు పార్టీ నాయకులు ఉప్పాల వెంకటస్వామి, నాంపల్లి శ్రీనివాసరావు నాయుడు శ్రీనివాసరావు సి హెచ్ ఎలిజిబెత్ రాణి జంగాలపల్లి రామకృష్ణ డాక్టర్ ఎర్రబోతుల సంపంగి రావు చల్లా శ్రీనివాసరావు ఎడవల్లి బాలాజీ పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు

# వాగ్దేవి బాలికల జూనియర్ కళాశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



ప్రిన్సిపల్ కే అంకమ్మరావు, ఏవో, పి బాలు నాయక్

**పుల్లల చెరువు జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** ఎర్రగొండపాలెం మండలంలోని వాగ్దేవి బాలికల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ కే అంకమ్మరావు, ఏవో, పి బాలు నాయక్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా మువ్వెన్నుల జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కే అంకమ్మరావు విద్యార్థులకు సమరయోధుల త్యాగాల గురించి గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యత గురించి వివరించారు. భారత రాజ్యాంగం అందించిన ప్రాథమిక హక్కులు ప్రతి పౌరుడు నిర్వర్తించాల్సిన మౌలిక బాధ్యతలు గురించి సులభమైన భాషలో వివరించారు .రాజ్యాంగం కేవలం చట్టాల సంకలనం కాదని ప్రజల హక్కులను కాపాడే జీవంతమైన పత్రిక అని ఆయన అన్నారు. హక్కులతో పాటు బాధ్యతలు పాటించినప్పుడే నిజమైన గణతంత్ర స్ఫూర్తి నిలుస్తుందని తెలిపారు. విద్యార్థులు చట్టపరమైన అవగాహనతో పాటు నైతిక విలువలను అలవరుచుకొని, భవిష్యత్తులో మంచి పౌరులుగా దేశాభివృద్ధికి తోడ్పడాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో దేశభక్తి న్యాయం సమానత్వం పట్ల చైతన్యాన్ని పెంపొందించేలా సాగింది. అలాగే ఏవో, పి బాలు నాయక్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగఫలం అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ నేటి గణతంత్ర సంబరం దేశభక్తిని రగిలించే 77 వ గణతంత్ర దినోత్సవం(రిపబ్లిక్ డే)జనవరి 26 అని...భారతదేశ రాజ్యాంగానికి 1950 జనవరి 26న ఆమోదం లభించిందని దానికి గుర్తుగా ప్రతీ యేటా గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని, భారతదేశానికి 1947లో బ్రిటీష్ వారి నుండి స్వాతంత్ర్యం లభించినప్పటికీ 1950 జనవరి 26 నుండి భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిందని దీంతో భారతదేశం ఒక సార్వభౌమ అధికారం కలిగిన గణతంత్ర దేశంగా గుర్తింపు పొందిందని, భారతదేశంలోని అన్ని ప్రాంతాల నుంచి గెలుపొందిన రాజనీతివేత్తలు- రాజకీయ నేతలు వివిధ రంగాలనుంచి నియమించిన నిపుణులు కలిపి చర్చలునిర్ణయాల ద్వారా భారత రాజ్యాంగాన్ని రాశారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కె అంకమ్మరావు , ఏవో, పి బాలు నాయక్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# ఆలయ అన్నసమారాధనకు సేవా స్పర్శ

సాంస్కృతిక కళలకు అండగా నిలిచిన కంబాల





**గోకవరం, జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం కాపవరం గ్రామంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ పాశాలమ్మ తల్లి అమ్మవారి ఆలయ అన్నసమారాధన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో పాటు సేవాభావానికి వేదికైంది. ఈ కార్యక్రమానికి విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షుడు, భారతీయ జనతా పార్టీ నాయకుడు కంబాల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు కమిటీ సభ్యులు, గ్రామస్తులు బాణసంచ కాల్పులు, తీన్మార్ డప్పులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు పూలమాలలతో సత్కరించి సంప్రదాయ ఆచారాలతో ఆహ్వానించారు. అన్నసమారాధన కార్యక్రమం సజావుగా నిర్వహించేందుకు కంబాల శ్రీనివాసరావు ఆలయ కమిటీకి లక్ష ఇరవై ఐదు వేల రూపాయల విరాళం అందించారు. భక్తులకు అన్నప్రసాదం అందించడం ద్వారా సమాజంలో సేవాభావం మరింత బలపడుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు ప్రదర్శించిన కోలాట నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గ్రామీణ సాంస్కృతిక కళలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని భావించిన కంబాల శ్రీనివాసరావు, కోలాటం ఆడిన 35 మంది మహిళా కళాకారులకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల చొప్పున ముప్పై ఐదు వేల రూపాయలు, కోలాటం నేర్పిన గురువుకు ఐదు వేల రూపాయలు అందించి మొత్తం నలభై వేల రూపాయల విరాళాన్ని ప్రకటించారు. ఈ చర్య మహిళా కళాకారుల్లో ఉత్సాహాన్ని నింపింది. అనంతరం నరసాపురం గ్రామంలో ఉన్న పట్టాభి రామాలయం నాలుగవ వార్షికోత్సవ కార్యక్రమంలో కూడా ఆయన పాల్గొన్నారు. ఆలయానికి చేరుకున్న సందర్భంగా కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ అన్నసమారాధనకు లక్ష రూపాయల విరాళాన్ని ఆలయ కమిటీకి అందించారు.ఆలయ కార్యక్రమాలు, అన్నసమారాధనలు, సాంస్కృతిక కళల ప్రోత్సాహం ద్వారా గ్రామీణ సమాజంలో ఐక్యత, సేవాభావం పెంపొందుతుందని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమాల్లో రామసేన సభ్యులు, భారతీయ జనతా పార్టీ నాయకులు, గ్రామస్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉత్తమ పోలీస్ అధికారిగా ప్రశంస పత్రం అందుకున్న.. అర్బన్ సి.ఐ.ప్రవీణ్ కుమార్ రెడ్డి...



**నందికొట్కూరు జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** నంద్యాలలో జరిగే 77వ గణతంత్ర దినోత్సవ మహోత్సవం కార్యక్రమం వేడుకలలో భాగంగా ఆయన చేసిన సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఆయనకు నంద్యాల జిల్లా కలెక్టర్ శ్రీమతి.రాజ కుమారి.గనియా, నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షేరాన్ చేతుల మీదుగా ఉత్తమ పోలీస్ అధికారి ప్రశంస పత్రంని నందికొట్కూరు అర్బన్ సి.ఐ ప్రవీణ్ కుమార్ రెడ్డికి అందజేయడం జరిగింది.కావున నందికొట్కూరు ప్రజలు ఆయనకు ప్రత్యేకమైన అభినందనలు తెలపడం జరిగింది.

# ఘనంగా నలంద హైస్కూల్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

నలంద హైస్కూల్ డైరెక్టర్ రామకృష్ణారెడ్డి,కరెస్పాండెంట్ పద్మజ ఓబుళరెడ్డి




**యర్రగొండపాలెం జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** స్వాతంత్ర్య సమరయోధుల ఆకాంక్షలను నెరవేరుస్తూ,రాజ్యాంగ స్ఫూర్తిని,లక్ష్యాలను కొనసాగించాలని నలంద హైస్కూల్ డైరెక్టర్ రామకృష్ణారెడ్డి,కరెస్పాండెంట్ పద్మజ ఓబుళరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని నలంద హైస్కూల్ 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నలంద హైస్కూల్ డైరెక్టర్ రామకృష్ణారెడ్డి,కరెస్పాండెంట్ పద్మజ ఓబుళరెడ్డి మాట్లాడుతూ భారతదేశ గణతంత్రం ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిందని, బలమైన దృఢమైన ప్రజాస్వామ్య దేశంగా భారతదేశం నిలవడానికి రాజ్యాంగ నిర్మాతల ఆలోచన, ముందుచూపే కారణమని అన్నారు.ఆర్థికంగా,సామాజికంగా, సాంకేతికంగా, భారతదేశం ప్రపంచ దేశాలతో పోటీపడుతూ వేగంగా అభివృద్ధి చెందడానికి దేశానికి రాజ్యాంగం వేసిన బలమైన పునాదులే కారణం అన్నారు.స్వేచ్ఛ,న్యాయం, సమానత్వం,సౌభ్రాతృత్వం మన దేశ గణతంత్రానికి ఆభరణాలు గా నిలిచాయన్నారు.విద్యార్థులు క్రమశిక్షణ తో చదువుకొని ఉన్నతంగా ఎదిగి తల్లిదండ్రులకు దేశానికి మంచి పేరు తేవాలని అన్నారు.గణతంత్ర దినోత్సవం గుర్తు చేస్తూ విద్యార్థులు వివిధ అకృతలను తయారుచేసి ప్రదర్శించారు.విద్యార్థినీలు భారతీయ సాంప్రదాయలను తెలియజేస్తూ విభిన్న రాష్ట్రాల మహిళలు ధరించే వస్త్రధారణతో అలరించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రామకృష్ణారెడ్డి , కరెస్పాండెంట్ పద్మజ ఓబుళరెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పెమ్మి సాయిచంద్రహాసరెడ్డి,ఉపాధ్యాయిని ,ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొనటం జరిగింది.

# 77 వ రిపబ్లిక్ డే వేడుకలు సందర్భంగా ప్రజలందరికి శుభాకాంక్షలు

సిహెచ్ రమేష్ బాబు



**పుల్లల చెరువు జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకం మండలం.రామసముద్రము జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ లో ప్రిన్సిపల్ సిహెచ్ రమేష్ బాబు ఆధ్వర్యంలో 77 వ రిపబ్లిక్ డే వేడుకలలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన సర్పంచ్ , ఎస్ ఎం సి చైర్మన్, జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ. సందర్భంగా వారు మాట్లాడుతూ 77వ రిపబ్లిక్ డే సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అంతేకాకుండా మన భారతదేశం అన్ని రంగాలలో ముందుకు పోతుంది. అని ఎందరో మహనీయుల యొక్క త్యాగ ఫలాల వలన మనము ఈ రోజు ఈ రిపబ్లిక్ డే జరుపుకుంటున్నామని ఆయన అన్నారు. కాబట్టి మనమందరము దేశభక్తితో మెలగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సిహెచ్ రమేష్ బాబు , ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు తుగ్గలి కి ఎమ్మెల్యే కే ఈ రాక.

టిడిపి మండల కన్వీనర్ తిరుపాల్ నాయుడు.



**తుగ్గలి జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** నేడు మండల కేంద్రమైన తుగ్గలి లో ఆయుష్ ఆసుపత్రి భూమి పూజ కార్యక్రమం, అలాగే మండల పరిషత్ నందు ప్రజా దర్బార్ కార్యక్రమం, మీ ఇంటికి- మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు వస్తున్నట్లు టిడిపి మండల కన్వీనర్ తిరుపాల్ నాయుడు ఓ ప్రకటనలో తెలిపారు. అందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని తెలిపారు.

# 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు



**జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** ఏలూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ రాజనాల రామ్మోహన్ రావు గారి అధ్యక్షతన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వందేమాతర గీతాలాపనతో ప్రారంభించి జండా వందన సమర్పణ చేశారు. సేవాదళ్ సభ్యులు గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలు చేసిన రోజుని దేశానికి చొక్కా నెల రాజ్యాంగ వ్యవస్థ ఉన్నదని దానిపై ప్రస్తుతం దాడి చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి, కాబట్టి అందరూ బాధ్యత కలిగి ప్రతి పౌరుడు రాజ్యాంగాన్ని కాపాడు కావాల్సిన బాధ్యత ఉన్నదని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమ్ముల కృష్ణ ప్రతాప సుబ్రహ్మణ్యం శర్మ చక్రవర్తి, కడలి అన్నారావు మూర్తి ప్రసాదు చుక్క గుప్తా దండ బోచంద్రశేఖర్ వేల్పుల వెంకటేశ్వరరావు కొమ్మన్న సాంబశివరావు పార్టీ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలో అలరించిన విద్యార్థులకు బెస్ట్ అవార్డు



**పుల్లల చెరువు జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు కస్తూర్బా బాలిక విద్యాలయం విద్యార్థులు సోమవారం మార్కాపురం జిల్లా కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో లంబాడి డ్యాన్స్ తో అలరించారు. కార్యక్రమానికి వచ్చిన అందరిని సంతోషింప చేశారు. అందుగ్గాను మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, మార్కాపురం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి,యర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు,చేతుల మీదుగా ప్రశంసా అవార్డును అందుకున్నారు. పుల్లలచెరువు కస్తూరిబా బాలిక విద్యాలయం ప్రిన్సిపల్ లిల్లీ ప్రకాష్ వాణి నీ ప్రత్యేకంగా అభినందించారు.

# 77 వ రిపబ్లిక్ డే వేడుకలు సందర్భంగా ప్రజలందరికి శుభాకాంక్షలు

ముఖ్య అతిథిగా రూరల్ సీఐ టి. సుబ్రమణ్యం...



**నందికొట్కూరు జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు పట్టణం రూరల్ సీఐ కార్యాలయంలో 77వ రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా జరిగినవి. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న రూరల్ సిఐ టి. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ 77వ రిపబ్లిక్ డే సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అంతేకాకుండా మన భారతదేశం అన్ని రంగాలలో ముందుకు పోతుంది. అని ఎందరో మహనీయుల యొక్క త్యాగ ఫలాల వలన మనము ఈ రోజు ఈ రిపబ్లిక్ డే జరుపుకుంటున్నామని ఆయన అన్నారు. కాబట్టి మనమందరము దేశభక్తితో మెలగాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఆఫీస్ సిబ్బంది, పోలీస్, తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణగిరి లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కృష్ణగిరి జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రమైన కృష్ణగిరి లో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై జి కృష్ణమూర్తి, తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రాజేష్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మోహన్ కుమార్, గ్రామ సచివాలయంలో సర్పంచ్ వరలక్ష్మి, సొసైటీ కార్యాలయం లో చైర్మన్ కెఈ శేషాద్రి విద్యుత్ కార్యాలయం, హైస్కూల్, కస్తూరిబా బాలికల గురుకుల పాఠశాల, మోడల్ స్కూల్ లలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు గురించి వారు వివరించారు.

# రైతు వరి పంటను దోచుకున్న దళారి కీర్తి నాగరాజు

గుట్టు చప్పుడు కాకుండా...

ధాన్యపు బస్తాలు 74 తరలింపు...

దళారి కీర్తి నాగరాజు పై చర్యలు తీసుకోవాలి...

రైతు ఆవేదన...





**వెదుళ్ళపల్లి రిపోర్టర్ వినయ్ జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** బాపట్ల జిల్లా వెదుళ్ళపల్లి గ్రామానికి చెందినమేడి బోయిన మధారు రెడ్డి రెండు ఎకరాల వ్యవసాయ భూములో ఈ ఖరీఫ్ సీజన్లో ఆరుగాలో శ్రమించి వరి పైరు సాగు చేసి పంటను నూర్పిడి చేయగా74 ధాన్యపు బస్తాలు దిగుబడి లభించింది చేతికి వచ్చిన ధాన్యపు గింజలను ఇంటికి చేర్చుకునేందుకు రైతు ఇంటికి వచ్చి ట్రాక్టర్ ను తీసుకొని పంట పొలం నీకు వచ్చేసరికి పంట పొలంలో ఉన్న 74 ధాన్యపు బస్తాలను సాంబ శివ ఎంటర్ ఎంటర్ప్రైజెస్ ఫెర్టిలైజర్ షాప్ యజమాని దళారి అయినా కీర్తి నాగరాజు రైతుకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా గుట్టు చప్పుడు కాకుండా పంట పొలం నుండి 74 ధాన్యపు బస్తాలను దొంగ చాటుగా తరలించాడు ఈ విషయంపై పలుమార్లు కీర్తి నాగరాజు ప్రశ్నించగా పొంతనలేని సమాధానంతో దురుసుగా మాట్లాడుతూ వారం పది రోజుల్లో నగదు మొట్ట చెబుతాను అని రైతు పండించిన 74ధాన్యపు బస్తాలను అక్రమంగా తరలించి సొమ్ము చేసుకున్నారు రైతులను నట్టింట్లో ముంచేస్తూ దళారులదే రాజ్యాంగ మారింది ఇలాంటి దళారీల చేతిలో రైతులు ఇంకెవరు మోసపోకూడదని రైతు ఆవేదన చెందుతున్నాడు

అఖండ భూమి
మంగళవారం 27 - 01 - 2026

## ప్రత్తిపాడు సిఐ బిఎస్ అప్పారావుకు సేవా పురస్కారం

అందచేసిన జిల్లా ఇంచార్జి కలెక్టర్ అపూర్వ భరత్,ఎస్పి జి బిందుమాధవ్



**ప్రత్తిపాడు, జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఉత్తమ సేవలు అందిస్తున్న ప్రత్తిపాడు సిఐ బిఎస్ అప్పారావు ఉత్తమ సేవా పుర?స్కారానికి ఎంపికయ్యారు.77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా కాకినాడలో జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ అపూర్వ భరత్,ఎస్పీ బిందు మాధవ్ చేతుల మీదుగా సిఐ బిఎస్ అప్పారావు ఉత్తమ సేవా పురస్కారం, ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.విధి నిర్వహణలలో భాగంగా మరింత బాధ్యతగా వ్యవహరించి భవిష్యత్తులో మెరుగైన సేవలు అందిస్తానని చెప్పారు.

## టీడీపీ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..



**చిలకలూరిపేట జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** దేశానికి రాజ్యాంగం అమలులోకి వచ్చిన శుభసందర్భమైన 77వ గణతంత్ర దినోత్సవాన్ని చిలకలూరిపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయ ప్రాంగణంలో జాతీయ జెండాను పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్ ఆవిష్కరించి ఘనంగా జెండా వందనం నిర్వహించారు. అలాగే మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరీముల్లా , మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానీ జాతీయ జెండాను ఆవిష్కరించి జెండా వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ఉత్సాహభరితంగా కొనసాగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతు గణతంత్ర దినోత్సవం భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రతీకగా నిలుస్తుందని, రాజ్యాంగం అందించిన హక్కులు, స్వేచ్ఛలు దేశ పౌరులందరికీ సమానంగా వర్తిస్తాయని తెలిపారు. రాజ్యాంగ విలువలను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని, దేశ అభివృద్ధికి క్రమశిక్షణ, ఐక్యత అత్యంత అవసరమని పిలుపునిచ్చారు. అలాగే దేశ స్వాతంత్ర్య సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమర వీరుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని పేర్కొన్నారు. యువత రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకు సాగి, సమాజ నిర్మాణంలో క్రియాశీల పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానీ, పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, రాష్ట్ర పార్టీ మహిళా నాయకురాలు మిరియాల రత్న కుమారి, జరీనా సుల్తానా, పార్లమెంట్ పార్టీ కార్యదర్శి అమర రమాదేవి, పోపూరి లక్ష్మీ , మురకొండ మల్లి బాబు, క్లస్టర్ ఇంచార్జీలు ముల్లా కరీముల్లా, కొత్త కోటేశ్వరరావు, మస్తాన్ వలి, కొండా వీరయ్య, వడితే అంజి నాయక్, కౌన్సిలర్లు పాములపాటి శివకుమారి, జంగా సుజాత, కొత్త కుమారి, కంచర్ల కరుణ, కూనల ప్రమీల, నసీమ, పార్వతీ, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ వీరకుమారి, పార్టీ నాయకులు తుబాటి శ్రీహరి, షేక్ అజారుద్దీన్,గట్టుపల్లి మాణిక్యరావు , బాలాజీ సింగ్, అబ్దుల్లా , మజారుద్దీన్ తదితర నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.

## తంటికొండలో వైభవంగా గిరి ప్రదర్శన 108 కలశాలతో స్వయంభు వెంకటేశ్వరునికి భక్తుల ఘన నివాళి






**గోకవరం, జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం తంటికొండ గ్రామంలో అఖిలాండ నాయకుని బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం స్వయంభు శ్రీ వెంకటేశ్వర స్వామికి 108 కలశాలతో గిరి ప్రదర్శన కార్యక్రమం భక్తుల నడుమ ఘనంగా నిర్వహించారు. దేవస్థానం చైర్మన్ బద్దిరెడ్డి అచ్చన్న దొర, సువర్ణ తులసి దంపతుల ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ఈ కార్యక్రమం శాస్త్రోక్తంగా సాగింది. శ్రీదేవి, భూదేవి సమేత స్వయంభు శ్రీ వెంకటేశ్వర స్వామికి అష్టోత్తర శతకలశాలతో గిరి ప్రదక్షణ నిర్వహించడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా స్వయంభు పాదానికి అభిషేకం, క్షేత్రపాలక అభిషేకం, సుదర్శన మహాయాగం, నవగ్రహ హోమం, శ్రీ ఆంజనేయ హోమం వంటి పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. వేద మంత్రాల నాదంతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభతో నిండిపోయాయి. గిరి ప్రదర్శనకు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ కార్యనిర్వహణ అధికారి చల్ల ఉదయ బాబు నాయుడు, అభివృద్ధి కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మంచినీరు, మజ్జిగ, తీర్థప్రసాదాల పంపిణీతో పాటు మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.తంటికొండలో నిర్వహించిన ఈ గిరి ప్రదర్శన కార్యక్రమం భక్తుల్లో అపారమైన భక్తిశ్రద్ధలను నింపి, బ్రహ్మోత్సవాలకు మరింత వైభవాన్ని తీసుకొచ్చిందని గ్రామస్తులు, భక్తులు తెలిపారు.

## గునుపూడి లో సాంస్కృతిక కళావేదికను ప్రారంభించిన ఎస్సై వై తారకేశ్వరరావు ఎంఈఓ 2 కామిరెడ్డి వరహాల బాబు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల గునుపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వం చదువుకున్న విద్యార్థులు సహకారంతో నాతవరం గ్రామానికి చెందిన పైల పోతురాజు ఆధ్వర్యంలో సాంస్కృతిక కళావేదిక మూడు లక్షలు సుమారు ఖర్చుతో వేదిక నిర్మాణం చేపట్టడం జరిగింది . ఈ కార్యక్రమాన్ని రిపబ్లిక్ డే సందర్భంగా సోమవారం పూర్వ విద్యార్థులు అందరూ కలిసి నాతవరం పోలీస్ స్టేషన్ ఎస్ఐ వై తారకేశ్వరరావు మండల విద్యాశాఖ ఉప అధికారి కామిరెడ్డి వరహాల బాబు తో ప్రారంభించడం జరిగింది . ఈ సందర్భముగా ముందుగా జండా వందనం చేసి జాతీయ గీతం పాడి వారు మాట్లాడుతూ స్కూల్ కి కళావేదిక ఎంతైనా అవసరమని గుర్తించి పూర్వ విద్యార్థులు సహకారంతో ఇంత మంచి సాంస్కృతిక కళావేదిక ఏర్పాటు చేయడం ఎంతో ఆనందదాయకంగా ఉందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో నాతవరం గ్రామానికి చెందిన పైల పోతురాజు హైదరాబాదు మిరపల వెంకటరమణ సర్పంచ్ కొండయ్య శెట్టి గొర్లి నాగేశ్వరరావు పి అమ్మన్న బాబు ఎంపీటీసీ ఎస్ వి ఎస్ ఎన్ మూర్తి అంకిరెడ్డి రాంబాబు వేమల సూర్యనారాయణమూర్తి సర్పంచ్ గునుపూడి ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కొండ్రు మరిడియ్య సుర్ల స్వామి నాయుడు ఎక్స్ సర్పంచ్ కొమ్మన వరహాల బాబు చిటికెల నాగేశ్వరరావు పూర్వ విద్యార్థులు గ్రామ ప్రజలు పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి యువ నాయకులు వెలగ వెంకట కృష్ణారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు

ముఖ్య అతిథి రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలంజనవరి 26 (అఖండ భూమి న్యూస్):** తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ప్రముఖ పారిశ్రామికవేత్త నర్సీపట్నం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ డాక్టర్ వెలగ వెంకట కృష్ణారావు 43వ జన్మదిన వేడుకలు నాతవరం మండలం ఏ శరభవరం సమీపంలో గల శ్రీ లక్ష్మీ ప్రసన్న ప్రొడక్షన్ ప్రాంగణంలో సోమవారం ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ హాజరై కృష్ణారావుకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా కృష్ణారావు తన పుట్టినరోజు సందర్భంగా విలక్షణంగా పిల్లలకు ... ట్యూషన్ సెంటర్ లో గల పిల్లలకు పుస్తకాలు బ్యాగులు పంపిణీ చేసి అనంతరం 200 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నర్సీపట్నం ఇంచార్జ్ రాజాన వీర సూర్యచంద్ర తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ నాతవరం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ ఎక్స్ ఎంపీపీ నేతల విజయ్ కుమార్ స్టేట్ ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కుంద్రు మరిడియా పీకే గూడెం కోపరేటివ్ బ్యాంక్ సొసైటీ అధ్యక్షులు అంకిరెడ్డి సన్యాసయ్య గన్నవరం కోపరేటివ్ బ్యాంక్ సొసైటీ అధ్యక్షులు సింగంపల్లి సన్యాసి దేవుడు జనసేన పార్టీ ఉమ్మడి విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి పంచాది హరినాథ్ అల్లాడ సురేష్ టిడిపి మాజీ యూత్ అధ్యక్షులు శెట్టి లావ జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షులు కోరుబెల్లి మణి టిడిపి మహిళా అధ్యక్షులు ఇసుక సద్దుల సత్యవతి శెట్టి సూరకాల వర్రే తాతబాబు నాయుడు జటం శెట్టి సీతారామమూర్తి మాకిరెడ్డి వెంకటరమణ టిడిపి నాయకులు కార్యకర్తలు ఫ్యాక్టరీ సిబ్బంది మహిళలు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ స్ఫూర్తితో మల్లవరం గణతంత్ర వేడుకలు

అంబేద్కర్ ఆలోచనలపై గ్రామస్థుల్లో అవగాహన

**గోకవరం, జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం మల్లవరం గ్రామం గణతంత్ర దినోత్సవాన్ని కేవలం ఒక ఉత్సవంగా కాకుండా, రాజ్యాంగ విలువలపై అవగాహన కల్పించే కార్యక్రమంగా నిర్వహించింది. గ్రామంలో జరిగిన ఈ వేడుకలు ప్రజల భాగస్వామ్యంతో శాంతియుతంగా, అర్థవంతంగా సాగాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అర్జున్ రావు ముఖ్య అతిథిగా పాల్గొనగా, పంచాయితీ కార్యదర్శి బాల మంజూరి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం వైస్ ప్రెసిడెంట్ ఎల్.శ్రీను, గ్రామ పార్టీ అధ్యక్షుడు జి.శ్రీను, జడ్పీటీసీలు ఎం.పెద్దబ్బు, జి.చిట్టిబాబు, జనసేన మండల అధ్యక్షుడు జీవీ నాయుడు, పాఠశాల కమిటీ చైర్మన్, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన వక్తలు భారతదేశం గణతంత్ర దేశంగా అవతరించడానికి రాజ్యాంగమే బలమైన పునాదిగా నిలిచిందని తెలిపారు. రాజ్యాంగాన్ని కేవలం చట్టపుస్తకంగా కాకుండా, ప్రతి పౌరుడి జీవిత మార్గదర్శకంగా భావించాలని సూచించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ జీవితం, ఆయన



ఎదుర్కొన్న సామాజిక సవాళ్లు, సమానత్వం కోసం చేసిన పోరాటాన్ని విద్యార్థులకు వివరించారు. సమాన హక్కులు, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం వంటి విలువలు రాజ్యాంగ హృదయంగా నిలిచాయని, వాటిని ఆచరణలో పెట్టినప్పుడే నిజమైన గణతంత్ర భావన సాకారం అవుతుందని పేర్కొన్నారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాలు, నృత్యాలు, చిన్నారుల ప్రదర్శనలు గ్రామ ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాలు పిల్లల్లో దేశభక్తిని, రాజ్యాంగంపై ఆసక్తిని పెంపొందించేలా నిలిచాయి. అంబేద్కర్ చూపిన మార్గంలో విద్య, శ్రమ, క్రమశిక్షణతో ముందుకు



సాగితేనే గ్రామాభివృద్ధి, దేశాభివృద్ధి సాధ్యమవుతుందని వక్తలు తెలిపారు. గణతంత్ర దినోత్సవం ప్రతి పౌరుడు తన హక్కులతో పాటు బాధ్యతలను గుర్తు చేసుకునే దినమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. మల్లవరం గ్రామంలో నిర్వహించిన ఈ గణతంత్ర దినోత్సవ కార్యక్రమం గ్రామ ప్రజల్లో రాజ్యాంగ విలువలపై చైతన్యాన్ని మరింత పెంచిందని పలువురు అభిప్రాయపడ్డారు.

# గణతంత్ర వేడుకలతో జాతీయ స్ఫూర్తి...

పార్టీ కుటుంబానికి అండగా ఎమ్మెల్సీ అనంతబాబులి

రంపచోడవరంనుంచి అడ్డతీగల వరకు ప్రజాసేవకు ప్రతీకగా నిలిచిన నేత

**రంపచోడవరం, జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా రంపచోడవరం మండలంలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ భావోద్వేగాలు వెల్లివిరిశాయి. రంపచోడవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో గౌరవ ఎమ్మెల్సీ అనంతబాబు పాల్గొని జాతీయ పతాకానికి వందనం చేశారు. ఈ సందర్భంగా రంపచోడవరం ప్రాజెక్టు అధికారి కూడా కార్యక్రమానికి హాజరయ్యారు. వేడుకల్లో భాగంగా ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని దేశభక్తి భావాలను వ్యక్తం చేశారు. గణతంత్ర దినోత్సవం భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కులు, బాధ్యతలను గుర్తుచేసే మహత్తర దినమని ఈ సందర్భంగా నేతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, వైస్ సర్పంచులు, వార్డు సభ్యులు, పార్టీ



వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. అనంతరం గణతంత్ర వేడుకల అనంతరం, ఎమ్మెల్సీ అనంతబాబు ప్రజాసేవా దృక్పథాన్ని మరోసారి చాటుకున్నారు. పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం అడ్డతీగల మండలం అడ్డతీగల గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త గొల్లకోటి శ్రీను ఇటీవల మృతి చెందగా, ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా మృతుడి



కుటుంబానికి ఎమ్మెల్సీ అనంతబాబు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, పార్టీ ఎల్లప్పుడూ వారి కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్త కుటుంబాన్ని తమ కుటుంబంగా భావిస్తామని ఆయన అన్నారు. ఈ పరామర్శ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పప్పుల చిట్టమ్మ, నక్క మోహన్, ముప్పెనశెట్టి శ్రీనివాస్, రాజా రమేష్, సామెదల శ్రీను తదితరులు పాల్గొన్నారు.ఒకవైపు గణతంత్ర దినోత్సవ వేడుకల ద్వారా జాతీయ స్ఫూర్తిని చాటుతూ, మరోవైపు పార్టీ కార్యకర్త కుటుంబానికి అండగా నిలవడం ద్వారా ఎమ్మెల్సీ అనంతబాబు ప్రజాసేవా భావనకు నిలువెత్తు ఉదాహరణగా నిలిచారని స్థానికులు ప్రశంసించారు.

# రంపచోడవరం గణతంత్ర వేడుకల్లో జాతీయ స్ఫూర్తి వెల్లువ



స్వాతంత్ర్య సమరయోధుల వారసులకు ఎమ్మెల్యే శిరీషాదేవి ఘన సన్మానం

**రంపచోడవరం, జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా రంపచోడవరం మండలం లో సోమవారంనాడు దేశ స్వాతంత్ర్యం, రాజ్యాంగ విలువలు, త్యాగస్ఫూర్తిని స్మరించుకునే గణతంత్ర దినోత్సవ వేడుకలు రంపచోడవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో రంపచోడవరం శాసనసభ్యులు, రాష్ట్ర గిరిజన సంక్షేమ కమిటీ చైర్?పర్సన్ మిరియాల శిరీషాదేవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దేశం కోసం ప్రాణాలు అర్పించిన స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను గుర్తు చేసుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అని అన్నారు. వారి త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా భారతదేశంలో గౌరవంగా జీవిస్తున్నామని పేర్కొన్నారు.గణతంత్ర వేడుకల్లో భాగంగా ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన వివిధ ప్రదర్శన శాలలను ఎమ్మెల్యే పరిశీలించారు. ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. అలాగే రంపచోడవరం నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి చేపడుతున్న చర్యలను వివరించారు. పోలీసు శాఖ నిర్వహించిన కవాతును ఆమె పరిశీలించి అభినందించారు. అనంతరం విద్యార్థులు, కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. దేశభక్తి గీతాలు, నృత్యాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ వేడుకల్లో భాగంగా స్వాతంత్ర సమరయోధుల కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే శిరీషాదేవి ఘనంగా సన్మానించారు. త్యాగధనుల వారసులను గౌరవించడం ద్వారా వారి సేవలను భవిష్యత్ తరాలకు గుర్తుచేయాల్సిన అవసరం ఉందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెంటపాటి అనంతమోహన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లోతా లక్ష్మణరావు, పారిశ్రామిక అభివృద్ధి సంస్థ డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు సలాది బాపిరాజు, మొల్లేరు సహకార సంఘం చైర్మన్ పాము అర్జున్, సీనియర్ నాయకులు గణజాల తాతారావుతో పాటు కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రంపచోడవరం గణతంత్ర వేడుకలు జాతీయ భావోద్వేగాలను మరింత బలపరుస్తూ, రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంపొందించేలా సాగాయి.

## భారతదేశానికి రాజ్యాంగమే సుప్రీం



**,శంఖవరం:జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** ప్రపంచంలో ఏ రాజ్యాంగానికి లేని విశిష్టత భారత రాజ్యాంగానిదేనని భారత రాజ్యాంగం లో అందరనీ కలుపుకుని పోయే శక్తి రాజ్యాంగమే ప్రసాదించిందని విజయవాడ దక్షిణ మధ్య రైల్వే సంప్రదింపుల కమిటీ సభ్యులు గొర్లి నాగేశ్వరరావు అన్నారు. మండలం లోని అన్నవరం గ్రామంలో గల రైల్వే స్టేషన్ నందు రిపబ్లిక్ డే ను పురష్కరించుకుని జెండా వందన కార్యాక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన గొర్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ మనకి రాజ్యాంగం అమలు లోకి వచ్చి 77ఏళ్ళు పూర్తి అయిందని దేశంలో కార్య నిర్వాహక వ్యవస్థ, శాశన వ్యవస్థ, న్యాయ వ్యవస్థ మధ్య ఎవరు గొప్ప అనే విషయం తలెత్తిన ప్రతీ సారి రాజ్యాంగం స్పష్టమైన సమాధానం చెప్పిందని ,దేశానికి రాజ్యాంగమే సుప్రీం అని పవిత్ర గ్రంధం అని ప్రతీ ఒకరు అనుసరించవలసిందేనని అన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యం నుండి పూర్తి స్వాతంత్ర్యం వచ్చిన రోజు గణతంత్ర దినోత్సవం అని లిఖిత పూర్వకంగా అన్ని హక్కులు రూపోందించుకుని పూర్తి స్వాతంత్ర్యం సంపాదించామని తెలిపారు. అనంతరం గణతంత్ర దినోత్సవం పురష్కరించుకుని అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే చీఫ్ బుకింగ్ సూపర్వైజర్ వి వి మురళీధర్, స్టేషన్ సూపర్డెంట్ పి సతీష్ కుమార్,ట్రావెలింగ్ టికెట్ ఎగ్జామినర్ మోహన్ రావు, బి ఎస్ ఆర్ ఎన్ వెంకట్రావు,హౌస్ కీపింగ్ సూపర్వైజర్ జి ప్రసాద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## తుని సి.ఎఫ్.ఎల్ కౌన్సిలర్ రాజాన రమణబాబుకు విశిష్ట సేవలకు గుర్తింపు

కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం ప్రదానం



**శంఖవరం:జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ ఆధ్వర్యంలో తుని ఆర్థిక అక్షరాస్యత కేంద్రం (జఖీూ) కౌన్సిలర్?గా సేవలందిస్తున్న రాజాన రమణబాబు (ఆర్. రమణబాబు) తాను చేసిన విశిష్ట సేవలకు గాను జిల్లా స్థాయి గుర్తింపును అందుకున్నారు. 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని, లీడ్ బ్యాంక్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకారంతో నిర్వహించిన కార్యక్రమంలో కాకినాడ జిల్లా కలెక్టర్ అపూర్వ భరత్ చేతుల మీదుగా ఆయనకు ప్రశంసా పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, తుని ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ద్వారా గ్రామస్థాయిలో రమణబాబు చేసిన సేవలు ప్రశంసనీయమని తెలిపారు. గ్రామాల్లో విస్తృతంగా అవగాహన సమావేశాలు నిర్వహిస్తూ బ్యాంకింగ్ సేవల ప్రాముఖ్యతను, పొదుపు అలవాట్లను, వివిధ రకాల భీమా పథకాలను ప్రజలకు తెలియజేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. ముఖ్యంగా సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించి, మోసాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకునేలా సూచనలు ఇవ్వడం విశేషమని తెలిపారు.అలాగే బ్యాంకు ఖాతాలు లేని ప్రతి ఒక్కరికి ఖాతాలు తెరిపించడంలో ముందుండి, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన వంటి కేంద్ర ప్రభుత్వ పథకాలలో అర్హులైన లబ్ధిదారులను చేర్పిస్తూ పాలసీలు అందజేయడంలో విశేష కృషి చేశారని అధికారులు కొనియాడారు. ఈ సేవలన్నిటినీ పరిగణనలోకి తీసుకుని ఆయనను ఉత్తమ సేవా పురస్కార గ్రహీతగా ఎంపిక చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎల్.డి.ఎం ప్రసాద్ ప్రోత్సాహంతో పాటు, ప్రాజెక్టు డైరెక్టర్ వి. ఆంజనేయులు, ప్రాజెక్టు మేనేజర్ వి. అశోక్ కుమార్, జిల్లా కోఆర్డినేటర్ బి. సుమంత్ తదితరులు పాల్గొని రమణబాబును అభినందించారు.

## అంతర్జాతీయ పర్యావరణ విద్యా దినోత్సవం




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** అంతర్జాతీయ పర్యావరణ విద్య దినోత్సవం ప్రతి సంవత్సరం జనవరి 26న జరుపుకుంటారు. పర్యావరణ సమస్యలపై అవగాహన పెంచడం, స్థిరమైన జీవనశైలిని ప్రోత్సహించడం మరియు ప్రకృతి పరిరక్షణలో విద్య యొక్క ప్రాముఖ్యతను గుర్తించడం దీని ముఖ్య ఉద్దేశ్యం. 1975 నుండి ఈగా దినోత్సవం పర్యావరణ పరిరక్షణ చర్యలను ప్రోత్సహిస్తోంది.

**ముఖ్య ఉద్దేశ్యాలు మరియు ప్రాముఖ్యత:** పర్యావరణ స్పృహ: పర్యావరణ సవాళ్లపై అవగాహన కల్పించడం.

**విద్య - పరిరక్షణ:** పాఠశాలలు మరియు సమాజంలో పర్యావరణ విద్యను ( ఎన్విరోల్ మెంటల్ ఎడ్యుకేషనల్) ఒక భాగంగా చేయడం.

**స్థిరమైన భవిష్యత్తు:** ప్రకృతి మరియు మానవుల మధ్య సమతుల్యతను కాపాడటం, భూమిని రక్షించడం.

**చరిత్ర:** 1975లో పర్యావరణ విద్యపై జరిగిన అంతర్జాతీయ వర్క్?షాప్?తో ఈ దినోత్సవం ప్రాధాన్యత సంతరించుకుంది. 70కి పైగా దేశాల నిపుణులు పాల్గొని పర్యావరణ విద్యకు పునాది వేశారు.

**జరుపుకునే విధానం**: ఈ రోజున పర్యావరణ వర్క్?షాప్?లు, వెబినార్లు, ప్రకృతి యాత్రలు (చీఫ్బతీవ ఖుశ్రీఎం) మరియు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఇది పర్యావరణ పరిరక్షణ చర్యలకు (జశ్రీఅఫ్వ ఖ్షిఅశీఅ) ప్రజలను ప్రేరేపిస్తుంది.

గమనిక: జనవరి 24న "అంతర్జాతీయ విద్యా దినోత్సవం" (ఇంటర్నేషనల్ డే ఆఫ్ ఎడ్యుకేషన్ ) జరుపుకుంటారు, కానీ "అంతర్జాతీయ పర్యావరణ విద్యా దినోత్సవం" జనవరి 26న జరుగుతుంది.

## త్యాగధనులను గుర్తు చేసుకోవడమే 77వ గణతంత్ర దినోత్సవం

ఈ రోజే గణతంత్ర దినోత్సవం!!...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** ఘనులైన త్యాగధనులను గుర్తు చేసుకొనే దినం!!... తరతరాల బానిసత్వానికి శాశ్వతవిముక్తి కలిగిన దినం!!..రాజ్యాంగం సృష్టి కర్త బహుజనుల నుదిటి రాత దేశభక్తి అందరిలో ఊపిరై నిలువుగా... భరతమాత గుండెల్లో మూడురంగుల జెండాగా ఎగరగా... స్వాతంత్ర్యం సాధించిన సంబరాలు జరపగా.... చెరసాలలో చిక్కినోళ్లను... ఉరికంబమెక్కినోళ్లను... గుర్తు చేసుకొందాం!!... గుండెల్లోనిలుపుకొందాం!!... ఎన్నిజన్మలెత్తినా తీర్చకోలేము వీరి రుణం!.... కులం కుళ్ళు పక్కకు తోసి.. మతం ముళ్ళు గుండెల్లోంచి తీసివేసి... స్వాతంత్ర్యసాధనలో... తెగింపుతో త్యాగమై నిలిచారు!... ఎందరో ప్రాణాలను వదిలారు!.... తెల్లవారి కుటిల నీతి ఉక్కుపాదాల క్రింద.. ఎందరెందరో నలిగిపోయారు!... గాయమైన కాయాన్ని చూసి కాలం కన్నీరు కార్చింది!!... చూపులను మోయలేని... గుబ్బపుడెక్కల కింద నలిగిన భరతజాతి... నిశ్చలంగా..నిర్భయంగా నిలబడిన త్యాగధనులు!!.... జీవితం పోయినా పట్టువిడువని పరాక్రమవంతులు భారతీయులు!... మహాత్ములు ఎందరో నేలకు ఒరిగారు!!.... నెత్తుటితో తడిసిన ఈనేల పైనే... భారతఖ్యాతి నిలిపిన తేజం... ఈదేశం గాలిపీల్చిన ప్రతిఒక్కరికీ.... ఓ చైతన్య స్ఫూర్తి రగిలిస్తోంది!... ఈ నేలపై నున్న ప్రతివ్యక్తిలోపౌరుషం ఉప్పొంగుతుంది!!...అవి ఓ అద్భుతక్షణాలు!... గతాన్ని తవ్వితే ఘనకీర్తి ఎంతో!!... ఈనాటి వర్తమానం అన్నీట్లో వ్యర్థమే!!.. నాడు కర్తవ్యానికి కట్టుబడి ఉండేవారు!... సత్యం...ధర్మం.. ముందుకు నడిపించింది!.... తెగువతో కదంతొక్కారు!...రణం వైపు నినాదం... యుద్ధభేరి మోగింది!....విజయం వెనుక పరుగులుతీశారు!...తెల్లవారిని తరిమికొట్టారు!!... గణ తంత్ర దినోత్సవ సందర్భంగా.... మీ... అబ్బబోయిన శ్రీనివాస్ (ముదిరాజ్) సీనియర్ జర్నలిస్ట్ (ఎం ఎస్ డబ్ల్యూ );

అఖండ భూమి

మంగళవారం 27 - 01 - 2026

# 77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ నితికా పంత్

**ఆసిఫాబాద్ జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** కొమురంభీం జిల్లా ఆసిఫాబాద్ పోలీస్ కార్యాలయం లో ని గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులకు, సిబ్బంది కి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీవారు మాట్లాడుతు రాజ్యాంగ విలువలు, ఆశయాలకు లోబడి మనం బాధ్యతయుత పౌరులుగా జీవించాలి- అని జిల్లా ఎస్పీ అన్నారు. 77 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ రోజు జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా ఎస్పీ నితికా పంత్ ఐపీఎస్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం అధికారుల సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు మరియు సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మాతృభూమి కోసం ఎందరో మహానీయులు తమ ప్రాణాలను త్యాగప్రాయంగా వదిలిన ఫలితంగా మనకు సమకూర్చిన భారతదేశానికి ఒక రాజ్యాంగాన్ని రూపొందించిన అమూల్యరచనకు రోజే ఈ గణతంత్ర దినోత్సవం



అని తెలిపి, ఈ సందర్భంగా ఆ మహానీయులను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. రాజ్యాంగ విలువలు, ఆశయాలకు లోబడి మనం బాధ్యతయుత పౌరులుగా జీవించాలి అని అన్నారు. ఎలాంటి భేదాభిప్రాయాలు లేని భారత నవ సమాజం కోసం



రాజ్యాంగం రచించబడిందని అన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది పూర్తి బాధ్యతతో పని చేయాలని, ప్రతి బాధితుడికి న్యాయం చేయగలిగినప్పుడే మన భారత రాజ్యాంగానికి సార్థకత అని అన్నారు. మన విధులను అంకితభావంతో నిర్వహించి ప్రజల మనసులు గెలవాలని సూచించారు. అనంతరం పోలీస్ విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 44 మంది పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాగజనగర్ డిఎస్పీ వాహిదుద్దీన్, ఇన్?స్పెక్టర్లు సతీష్,బాలాజీ వర ప్రసాద్, రమేష్, సంజయ్, కుమార స్వామి, సత్యనారాయణ, ప్రేమ్ కుమార్, ఎస్.ఐ లు, ఆర్.ఎస్.ఐ లు, సి.సి కిరణ్, జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# చండూరు పట్టణంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు...!



**ప్రతినిధి కురుపాటి గణేష్ చండూరు జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా చండూరు పట్టణం లో గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని,కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చండూరు మాజీ సర్పంచ్, చండూరు మండలం కాంగ్రెస్ పార్టీ మాజీ-అధ్యక్షులు కోడి గిరి బాబు చేతుల మీదగా జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగింది.. ఈ సందర్భంగా కోడి గిరి బాబు మాట్లాడుతూ...1950 జనవరి 26న మన రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని,ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారత్ సాధిస్తున్న ప్రగతి గర్వకారణమని పేర్కొన్నారు..డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి పౌరుడు రాజ్యాంగం కల్పించిన హక్కులను గౌరవిస్తూ, బాధ్యతాయుతంగా మెలగాలని పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చండూరు మాజీ సర్పంచ్ కలిమికొండ పరిజాత-జనార్దన్, చండూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ-అధ్యక్షులు భీమనపల్లి శేఖర్,చండూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ-అధ్యక్షులు పున్న ధర్మేందర్,పన్నాల లింగయ్య, భూతరాజు వేణు, కాంగ్రెస్ పార్టీ చండూరు పట్టణ మహిళ-అధ్యక్షురాలు కారింగు పల్లవి,కొనరెడ్డి యాదయ్య,తాజా మాజీ కౌన్సిలర్ మంచుకొండ సంజయ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోడ వెంకటేశం,ఐతరాజు మల్లేష్, కల్లేట్ల మారయ్య,సంకోజు బ్రాహ్మమ్,బెల్లంకొండ శేఖర్, బొమ్మరాగోని వెంకటేష్, సేవదల్ అధ్యక్షులు నల్ల సత్యనారాయణ,మాస కృష్ణా, ఇరిగి వెంకటేషం,ఇరిగి శంకర్, జూలూరి వెంకటేశం, చొప్పరి లింగయ్య,బోడ యాదయ్య, మొగుదాల దశరథ, చెనగాని కిరణ్, జావీద్,బొమ్మగాని కిరణ్, కారింగు రవి, రవిరాల రాజేందర్, మేడిపల్లి లక్ష్మణ్,చొప్పరి వెంకన్న,కర్నాటి శ్రీను,చేరుపల్లి రాము,సింగపూరం నర్సి రెడ్డి, బొచ్చులా లింగయ్య, ఇడికూడా నరేందర్,దోమలపల్లి జంగయ్య, ఇరిగి శంకరయ్య,ఫకీర్ హమ్మద్,ఏకల ఆంజనేలు,యూత్ కాంగ్రెస్ నాయకులు ఖలీల్, కన్నీబోయిన నాగరాజు, తిరందాసు భాస్కర్,బుషిపాక వాసు, సమీర్, చరణ్, వరప్రసాద్, శశి, బుర్ర మధు, ఇరిగి నాగరాజు తదితరులు పాల్గొన్నారు..

## 10 వేల మంది పోలీసులు.. 3 వేల సీసీటీవీ కెమెరాలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** గణతంత్ర దినోత్సవం సందర్భంగా దేశ రాజధాని ఢిల్లీలో గట్టి నిఘాను ఏర్పాటు చేశారు. గణతంత్ర వేడుకలకు బహుళ అంచెల భద్రత ఏర్పాటు చేశారు. 10 వేల మంది పోలీసులతో పాటు ఈసారి ఆధునిక నిఘా సాధనాలను ఉపయోగిస్తున్నారు. ఏఐ ఆధారిత గాగుల్స్?తో పాటు వేలాది సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసినట్టు ఆదివారం అధికారులు తెలిపారు. వేడుకల్లో పాల్గొనే అతిథులతో పాటు వీక్షకుల భద్రతకు పటిష్ఠ భద్రతా చర్యలు చేపట్టామని అడిషనల్? పోలీస్? కమిషనర్? దేవేశ్? కుమార్? మహలా తెలిపారు. నగరంలో పలుచోట్ల పికెట్?లు, బ్యారికేడ్ల ఏర్పాటుతో పాటు ప్రామాణిక ఆపరేటింగ్? విధానాలు అమలు చేస్తున్నామన్నారు. 3 వేల సీసీటీవీ కెమెరాలను వీడియో అనలిటిక్స్?, ముఖ గుర్తింపు వ్యవస్థలతో అనుసంధానం చేశామన్నారు. 30కి పైగా కంట్రోల్?రూమ్?ల్లో 150 మందికి పైగా సిబ్బంది నిరంతరం నిఘా వేస్తారని చెప్పారు.

# ఉపాధి హామీ కూలీలకు కీలక అలర్ట్..!

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం వేతన చెల్లింపులపై కొత్త నిబంధనలు అమలు చేస్తోంది. ఇకపై ప్రైవేట్ బ్యాంకు / గ్రామీణ బ్యాంకు ఖాతాల్లో వేతనాలు జమ కావు. కేవలం జాతీయాకృత బ్యాంకులు, పోస్టాఫీసు ఖాతాల్లో మాత్రమే అమౌంట్ జమ అవుతుంది. గ్రామీణ బ్యాంకుల్లో అకౌంట్లు ఉన్న కూలీలు తప్పనిసరిగా కొత్త ఖాతాలు తెరవాలి.



## కామారెడ్డి నియోజకవర్గ పార్టీ ఆఫీసులో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు...

టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి నియోజకవర్గ పార్టీ ఆఫీస్ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి గారు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి గారు మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రజలందరికీ సమాన హక్కులు, స్వేచ్ఛలు కల్పించిందని తెలిపారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ, దేశాభివృద్ధికి ప్రతి పౌరుడు తన వంతు బాధ్యత నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికులు, యువత, పేదల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తోందని, కామారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో,తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ ప్రియా, తాజా మాజీ కౌన్సిలర్లు, పంపరి శ్రీనివాస్, జూలూరి సుధాకర్, శంకర్రావు, తాటి ప్రసాద్,సాయిబాబా, సలీం, చాట్ల వంశీ, చేవెళ్ల రాజు, రంగ రమేష్ గౌడ్, మామిళ్ళ రమేష్, గడ్డం మీది మహేష్, నర్సుల మహేష్, మున్ను, పాల్గొన్నారు.

# ఉత్తమ దోమకొండ ఎంపీడీవో గా ప్రవీణ్ కుమార్...

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండ మండల ఎంపీడీవో గా విధులు నిర్వహిస్తున్న ప్రవీణ్ కుమార్ కు ఉత్తమ అవార్డుకు సోమవారం ఎంపికైనారు. కామారెడ్డి జిల్లా అదనపు (రెవెన్యూ) కలెక్టర్ విక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డును అందుకున్నారు. దోమకొండ మండలంలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను అవార్డు వరించింది. దీనిపై మండల ప్రజలు ఆయనను అభినందించారు.



# అఖిల భారత్ మ్యారేజ్ బ్యూరోస్ వెల్ఫేర్ అసోసియేషన్ తెలంగాణ స్టేట్...!



**ప్రతినిధి కురుపాటి గణేష్ సూర్యాపేట జిల్లా జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ కార్యక్రమాన్ని వ్యవస్థాపక అధ్యక్షులు పెరిక అంజయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల కౌశల్య,గౌరవ కుక్కడ లక్ష్మయ్య మంజుల,అధ్యక్షులు రామ్ గౌడ్,జిల్లా అధ్యక్షులు కీసర అరవింద రెడ్డి,ఉపాధ్యక్షులు కొండ రవి,మరియు క్రమశిక్షణ కమిటీ చైర్మన్ లింగమంతుల గౌడ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది..ఇట్టి కార్యక్రమానికి నల్లగొండ జిల్లా అధ్యక్షురాలు నాగలక్ష్మి,వంగూరి నరసింహ,సెక్రటరీ నరేష్,పంది శీను,వసంత వీరమ్మ,బజారు బిక్షం,నరసింహ,అమ్మద్ అబ్దుల్ ఈ న్యూస్ గారు పాల్గొన్నారు..

## విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ -- 29 మంది పోలీస్ అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేత



**వికారాబాద్, జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన 29 మంది పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ సంయుక్తంగా ప్రశంసా పత్రాలు అందజేశారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణతో పాటు ప్రజాసేవలో విశేష కృషి చేసిన అధికారులను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈ గౌరవాన్ని అందుకున్న వారిలో ధారూర్ సర్కిల్ సి.ఐ. సిహెచ్. రఘురాములు, మోమిన్?పేట్ ఎస్.ఐ. ఎం. అరవింద్ ముఖ్యంగా నిలిచారు. డి.పి.ఓ. కార్యాలయం నుండి సీనియర్ అసిస్టెంట్లు మొహమ్మద్ అయూబ్, ఎం. సాయి ప్రసాద్?లకు వారి పరిపాలనా సేవలకు గుర్తింపుగా ప్రశంసలు లభించాయి. ఐటీ సెల్ నుండి ఎం. కేశవులు తన సాంకేతిక సేవలతో ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. అలాగే జిల్లా ప్రత్యేక విభాగాల నుండి జి. కృష్ణ (డి సి ఆర్ బి), ఎస్. ప్రమీల, కె. మీన (డి.ఎస్.బి), టి. రామకృష్ణ (క్లూస్ టీమ్), ఎం. పార్వతీశం (పి సి ఆర్), పి. చంద్రశేఖర్ (డిటిసి)లకు కూడా ఉత్తమ సేవలకుగాను ప్రశంసా పత్రాలు అందజేశారు. సామాజిక సేవలో భాగంగా భరోసా కేంద్రం సపోర్ట్ పర్సన్ జి. హెప్జిబా, టాస్క్ ఫోర్స్ హెడ్ కానిస్టేబుల్ వి. రమేష్ కూడా ఈ గౌరవ జాబితాలో చోటు దక్కించుకున్నారు. వివిధ పోలీస్ స్టేషన్లలో క్షేత్రస్థాయిలో విశేష సేవలందించిన కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుళ్లలో జమీల్ (చెంగోముల్), రమేష్ వర్మ (కొడంగల్), ఎస్. గోపాల్, ఎం.డి. జహంగీర్ పాషా (పరిగి), బలరామ్ (మోమిన్?పేట్), నర్సిములు (వికారాబాద్), నరేష్ (ధారూర్), జయవర్ధన్ (సి సి ఎస్), జె. సాయికృష్ణ యాదవ్ (తాండూర్), బి. అశోక్ కుమార్ (కరంకోట్), ఎం. శ్రీనివాస్ (యాలాల), కె. నాగేంద్ర (బషీరాబాద్)లకు జిల్లా అధికారులు పురస్కారాలు అందజేశారు. అదేవిధంగా డి.ఏ.ఆర్. హెడ్ క్వార్టర్స్?లో విధులు నిర్వహిస్తున్న ఆర్. వెంకటయ్య, శేఖర్ బి. జగ్గమ్మ, యు. సత్యనారాయణలు కూడా ఉత్తమ పనితీరుతో ప్రశంసలు పొందారు. ఈ కార్యక్రమం పోలీస్ సిబ్బందిలో మరింత ఉత్సాహాన్ని నింపిందని అధికారులు తెలిపారు.

### గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్



**వికారాబాద్. జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆదివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ స్నేహ మెహ్రా, ఐపీఎస్ జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీస్ అధికారుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం భారత రాజ్యాంగ నిర్మాతలకు నివాళులు అర్పించి, రాజ్యాంగ విలువల ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి సమాన హక్కులు, స్వేచ్ఛలను కల్పించిందని పేర్కొన్నారు. బాధ్యతాయుతమైన పౌరులుగా ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాలను నిబద్ధతతో, నిజాయితీతో నిర్వర్తించాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యాంగ ఆత్మ, ప్రజాస్వామ్య విలువలే భారతదేశాన్ని ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా నిలబెట్టాయని ఆమె స్పష్టం చేశారు. దేశ ఐక్యత, సమగ్రత, సార్వభౌమత్వాల పరిరక్షణ ప్రతి పౌరుడి సామూహిక బాధ్యత అని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్న జిల్లా ఎస్పీ, పోలీస్ అధికారులు క్రమశిక్షణ, అంకితభావం మరియు మానవీయ దృక్పథంతో విధులు నిర్వహించాలని సూచించారు. ప్రజల సమస్యలను సానుభూతితో విని పరిష్కరించే ప్రజా స్నేహపూర్వక పోలీసింగ్ ద్వారా ప్రజల విశ్వాసం మరింత బలపడుతుందని ఆమె తెలిపారు. నేర నివారణ, ట్రాఫిక్ నియంత్రణ, మహిళలు మరియు పిల్లల భద్రత, సైబర్ నేరాలపై అవగాహన వంటి అంశాల్లో పోలీసులు మరింత చురుకుగా పనిచేయాలని ఆమె సూచించారు. శాంతియుత, స్నేహపూర్వక సమాజ నిర్మాణానికి పోలీసులు మరియు ప్రజలు కలిసికట్టుగా పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు. వేడుకల ముగింపులో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ జిల్లా పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు మరియు జిల్లా ప్రజలందరికీ హృదయపూర్వక గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ఏఆర్ డీఎస్పీ వీరేష్, ఎస్?బీఐ వెంకటపతి రాజు, ఆర్?ఐలు తదితర అధికారులు పాల్గొన్నారు.

# విజేతలకు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తనవంతు సహకారంగా సాయం..!



**చండూరు మండలం జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా చండూరు మండలం కోటయగూడెం గ్రామ మైదానంలో జరుగుతున్న చండూరు వార్డు ప్రీమియర్ లీగ్ (సి.డబ్ల్యూ.పి.ఎల్)లో 8వ వార్డు జట్టు ఘనవిజయం సాధించింది. ఈ సందర్భంగా చండూరు మున్సిపల్ తాజా మాజీ చైర్ పర్సన్ తోకల చంద్రకళ-వెంకన్న క్రీడాకారులను అభినందించారు. క్రీడలను ప్రోత్సహించే ఉద్దేశంతో తన వంతు సహకారంగా రూ. 10,000 నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో గండూరి జనార్ధన్, గండూరి నగేష్,భీమనపల్లి ముత్యం,నక్కపోతు సురేష్,పిట్టల రాంబాబు,గండూరి లింగస్వామి,బొమ్మకంటి ఆంజనేయులు,ఎకాల లింగస్వామి,దొంతరగొని మహేష్, దొంతరగోని వెంకట్,పులకరం వెంకన్న, రాజు, సురేష్,అధిక సంఖ్యలో యువకులు తదితరులు పాల్గొన్నారు..

## ఎమ్మెల్యే కోవ లక్ష్మి గారి సమక్షంలో బీఆర్ఎస్ లోకి భారీ చేరికలు

**ఆసిఫాబాద్ జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** కొమురంభీం జిల్లా ?ఆసిఫాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీలోకి వలసల జోరు కొనసాగుతోంది. ఎమ్మెల్యే శ్రీమతి కోవ లక్ష్మి నాయకత్వంపై నమ్మకంతో, ఆమె చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై నేడు ఎం ఆర్ పి ఎస్ మరియు ఇతర పార్టీలకు చెందిన నాయకులు,మహిళా కార్యకర్తలు గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. ఆసిఫాబాద్ పట్టణంలోని ?1వ వార్డు కి చెందిన ఎం ఆర్ పి ఎస్ జిల్లా నాయకులు ఇప్ప నాగరాజు ఆధ్వర్యంలో సుమారు 100 మందికి పైగా కార్యకర్తలు పార్టీలో చేరారు. జన్కపూర్ మరియు ఎస్.సి కాలనీకి చెందిన ముఖ్య నాయకులు, కుల సంఘ పెద్దలు కాంగ్రెస్?ను వీడి బీఆర్ఎస్?లో చేరారు. వారికి ?ఎమ్మెల్యే స్వయంగా గులాబీ కండువాలు కప్పి వారిని సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ అలిబిన్ అహ్మద్, గుండి సర్పంచ్ జాబరి రవీందర్,బి ఆర్ ఎస్ నాయకురాలు మర్సకోల సరస్వతి,పొన్నాల నారాయణ, దూడల అశోక్, గంధం శ్రీను,నిస్సార్,భీమేష్,భీమయ్య రాజయ్య, సుధాకర్, అశోక్, పందిర్ల సాలమ్మ, చంద్రకళ, చిన్నక్క, మురళి, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.



## కాగజ్ నగర్ లో జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన మాజీ శాసనసభ్యులు కోనేరు కోనప్ప.



కాగజ్ నగర్ జనవరి 26 (అఖండ భూమి న్యూస్): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్?నగర్ పట్టణంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. పట్టణంలోని కోనేరు నిత్య అన్నదాన సత్రం వద్ద రిపబ్లిక్ డే సందర్భంగా జాతీయ జెండాను కోనేరు కోనప్ప గారు ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాసం శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ సిపి విద్యావతి రాజ్?కుమార్ హాజరై జాతీయ జెండాకు సెల్యూట్ చేశారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, రాజ్యాంగ విలువలను కాపాడుకోవాల్సిన అవసరాన్ని వారు ప్రస్తావించారు. మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప మాట్లాడుతూ, దేశ అభివృద్ధికి ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతగా సేవా భావంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అలాగే కోనేరు నిత్య అన్నదాన సత్రం ద్వారా నిరంతరం సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ నాయకులు, కార్యకర్తలు, వ్యాపారవర్గాల ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలకు మరింత శోభను చేకూర్చారు. జాతీయ గీతాలాపనతో పాటు దేశభక్తి నినాదాలతో పరిసరాలు మార్మోగాయి.

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు...!

**ప్రతినిధి కురుపాటి గణేష్ చండూరు పట్టణ జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా చండూరు పట్టణ కేంద్రంలో రాజీవ్ గాంధీ విగ్రహం దగ్గర వద్ద ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని,చండూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ-అధ్యక్షులు భీమనపల్లి శేఖర్ గౌడ్, జాతీయ జెండా ఆవిష్కరణలో పాల్గొనడం జరిగింది..ఇట్టి కార్యక్రమంలో జాతీయ జెండా ఆవిష్కరించిన చండూరు మాజీ సర్పంచ్ కోడి గిరి బాబు, ముఖ్య అతిథులు : చండూరు మాజీ సర్పంచ్ కలిమికొండా పరిజాత జనార్ధన్,చండూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ-అధ్యక్షులు పున్న ధర్మేందర్,సంకోజు బ్రహ్మం, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐతరాజు మల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు భూతరాజు వేణు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పన్నాల లింగయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోద వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ నాయకులు కారింగు రామ్మూర్తి,డీలర్ వెంకటేశం,మాస కృష్ణ,చనగాని కిరణ్,బొమ్మగోని కిరణ్ తదితరులు పాల్గొన్నారు..




# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అదనపు కలెక్టర్ విక్టర్..






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** 77 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. వైద్య ఆరోగ్య శాఖ, అగ్నిమాపక శాఖల శకటాలను తిలకించిన అనంతరం వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా తెలియజేశారు. వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి , వివిధ శాఖల లో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంస పత్రాలను అందజేశారు. అనంతరం శాఖల ప్రగతిపై ఏర్పాటుచేసిన స్టాళ్లను సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, అదనపు కలెక్టర్ మధుమోహన్, ఆర్డీవోలు పార్థ నరసింహా రెడ్డి, వీణ, ఆయా శాఖల జిల్లా అధికారులు , తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.

## జిల్లా వ్యాప్తంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు









**ఆలేరు జనవరి 26. (అఖండభూమి న్యూస్):** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, స్వచ్ఛంద సంఘాల, రాజకీయ పార్టీల కార్యాలయాలలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య జాతీయ జెండాను ఎగురవేశారు. కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ విప్ కార్యాలయంలో ఎమ్మెల్యే అయిలయ్య జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ఆలేరు పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం, కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, బిజెపి కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, స్వచ్ఛంద సంఘాల, రాజకీయ పార్టీల కార్యాలయాలలో ఏర్పాటుచేసిన జాతీయ పతాకాన్ని ఆయా నేతలు నింగికి ఎగురవేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పోలీసుల నుండి గౌరవ వందనాలు స్వీకరించారు. జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావిస్తూ, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నది తెలిపారు. వివిధ శాఖలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులను, స్వాతంత్ర సమరయోధులను ఈ సందర్భంగా ఆయన సన్మానించి, ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు పలువురిని విశేషంగా ఆకట్టుకున్నాయి.

Editor, Printed, Published and Owned by“MASAPOGU ESWARAIAH ,“H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2“Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559

అఖండ భూమి

మంగళవారం 27 - 01 - 2026

## గ్రామ పరిపాలన అధికారులు ప్రజల ఆశయాలకు అనుకూలంగా పనిచేయాలి

గ్రామ పరిపాలన సంఘం అధికారుల అసోసియేషన్ పిలుపు....



**భువనగిరి జనవరి 25. (అఖండభూమి న్యూస్):** గ్రామ పరిపాలన అధికారులు ప్రజల ఆశలకు అనుకూలంగా వ్యవహరించాలని తెలంగాణ గ్రామ పాలన అధికారుల అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి గుర్రాల బాలకృష్ణ పిలుపునిచ్చారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి మండల గ్రామ పాలన అధికారుల అసోసియేషన్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించేందుకు కృషిచేసి, ప్రజల మందనలను పొందాలని సూచించారు. అనంతరం జిల్లా ఉపాధ్యక్షులు బొట్ల రమేష్, కోశాధికారి భానోత్ సురేష్, జిల్లా మహిళా అధ్యక్షురాలు దుంప ఝాన్సీ, జిల్లా నాయకులు గోరుకంటి వెంకటేష్ తో కలిసి మండల కంపెనీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా ఓనెల యాదగిరి, ఉపాధ్యక్షుడిగా ఈ యాట శ్యామలత, ప్రధాన కార్యదర్శిగా గోపాల దశరథ, మహిళా అధ్యక్షురాలుగా ఈరపాక సరస్వతి, కోశాధికారిగా ఏ మల్లేష్, కార్యవర్గ సభ్యులుగా బొమ్మల శ్రీనివాస్, మన్నె ప్రకాష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలన అధికారులు, తదితరులు పాల్గొన్నారు...

## శ్రీ అక్షర గ్రామర్ స్కూల్లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**మహమ్మదాబాద్. జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** దేశాయిపల్లి 'ఎక్స్' రోడ్, లో గల శల అక్షర గ్రామర్ స్కూల్ ప్రాంగణంలో 26 జనవరి 2026న భారత గణతంత్ర దినోత్సవం (77వ రిపబ్లిక్ డే) వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిటైర్డ్ జీహెచ్ఎం నరసింహారెడ్డి ఈ వేడుకల్లో దేశాయిపల్లి సర్పంచ్ మన్నెమ్మ భీమయ్య , మాజీ సర్పంచ్ రఘు యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అలాగే పాఠశాల చైర్మన్ మోహన్?రెడ్డి ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ కె. ప్రహ్లాద్?రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఉపాధ్యాయులు రాజు, సువర్ణ, రాధ, ప్రవళిక, కృష్ణమ్మ, మనీషా, సజీదా, అష్మిత, కవిత, నాగలక్ష్మి ఈ సందర్భంగా విద్యార్థులు దేశభక్తి గీతాలు, ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో కార్యక్రమానికి శోభను చేకూర్చారు. భారత రాజ్యాంగ ప్రాముఖ్యత, స్వేచ్ఛా సమరయోధుల త్యాగాలు, బాధ్యతాయుతమైన పౌరులుగా మెలగాల్సిన అవసరంపై అతిథులు సందేశాలు ఇచ్చారు. రిపబ్లిక్ డే సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విద్యార్థులు, ఉపాధ్యాయులను పాఠశాల యాజమాన్యం అభినందించింది.

## ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

ఏవిఆర్ గ్లోబల్ స్కూల్ లో చిన్నారుల నృత్య ప్రదర్శనకు ఉపన్యాసాలకు ఆకర్షితులవుతున్న ప్రేక్షకులు

భారత రాజ్యాంగమును ప్రతి ఒక్కరూ స్ఫూర్తిదాయకంతో మెలగాలి



**గండీడ్. జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రంలో ఏవిఆర్ గ్లోబల్ స్కూల్లో చిన్నారుల ఉపన్యాసాలకు నృత్య ప్రదర్శనకు ఆకర్షితులవుతున్న ప్రేక్షకులు విద్యార్థుల తల్లిదండ్రులు అనంతరం పలువురు మాట్లాడుతూ భారత రాజ్యాంగంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని భారత రాజ్యాంగం మనకు కల్పించినటువంటి హక్కులు స్వేచ్ఛ మానత్వం న్యాయం లాంటి అంశాలు మనకు కల్పించారని అన్నారు.కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఆంజనేయులు గౌడ్ పాఠశాల యజమాన్యం ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు...!



**ప్రతినిధి కురుపాటి గణేష్ చండూరు మండలం జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గ పరిధిలోని చండూరు పట్టణం లో జమే - మసీద్ చండూరు నందు గణతంత్ర దినోత్సవ సందర్భంగా మొలిసాబ్ సర్ఫరాజ్ చేతులమీదగా జండా ఆవిష్కరణ చేయడం జరిగింది..ఇట్టి కార్యక్రమం లో ముఖ్య అతిధులు : చండూరు మాజీ సర్పంచ్ కోడి గిరి బాబు, చండూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ-అధ్యక్షులు పున్న ధర్మేందర్,మత పెద్దలు ఉమర్, మహమ్మద్ అలీ జిన్నా, మహమూద్ సార్, ఎజస్, జావీద్, మైనార్టీ యువత ,సీనియర్లు, తదితరులు పాల్గొన్నారు..

## ప్రసాదుకు భారత్ సేవారత్న నేషనల్ అవార్డు




**ఆలేరు జనవరి 25. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని మంతపురి గ్రామానికి చెందిన బండారి ప్రసాద్ ముదిరాజ్ తన పోలీసు ఉద్యోగం చేస్తూనే, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి చెందిన నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు, యువకులకు కేంద్ర, రాష్ట్ర పోలీసు బలగాలలో ఉద్యోగాలు పొందెందుకు వాట్సాప్ సామాజిక మాధ్యమం ద్వారా ఉచితంగా శిక్షణ ఇస్తూ, వారికి అవసరమైన పుస్తకాలు, సామాగ్రిలను అందజేస్తూ, ఉద్యోగులుగా తీర్చిదిద్దుతున్న సేవలను గుర్తించిన ఇంటర్నేషనల్ మనం ఫౌండేషన్ ప్రసాద్ ముదిరాజు చేస్తున్న నిస్వార్థ సేవకు గుర్తింపుగా భారత సేవారత్న నేషనల్ అవార్డును ప్రకటించింది. ఈ సందర్భంగా ప్రసాద్కి ముదిరాజ్ మాట్లాడుతూ భరత్ సేవారత్న నేషనల్ అవార్డును ప్రకటించడం సంతోషకరమని అన్నారు. ఈ అవార్డు ద్వారా తనకు మరింత సామాజిక చేసే అవకాశం లభించిందని చెప్పారు. ప్రసాద్ ముదిరాజ్ కు భారత్ సేవారత్న నేషనల్ అవార్డు ప్రకటించడం పట్ల ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, మాజీ ఎమ్మెల్యేలు బూడిద బిక్షమయ్యగౌడ్, డాక్టర్ కుడుదుల నగేష్, గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసారపు యాదగిరి గౌడ్, ఆలేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండ్రాజు వెంకటేశ్వరరాజు,, రాజపేట మండల అధ్యక్షులు నమిలే మహేందర్ గౌడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండపల్లి మహేష్, జిల్లా కార్యదర్శి ముత్తుకూరు సురేష్ గౌడ్ ఊట్కూరి సురేష్ గౌడ్, తదితరులు హర్షం వ్యక్తం చేశారు....

## ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





**బూర్గంపహాడ్, జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి జిల్లా బూర్గంపహాడ్ మండలం టేకులచెరువు గ్రామపంచాయతీలో జాతీయ పండుగ గణతంత్ర దినోత్సవ వేడుకలు,జెండా ఆవిష్కరణ గ్రామపంచాయతీ కార్యాలయాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బోళ్ల సైదమ్మ,పంచాయతీ కార్యదర్శి సరోజ జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ జెండాకు గౌరవం వందనం తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... భారత రాజ్యాంగ ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి పౌరుడు రాజ్యాంగ విలువలను కాపాడుతూ దేశాభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో గ్రామపంచాయతీల పాత్ర కీలకమని పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా గ్రామపంచాయతీ ఆవరణంలో మొక్కలను నాటడం జరిగింది. అనంతరం గ్రామ సభ ఏర్పాటు చేసి గ్రామపంచాయతీలో ఉన్న సమస్యలపై పాలకవర్గం చర్చించి కొత్త రోడ్లు నిర్మాణం,మంచి సరఫరా,నూతన డ్రైనేజీల ఏర్పాటు వంటి మౌలిక సదుపాయాల కల్పనపై తీర్మానాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఇస్లావత్ రవి,వార్డు సభ్యులు బోళ్ల శ్రీశైలం తేజావత్ కుప్రియ, లావుడ్యా వీరన్న, కాకా రాఘవమ్మ జక్కుల సునీత,గ్రామ పెద్దలు, మహిళా సంఘాల సభ్యులు,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను విరమించుకోవాలి

12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం కోసం సహకరించాలి..

ఐఎఫ్టియు ఆధ్వర్యంలో ద్విచక్ర వాహన ర్యాలీ....



**ఆలేరు జనవరి 26. (అఖండభూమి న్యూస్):** కేంద్రంలోని బిజెపి సంకీర్ణ ప్రభుత్వానికి సారథ్యం వహిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం పార్లమెంటులో ఏకపక్షంగా ఆమోదించుకున్న ప్రజా వ్యతిరేక బిల్లులను తక్షణమే ఉపసంహరించుకోవాలని పి.ఎఫ్.టి.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు రాచకొండ జనార్ధన్, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు కళ్లెపు అడివయ్యలు డిమాండ్ చేశారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని మంతపురి చౌరస్తా నుండి రైల్వే గేట్, రైల్వే స్టేషన్ మీదుగా బస్టాండ్, పెద్దబాబు వరకు ద్విచక్ర వాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా వంచనకు పాల్పడుతున్న నరేంద్ర మోడీ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. బిజెపి, నరేంద్ర మోడీ ప్రభుత్వం ముందుకు తెచ్చి అమలుకు కోరుకుంటున్నా నాలుగు లేబర్ కోడ్లు, విత్తన, విద్యుత్ సవరణ, వి బి జి రామ్ జి, కార్మిక, రైతు, గ్రామీణ పేదలు, కష్టజీవులకు తీవ్ర ఇబ్బందులు కలిగించేందుకు అవకాశాలు ఉన్నా బిల్లులను తక్షణమే రద్దుచేసి, గత చట్టాలను యధావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి అధికారంలోకి వచ్చిన 12 సంవత్సరాల కాలంలో గొప్ప ప్రజా అనుకూల బిల్లులను, చట్టాలను రూపొందించకపోగా ప్రజలు వివిధ రూపాలలో పెద్ద ఎత్తున పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేయడం, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయడమే గొప్ప విజయం గా నరేంద్ర మోడీ ప్రభుత్వం భావిస్తుందని ఆరోపించారు. తమకు అనువైన భూములలో ఏ విత్తనాలు వేయాలో ఎంత దిగుబడి వస్తుందని ఆలోచించుకొని ఆ విత్తనాలను ఎంపిక చేసుకునే హక్కును నేడు నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం హరించి వేస్తుందని అన్నారు. విత్తనాలపై హక్కు కార్పొరేట్ కంపెనీలకు అప్పచెప్పుతూ, కార్పొరేట్ కంపెనీలు ఇచ్చే సచ్చు, పుచ్చు విత్తనాలనే రైతులు వాడాలని విత్తన సవరణ చట్టంలో రూపొందించారని తెలిపారు. ఆ కంపెనీ ఇచ్చిన రేటుకే తిరిగి పంటలను అమ్ముకునే దుస్థితికి రైతులను దుర్మార్గమైన చర్యంగా అభివర్ణించారు. మార్కెట్లో రైతులు అమ్మబోతే అడివి, కొనబోతే కొరివి అనే పరిస్థితిని రైతాంగం ఎదుర్కొంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల పట్ల దుర్మార్గంగా వ్యవహరిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వ విధానాలను ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. ఇప్పటివరకు ఉన్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ గ్రామీణ చట్టం పేరు మార్చడమే కాకుండా, గ్రామీణ పేదలను, కష్టజీవుల ఉపాధి దెబ్బ కొట్టడానికి బిజెపి ప్రభుత్వం విబి జి రాంజీ చట్టాన్ని తీసుకువస్తుందని ఆరోపించారు. బిజెపి ప్రభుత్వం నిర్ణయం వలన లక్షల మంది ఉపాధి కూలీలను ఆకలికి గురి చేయడం, వలసలకు దగ్గర చేయడం, ఆత్మహత్యలకు దూసి గొల్పడమేనని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు. 44 కార్మిక చట్టాలలో 29 చట్టాలను రద్దుచేసి, నాలుగు లేబర్ కోడ్లుగా తేవడం ద్వారా కార్మిక వర్గ ప్రయోజనాలకు తీవ్ర విఘాతం కలుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బిజెపి సంకీర్ణ ప్రభుత్వానికి సారథ్యం వహిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న సబ్బండ వర్గ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మిక సంఘాలు ఫిబ్రవరి 12న ఇచ్చిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక, ఉద్యోగ, పండవర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు ఇక్కిరి సహదేవ్, ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం నాగరాజు, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు చీరబోయిన కొమురయ్య, గడ్డం మంకయ్య, మాలోత్ మోతిలాల్, ఇక్కిరి శ్రీనివాస్, కొమ్మిడి గోపాల్ రెడ్డి, ఎలగందుల సిద్దులు, నమిలే స్వామి, వంగాల నరసింహారెడ్డి, ఇరుగదిండ్ల వెంకటేష్, గోవిందు పరమేష్, తదితరులు పాల్గొన్నారు....

# శ్రీ సరస్వతి విద్యానికేతన్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**చర్ల, జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** జనవరి 26 గణతంత్ర దినోత్సవం సందర్భంగా శ్రీ సరస్వతీ విద్యానికేతన్ లో ఘనంగా గణతంత్ర వేడుకలు...చిన్నారులు స్వాతంత్ర సమర యోధుల వేషధారణలతో నినాదాలు చేస్తూ అందరినీ అలరించారు.స్టూడెంట్ ఆఫ్ ద ఇయర్ గా కె టోనీ తేగడ ఎంపిక అయినట్లు ప్రతీ సంవత్సరం మాదిరి సంవత్సర ఉత్తమ విద్యార్థి టోనీ తల్లితండ్రుల రమాదేవి,నానమ్మ సత్తెమ్మల చేతుల మీదుగా జాతీయ జెండా ఆవిష్కరణ జరిగింది.రాజ్యాంగ రూపకర్త డా బి ఆర్ అంబేద్కర్ గూర్చి విద్యార్థులకు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమం మొత్తం అరుణ ఆధ్వర్యంలో చాలా చక్కగా ఆనందంగా నిర్వహించారు.ఉపాధ్యాయులనదరిని అభినందనలు అని అలానే మాకు అండదండగా ఉన్న మా విద్యార్థుల తల్లిదండ్రులకి కృతజ్ఞతలు అని తెలియచేశారు శ్రీ సరస్వతి విద్యానికేతన్ డైరెక్టర్ లిఖిత.ఈ సందర్భంగా సంవత్సర ఉత్తమ విద్యార్థి టోనీ అమ్మ రమాదేవి నానమ్మ సత్తెమ్మలు మాట్లాడుతూ...మా టోనీ ఉత్తమ విద్యార్థిగా ఎపింక అవ్వడం మాకు గర్వకారణం అని మాకు జాతీయ పతాక ఆవిష్కరణ చేయమని స్కూలు యాజమాన్యం ఆహ్వానించడం చాలా ఆనందం గా ఉంది అని,ఈ అవకాశం ఇచ్చిన శ్రీ సరస్వతి విద్యానికేతన్ వారికి,ఈ రకంగా ఉత్తమ విద్యార్థిగా మా బిడ్డని తీర్చిదిద్దిన ఉపాధ్యాయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి వెంకటలక్ష్మి గారు విద్యార్థులనీ ఉద్దేశించి అందరూ చాలా బాగా ప్రదర్శించారు అని, ఈ అమరయోధులే అసలైన హీరోలు అని వారిని విద్యార్థులు అందరూ ఆదర్శంగా తీసుకోవాలి అని, వారి గుణగణాలు ఆచరణీయం అని, అలానే విద్యార్థులనీ ఈ రకంగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులను, పాఠశాలనీ అభినందించారు. అరుణ మాట్లాడుతూ... దేశనాయకులు,రాజ్యాంగం గూర్చి వివరించి అన్ని పాఠశాలల మాదిరి గా కాక మా శ్రీ సరస్వతి విద్యానికేతన్ లో పిల్లల వైపు నుండే ఆలోచించి వారికి అవసరం ఐన ప్రతి అంశంలో అవగాహన కల్పిస్తూ వారిని మరింత సమర్థవంతంగా ఉత్తమ విద్యార్థిలు గా తీర్చిదిద్దడం మా విద్యాసంస్థ యొక్క ప్రత్యేకత అని వివరించారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు రాజేశ్వరి అరుణ చంద్రకళ పూజ శ్రావణి అమీనా సాంబశివరావు, తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు...!

**ప్రతినిధి కురుపాటి గణేష్ నల్గొండ జిల్లా... జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** 77వ గణతంత్ర వేడుకల సందర్భంగా నల్గొండ పట్టణంలోని శివాజీ నగర్ టిటిడి కళ్యాణ మండపం వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నల్గొండ డిసిసి ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిసిసి జిల్లా అధ్యక్షులు పున్న కైలాష్ నేత హాజరై జాతీయ జెండాను ఎగరవేసి వందన సమర్పణ చేశారు.?.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రజలు తమను తాము పాలించుకొని ప్రజాస్వామ్య వ్యవస్థని బలోపేతం చేయడానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగం రచించారని ఆయన కొనియాడారు. నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, మన్మోహన్ సింగ్, సోనియా గాంధీ దేశంలోని పేదలకు బడుగు బలహీన వర్గాలకు ఆదివాసులకు దళిత మైనారిటీల అభివృద్ధికి చట్టాలు చేసి వారిని బలోపేతానికి కృషి చేశారని ఆయన కొనియాడారు. నేడు కేంద్రంలోని బీజేపీ మోడీ సర్కార్ పేదల సొమ్మును అంబానీ అథానిలకు దోచి పెడుతుందని అనరు .నెహ్రూ ఇందిరా మన్మోహన్ సింగ్ ప్రధానుల కాలంలో చేసిన అనేక పథకాల రద్దు వెనుక బీజేపీ కుట్ర దాగి ఉందని అన్నారు.25 కోట్ల మంది కి ఉపయోగపడే ఎం.ఎన్. ఆర్. ఈ. జి. ఏ పథకానికి బీజేపీ తోట్లు పొడిచిందని బీసీ,ఎస్సీ,ఎస్టీ మైనారిటీల పైన రాజ్యాంగపరమైన హక్కులను హరించి భారత రాజ్యాంగానికి పేన్నుమోప్పు వాటిల్లే విధానాలను అవలంబిస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు..2029 లో రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి కావడం తధ్యం అని ,2029 లో రాష్ట్రంలో మరోమారు రేవంత్ రెడ్డి ముఖ్య మంత్రి అవుతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు..ఈ కార్యక్రమంలో జిల్లా ఓబిసి సెల్ చైర్మన్ జిలపల్లి పరమేష్,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్లగొండ జిల్లా చైర్మన్ బోడ స్వామి,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్గొండ జిల్లా వైస్ చైర్మన్ కురుపాటి గణేష్,బిసి సంక్షేమ సంఘం దుడుకు లక్ష్మీనారాయణ, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి గండూరి నరసింహ,సీనియర్ జిల్లా నాయకులు మహమ్మద్ ముంతాజ్ అలీ, కర్నాటి యాదగిరి, గౌతమ్ ,శివ, నాగార్జున గౌడ్, రవీందర్ రెడ్డి,



వేముల గోపీనాథ్, బోడ అరుణ్,లోడంగి మహేష్,శరత్,వినీత్,పగిళ్ల శివ,కౌశిక్, జశ్వంత్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు...!

విద్యార్థులకు బహుమతులు అందజేసిన

బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆనాగంటి కృష్ణ



**మునుగోడు మండలం జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** మునుగోడు మండల పరిధిలోని పలివెల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆటల పోటీలో గెలుపొందిన విద్యార్థులకు అందజేసిన బిసి సంఘం రాష్ట్ర కార్యదర్శి బహుమతులు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపశిల్పి ప్రపంచ విజ్ఞాన మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం రాసి దానిని దేశ ప్రజలకు అంకితం చేశారని వారన్నారు అదేవిధంగా 1949 నవంబర్ 26న ఆమోదించి 1950 జనవరి 26 నుంచి రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని అన్నారు భారత ప్రజాస్వామ్య సార్వ సాత్రక గణతంత్ర దేశంగా ఆవిర్భవించింది ప్రతి ఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రజాస్వామ్య పరిరక్షణ దేంగా నడుచుకోవాలని వారు అన్నారు అదేవిధంగా మన భారతదేశం సార్వ సాత్రక సార్వభౌమ ప్రజాస్వాముక లౌకిక గణతంత్ర రాజ్యాంగ అవతరించిన ఈ చారిత్రక సందర్భంగా ప్రతి పౌరుడు కి స్వేచ్ఛ స్వతంత్రం ప్రాథమిక హక్కులు కల్పిస్తూ సమా సమాజాన్ని సృష్టించిన రాజ్యాంగ నిర్మాతల ఆశయ సాధనకై కృషి చేయాలని వారు అన్నారు..

## జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న క్యామ



**ఆలేరు జనవరి 25. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం కార్యాలయంలో వారం నాడు 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన జాతీయ జెండా ఆవిష్కరణలో కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ భువనగిరి నియోజకవర్గ ఇంచార్జి క్యామ మల్లేష్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ,యేగ్గే మల్లేష్,కురుమ సంఘం నాయకులు ,హాస్టల్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.....

## మాదిగల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు.



**భద్రాచలం, జనవరి 26 (అఖండ భూమి న్యూస్):** భద్రాచలం పట్టణంలో మాదిగల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సంఘం కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... స్వతంత్ర భారతదేశానికి పరిపాలనపరంగా ఒక రాజ్యాంగం ఉండాలని బాబు రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన రాజ్యాంగ పరిషత్ ను ఏర్పాటు చేసి అందులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అధ్యక్షతన భారత రాజ్యాంగ రచన సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. భారత రాజ్యాంగ రచన సంఘం అధ్యక్షుడిగా ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తాను నిద్రపోకుండా రెండు సంవత్సరాల 11 నెలల 28 రోజులు కష్టపడి స్వతంత్ర భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించడం జరిగింది.ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం,దృఢమైన రాజ్యాంగంగా భారత రాజ్యాంగం పేరు గడించడం జరిగింది అని అన్నారు.అటువంటి రాజ్యాంగం 1950 జనవరి 26వ తేదీన స్వతంత్ర భారతదేశంలో అమలు చేసిన రోజునే గణతంత్ర రాజ్యముగా భారతదేశం ఏర్పడింది.అసలైన స్వతంత్ర భారతదేశంగా ఈరోజు నుంచి పరిగణించడం జరుగుతుంది అని అన్నారు.ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగమైన భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్క భారత పౌరుడు గౌరవించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమం అనంతరం జరిగిన సమావేశంలో భద్రాచలం మాదిగల జాయింట్ యాక్షన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఈటె రాజేశ్వరరావు,భీమపాక పెదరాజు, అరికెళ్ల తిరుపతిరావు,ముద్దా పిచ్చయ్య,కోట కిషోర్ మహారాజ్, బాసిపోగు శ్రీనువాసు,పొడుతూరి ప్రేమ్ సాయి,గురజాల వెంకటేశ్వర్లు, జుంజ్జునూరి నాగరాజు,ఏర్పుల వెంకన్న,రాసమల్ల రాము,తోకల దుర్గాప్రసాద్,నడిపింటి నరేష్,కనుకు శ్రీను,బొక్క రాంబాబు,గుండె సుహాసిని, ములకలపల్లి మదారి,పొట్ట పింజర ప్రకాష్,పింగిలి నాగరాజు,విసంపల్లి ముత్యం తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





**బెల్లంపల్లి జనవరి 26(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని,కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో,పాఠశాలలో,తాపీ సంఘ భవనంలో 77వ గణతంత్ర దినోత్సవ జాతీయ జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి మాట్లాడుతూ...బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలందరికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసీ అలాగే నాకు మీరు ఇచ్చిన ఆశీర్వాదంతో బెల్లంపల్లిని మరింత అభివృద్ధి బాటలోకి తీసుకు వస్తానని, గత మూడు రోజుల నుండి బెల్లంపల్లిలో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల భవనాన్ని అలాగే రోడ్డు వెడల్పుకు,వీధులలో నాళాలు రోడ్ల కోసం ప్రారంభోత్సవాలు చేయడం జరిగిందన్నారు.అలాగే భారత రాజ్యాంగాన్ని నిర్మించిన బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు ఆర్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు...

# రైతే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక -- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్, జనవరి 26 (అఖండ భూమి న్యూస్)**: రైతే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని ధర్మాపూర్ గ్రామంలో సబ్సిడీపై రైతులకు వ్యవసాయ పనిముట్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై అర్హులైన రైతులకు వ్యవసాయ పనిముట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వ పాలనలో రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రైతు బాగుంటేనే గ్రామం బాగుంటుందని, గ్రామం అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యమవుతుందన్న విశ్వాసంతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రైతులకు మద్దతు ధర కల్పించడం, పెట్టుబడి భారం తగ్గించడం, సాగు వ్యయం తగ్గించేలా సబ్సిడీ పథకాలు అమలు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రత్యేకత అని పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఏకకాలంలో రూ. రెండు లక్షల వరకు రైతు రుణమాఫీ చేయడం చరిత్రలో కాంగ్రెస్ పార్టీ మాత్రమే సాధించగలిగిందని స్పష్టం చేశారు. రైతులంటే కాంగ్రెస్ పార్టీకి





అపారమైన ప్రేమ, గౌరవం ఉందని, రైతుల కష్టాలను అర్థం చేసుకుని వారి పక్షాన నిలబడే పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని ఎమ్మెల్యే తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలు, పెరుగుతున్న సాగు ఖర్చుల మధ్య రైతులను ఒంటరిగా వదిలిపెట్టకుండా అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ప్రజా ప్రభుత్వంలో రైతు సంక్షేమ పథకాలు గ్రామ స్థాయి వరకు పారదర్శకంగా అమలవుతున్నాయని, అర్హులైన ప్రతి రైతుకు ప్రభుత్వ ఫలాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. రైతుల అభివృద్ధి ద్వారానే రాష్ట్ర సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందన్న దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజు గౌడ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, సుధాకర్ రెడ్డి, ధర్మాపూర్ నరసింహారెడ్డి, బి. శ్రీనివాస్ రెడ్డి, మేఘారెడ్డి, రంగయ్య, పోతన్ పల్లి మోహన్ రెడ్డి, యాదిరెడ్డి, ఎంపిడిఓ కరుణశ్రీ, రైతులు, వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ణతంత్ర దినోత్సవ స్ఫూర్తితో హక్కుల కోసం ఉద్యమించాలి



కార్మిక వర్గానికి పిలుపునిచ్చిన సిపిఎం జిల్లా నాయకుడు గోపి...

**జనగామ జనవరి 26. (అఖండభూమి న్యూస్)**: 77వ గణతంత్ర దినోత్సవ స్ఫూర్తితో ట్రాన్స్పోర్ట్ ఓనర్లు, డ్రైవర్లు, అసంఘటితరంగా కార్మికులు తమ హక్కుల కోసం పోరాడి, పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను కాపాడుకునేందుకు కార్మిక వర్గం ముందుకు రావాలని సిపిఎం జిల్లా నాయకులు బూడిద గోపి పిలుపునిచ్చారు. సోమవారం నాడు 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జనగామ బస్టాండ్ సమీపంలోని పెట్రోల్ పంపు వద్ద ప్రైవేట్ క్రూజర్లు, మినీ ట్రాన్స్పోర్ట్ ఓనర్స్, డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని యూనియన్ అధ్యక్షులు రాజేష్ ఆవిష్కరించగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం అందించేందుకు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవితాంతం త్యాగం చేసి రచించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు. బ్రిటిష్ వలసు పాలన నుండి భారత జాతీయ విముక్తి కోసం పెద్ద ఎత్తున జరిగిన జాతీయ ఉద్యమంలో కుల మతాలకు అతీతంగా పోరాడిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. జాతీయ ఉద్యమ అనంతరం భారతదేశ పరిపాలన విధాన రూపకల్పన కోసం అంబేద్కర్ జీవితాన్ని ధారపోసి, దేశంలోని ఎస్సీ, ఎస్టి, బిసి, మైనార్టీ, మహిళ, అణచివేతకు గురవుతున్న అనగారిన వర్గాలకు రిజర్వేషన్లు ఉండాలని, ఉపాధి కల్పన సమపాలలో జరగాలంటే ప్రభుత్వ రంగం బలోపేతం అయ్యేవిధంగా చర్యలు చేపట్టాలని ఆశించి, భారత రాజ్యాంగ రూపకల్పన చేశారని వివరించారు. ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పాలకులు అవలంబిస్తున్న ప్రైవేటు హక్కుల విధానాలవలనకంగా ప్రభుత్వ రంగం దెబ్బతిని, దేశంలో నిరుద్యోగం విపరీతంగా పెరిగిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు లేక, ఉద్యోగాలు రాక, చదువుకున్న నిరుద్యోగ యువత ఆటో కార్మికులుగా, డ్రైవర్లుగా, ఉపాధి కోసం ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ లో పనిచేస్తున్నారని అన్నారు. వీరిని ఆదుకోవడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన ట్రాన్స్పోర్ట్ చట్టం వల్ల కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అమరుల త్యాగాలను గణతంత్ర వేడుకలను జరుపుకొని, కార్మిక వర్గ హక్కుల సాధన కోసం పోరాటాలు తప్ప మరో మార్గం లేదని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవ అధ్యక్షులు తిరుపతి కృష్ణ, ప్రముఖ వ్యాపారి బొడ్డు రవీందర్, ఉపాధ్యక్షులు ఎండి పాషా, నాయకులు చర్ల అంజయ్య, గొరిగే మల్లేష్, కొత్తపెల్లి వెంకటేష్, ప్రసాద్, గొరిగే ఉపేందర్, నకిర్త సిద్దులు, తదితరులు పాల్గొన్నారు.

## 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయం ఉ ఎస్పీ క్యాంప్ ఆఫీస్?లో జెండా ఆవిష్కరణ



**మహబూబ్ నగర్. జనవరి 26. (అఖండ భూమి న్యూస్ )** :మహబూబ్?నగర్ జిల్లా పోలీస్ కార్యాలయం నందు మరియు జిల్లా ఎస్పీ క్యాంప్ ఆఫీస్ నందు 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి. జానకి ఐపీఎస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీస్ సిబ్బందికి మరియు ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ఎస్పీ డి. జానకి ఐపీఎస్ మాట్లాడుతూ,రాజ్యాంగం మనకు అందించిన హక్కులతో పాటు విధులు, బాధ్యతలను గుర్తించాల్సిన అవసరం ఉందని, పోలీస్ సిబ్బంది అందరూ కూడా భారత రాజ్యాంగంలో పొందుపరిచిన నిబద్ధత, విలువలు, క్రమశిక్షణతో విధులు నిర్వహించి ప్రజల విశ్వాసాన్ని మరింత బలపరచాలని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, గణతంత్ర విలువలను కాపాడుకుంటూ సమాజాభివృద్ధికి కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్.బి రత్నం, డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు, అధికారులు మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం జాతీయ గీతంతో ముగిసింది.

## త్రివర్ణ పతాకం ఎగరవేసిన షబ్బీర్ అలీ...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 26 (అఖండ భూమి న్యూస్);** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ అలీ షబ్బీర్ తన కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా త్రివర్ణ పతాకంను సోమవారం ఎగరవేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా తన కార్యాలయంలో త్రివర్ణ పతాకం ను ఎగరవేసిన జనగణమన జాతీయ గీతాన్ని వినిపించారు. అనంతరం ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భారతదేశంలో పుట్టిన దేశభక్తిని ప్రతి ఒక్కరు చాటాలని పిలుపునిచ్చారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా రాజ్యాంగ నిర్మాతలను తలుచుకున్నారు. వారు చేసే సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇలియాస్ తో పాటు కార్యకర్తలు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## నా సింగరేణి క్వార్టర్ స్థలం నాది నాకు ఇప్పించి న్యాయం చేయండి



**బెల్లంపల్లి జనవరి 26(అఖండ భూమి న్యూస్)**:మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని బూడిద గడ్డ బస్తీలో గత 20 సంవత్సరాలుగా,నివాసం ఉంటున్న క్వార్టర్లు,కూల్చివేసి,ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్న దొంగరు లక్ష్మీపై చర్యలు తీసుకొని,నిర్మిస్తున్న ఇంటి నిర్మాణాన్ని సంబంధిత అధికారులు ఆపాలని, బొడ్డేల శంకర్ డిమాండ్ చేశారు. సోమవారం బెల్లంపల్లి టేకుల బస్తి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..బూడిదగడ్డ బస్తీలోని క్వార్టర్ నంబర్ 290లో దొంగరు లక్ష్మి భర్త పదవి విరమణ చేసి, క్వార్టర్ ఖాళీ చేసి గోదావరిఖని వెళ్లి పోయి నివసిస్తున్నారని,అనంతరం నేనే వారి పేరుపై క్వార్టర్లు చేయించి,మా అన్నతో సహా గత 25 సంవత్సరాలుగా నివాసం ఉంటున్నామని,మా అన్న మరణించిన అనంతరం నేను ఒక్కడినే ఆ క్వార్టర్ లో ఉంటున్నానని,ఆరైజ పెళ్ళి క్రితం సింగరేణికి అప్పజెప్పి గోదావరిఖని లో నివాసముంటున్న దొంగరు లక్ష్మి అనే మహిళ,ఆమె ఇల్లు ఆమెకు ఉండగా,నా ఇంటిపై ఆశతో అక్రమంగా బెదిరింపులకు పాల్పడుతూ,పోలీసులకు ఫిర్యాదు చేస్తూ,నిర్లక్ష్యంగా నా ఇంటిని పోలీసుల సహకారంతో జేసీబీతో కూల్చివేసి,ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తుందని వాపోయారు.నాకు వెనకా ముందు ఎవ్వరూ లేకపోవడంతో,నన్ను వేధింపులకు గురి చేస్తూ,నన్ను పోలీస్ స్టేషన్ కు పిలిపిస్తూ ఆందోళనకు గురి చేస్తున్నారని,ఈ విషయమై జిల్లా కలెక్టర్ కు ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేయగా కలెక్టర్ ఆదేశాల మేరకు గొడవలు సద్దుమణిగే వరకు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాన్ని ఆపివేయాలని ఆదేశించినకూడా స్థానిక మున్సిపల్ అధికారులు లక్ష్మి కి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. సంబంధిత అధికారులు తమకు క్వార్టర్ స్థలాన్ని ఇప్పించి,న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.తమకు న్యాయం చేయకుంటే అదే స్థలంలో ఆత్మహత్య చేసుకుంటానని,నా చావుకు పూర్తి బాధ్యత అధికారులే వహించాల్సి ఉంటుందనిఆయన హెచ్చరించారు...

## లిల్లీపుట్ పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు

-ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎస్సై రజినీకాంత్, సీఐ రాజశేఖర్, ఎల్ కె డాక్టర్ అశోక్..





**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జనవరి 26 (అఖండ భూమి న్యూస్)**: ఆర్మూర్, పట్టణం యోగేశ్వర కాలనీలోని లిల్లీపుట్ పాఠశాలలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు కోలాటం, మార్చ్ ఫాస్ట్, డబుల్ ఫ్లాగ్ డాన్స్, యోగ్ చాప్ తో అంబేద్కర్ వేషధారణ మీదుగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సబ్ ఇన్స్పెక్టర్ రజినీకాంత్, చార్టెడ్ అకౌంటెంట్ రాజశేఖర్, ఎల్ కె హాస్పిటల్ డాక్టర్ అశోక్ లు పాల్గొన్నారు. విద్యార్థులు చేసిన భరతనాట్యం ఎంతగానో ఆకట్టుకుంది, జవాన్ల జీవిత చరిత్ర, నాటిక ప్రదర్శనలు, రాజ్యాంగానికి సంబంధించిన ఉపన్యాసాలు ఇచ్చారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ విద్యార్థుల్లో దేశం పట్ల భక్తి పెంపొందించే విధంగా కార్యక్రమాన్ని నిర్వహించారని, ఇలాగే చదువు పట్ల ప్రతి ఒక్కరూ ఆసక్తి కలిగి ఉండాలని విద్యార్థులకు తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ రామకృష్ణ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకల పై విద్యార్థులకు వివరించారు. ప్రతి ఒక్కరు నైతిక విలువలను పాటించాలని, ముఖ్యంగా విద్యార్థులు ఎన్నుకున్న చదువులు చదివి మంచి ఉన్నత స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో డాక్టర్ చిలుక శ్రీనివాస్, ప్రిన్సిపాల్ దాసు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కి భారీ షాక్: పరిగి మున్సిపల్ ఎన్నికలకు సీనియర్ నేతలు టిఆర్ఎస్ లో హఠాత్ చేరిక



**పరిగి, జనవరి 26 (అఖండ భూమి న్యూస్)**:మున్సిపల్ ఎన్నికల ముందస్తు వేడా రాజకీయ పరుసనలో కాంగ్రెస్ పార్టీకి అతి భారీ షాక్. పరిగి నియోజకవర్గంలోని సీనియర్ కాంగ్రెస్ నేత నరేష్ కుమార్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి నేతృత్వంలో టిఆర్ఎస్ పార్టీకి హఠాత్ చేరారు.సోమవారం జరిగిన ఘన ఆహ్వాన కార్యక్రమంలో, టిఆర్ఎస్ పార్టీ నేతలతో కలిసి సీనియర్ నేతలకు పార్టీ కండువా కప్పి సన్మానం పలికిన కొప్పుల మహేష్ రెడ్డి, మున్సిపల్ ఎన్నికల్లో టిఆర్ఎస్ గెలుపుకు కట్టుబడి పూర్తి సహకారం అందించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్ కుమార్, గడిసింగాపూర్ మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు అశోక్ రెడ్డి, ముకుంద శేఖర్ తదితర పెద్ద రాజకీయ ప్రముఖులు పాల్గొని తమ అనుకూలతను ప్రకటించారు.పరిగి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నుంచి వచ్చిన ఈ సీనియర్ నేతల భారీ చేరిక, మున్సిపల్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి గణనీయమైన శక్తి సంతరణ చేస్తుందని పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి.ఈ సంచలన మార్పు పరిగి మున్సిపల్ రాజకీయ వాతావరణాన్ని పూర్తిగా మార్చే అవకాశం ఉన్నదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడ్డారు.

## ఎస్సీ హాస్టల్?లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





**గండీడ్, జనవరి 26 (అఖండ భూమి న్యూస్)**: ఎస్సీ హాస్టల్?లో 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఉత్సాహభరితంగా జరుపుకున్నారు. హాస్టల్ వార్డెన్ మోహన్ రెడ్డి జాతీయ జెండా ని ఆవిష్కరించారు. హాస్టల్ ప్రాంగణం రంగురంగుల జెండాలు, జాతీయ జెండాలు మరియు సాంస్కృతిక అలంకరణలతో మెరిసిపోతున్నట్లు అనిపించింది. విద్యార్థులు దేశభక్తి పట్ల తమ మమకారం సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా వ్యక్తపరిచారు. జాతీయ గీతం పాడి, దేశభక్తిపూర్వ పాటలు, నాటకాలు, నృత్య ప్రదర్శనలు హాస్టల్ ప్రాంగణాన్ని పార్యదర్శిత వాతావరణంలో మలిచాయి. ముఖ్యంగా భారతీయ సంస్కృతి, ఐక్యత, స్వాతంత్ర్యోద్యమ గాథలను ప్రతిబింబించే పిల్లల ప్రదర్శనలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి.హాస్టల్ అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు స్థానికులు ఈ వేడుకలో పాల్గొని విద్యార్థుల ప్రయత్నాలను ప్రశంసించారు. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, “ఈ వేడుక ద్వారా పిల్లల్లో దేశభక్తి భావన పెరుగుతుంది, సమగ్ర అభ్యాసం ద్వారా సరైన నైపుణ్యాలు నేర్చుకుంటారు” అని తెలిపారు. విద్యార్థులు జాతీయ ధ్వజ ప్రతీకతో ఒక ప్రత్యేక రూపాంతర యాత్ర నిర్వహించడం ద్వారా వేడుక మరింత స్మరణీయంగా మారింది. మొత్తం కార్యక్రమం జాతీయత, ఆనందం, సృజనాత్మకతతో నిండిన సంఘటనగా నిలిచింది.

## ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసి ఎస్సి ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చిలుక రాజనర్సు



**బెల్లంపల్లి జనవరి 26(అఖండ భూమి న్యూస్)**: ఇటీవల మంచిర్యాల జిల్లా ఎస్సి ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా నియామకం అయినచిలుక రాజనర్సు సోమవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా బెల్లంపల్లి నియోజక వర్గ శాసన సభ్యులు ఎమ్మెల్యే వినోద్ వెంకటస్వామిని క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి,తనను ఎస్సి ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా నియామకం చేయడానికి పూర్తి సహాయ అందించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ఆ తర్వాత కలిసి 77వ గణతంత్ర దినోత్సవంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి మాట్లాడుతూ.. ఎస్సి ఎస్టీ అణగారిన వర్గాలపై కుల వివక్ష దాడులు హత్యాచారాలు అత్యాచారాలు అణిచివేతలు జరిగినపుడు ప్రభుత్వంలో నిస్పక్ష పాతంగా పర్యావేక్షణ చేసి ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకునివెళ్లి బాధితులకు న్యాయం జరిగేలా చేసి ఎస్సిఎస్టీ లకు సత్వర న్యాయం జరిగేలా చేసి తద్వారా అందరి మన్ననలను పొంది ఎస్సి ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీకి మంచి పేరు తేవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాదిగ హక్కుల దండోరా నాయకులు గోగర్ల శేఖర్ జిల్లా అధికార ప్రతినిధి వేముల మల్లేష్ పట్టణ కోశాధికారి గద్దల కుమార్ సీనియర్ నాయకుడు బత్తుల రాజలింగు కార్యదర్శి అలాగే దళిత సంఘాల ఐక్య వేదిక నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## విద్యే సమాజాభివృద్ధికి పునాది జహంగీర్ పీర్ ఐటీఐ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన



**మహబూబ్ నగర్, జనవరి 26 (అఖండ భూమి న్యూస్)**: మహబూబ్ నగర్ నగరంలోని జహంగీర్ పీర్ ఐటీఐ కళాశాలలో మైనారిటీ సంక్షేమ శాఖ నిధులు రూ. 1 కోటి వ్యయంతో చేపట్టనున్న నిర్మాణ పనులకు గౌరవ మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, విద్యే సమాజ అభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. సాంకేతిక విద్య ద్వారా యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా నైపుణ్యాలు కలిగిన యువతకు భారీ డిమాండ్ ఉందని, నాణ్యమైన స్కిల్స్‌ను సంపాదిస్తే దేశంలోనే కాకుండా విదేశాల్లో కూడా ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉంటాయని స్పష్టం చేశారు. జహంగీర్ పీర్ ఐటీఐ కళాశాలను మరింత సౌకర్యవంతంగా అభివృద్ధి చేయడం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక శిక్షణ అందించవచ్చని తెలిపారు. మిగులు పనులు పూర్తయితే కళాశాలలో మౌలిక వసతులు మరింత బలోపేతం అవుతాయని, తద్వారా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా యువతకు నాణ్యమైన నైపుణ్యాభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పర్సన్ ఇన్‌చార్జి గోనెల శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సత్తూరు చంద్రకుమార్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీతో పాటు యూత్ కాంగ్రెస్ నాయకులు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వసతి గృహంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**మహ్మదాబాద్. జనవరి 26 (అఖండ భూమి న్యూస్)**: ఎస్సీ వసతి గృహంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వసతి గృహ ఆవరణలో జాతీయ జెండాను వసతి గృహ వార్డెన్ శ్రీనివాస్ గౌడ్ ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులు జాతీయ గీతాన్ని ఆలపించి దేశభక్తిని ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. భారత రాజ్యాంగ ప్రాముఖ్యత, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, దేశ ఐక్యతపై విద్యార్థులు చేసిన ప్రసంగాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా వసతి గృహ వార్డెన్ శ్రీనివాస్ మాట్లాడుతూ, గణతంత్ర దినోత్సవం దేశానికి రాజ్యాంగం అమల్లోకి వచ్చిన పవిత్రమైన దినమని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని, దేశాభివృద్ధికి తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని సూచించారు. చివరగా విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేసి గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా ముగించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సీపీఐ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**బెల్లంపల్లి జనవరి 26(అఖండ భూమి న్యూస్)**: మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణ భారత కమ్యూనిస్ట్ పార్టీపార్టీ కార్యాలయంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.పార్టీ కార్యాలయ ఆవరణలో జాతీయ పతాకాన్ని పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి ఎగురవేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...డా:అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత రాజకీయ పార్టీల పైన ఉన్నదని, అందులో వామపక్ష పార్టీలు ముఖ్య భూమిక పోషించాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కి ప్రజలకు అవసరమైన సమస్యల పరిష్కరించకుండా ప్రజా కంటక ప్రభుత్వాన్ని నడిపిస్తున్నదన్నారు.కార్మిక హక్కులను కాలరాస్తూ 44 కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా చేసి కార్మికులను కట్టు బానిసలుగా తయారుచేయడానికి ఈ చట్టం ఉపయోగపడుతున్నదన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను అన్నింటిని పారిశ్రామిక వేత్తలకు అమ్మేస్తూ ధనికులను అధిక ధనికులుగా పేదలను కడు పేదలుగా మారుస్తూ ఈ ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వ చర్యలను త్రిప్పి కొట్టడానికి ప్రజలను చైతన్యవంతులను చేసి బలమైన ప్రజా ఉద్యమాల ద్వారా ప్రభుత్వ చర్యలను ఎదుర్కోవాల్సిన అవసరం కమ్యూనిస్టు పార్టీల పై బాధ్యత ఉన్నదని ఆయన తెలిపారు.అలాగే రాబోయే పురపాలక ఎన్నికలలో కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడానికి పార్టీ కార్యకర్తలపైన బాధ్యత ఉన్నదని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు బొల్లం పూర్ణిమ,జిల్లా కార్యవర్గ సభ్యులు చిప్ప నరసయ్య,బి.కే.యం.యు జాతీయ కౌన్సిల్ సభ్యులు అక్కు పెల్లి బాబు,పట్టణ సహాయ కార్యదర్శి బొల్లం తిలక్ అంబేద్కర్,జిల్లా సమితి సభ్యులు గుండా చంద్రమాణిక్యం,కొండు బానేష్,బొంతల లక్ష్మీనారాయణ,రత్నం రాజశేఖర్,కొంకల రాజేష్,మహిళా సమాఖ్య సీనియర్ నాయకురాలు డి.ఆర్.సత్యభామ, నాయకులు బొంకూర్ రామచందర్, అందుగుల రాజేందర్,గోలేటి రాయలింగు,ఇనుముల రాయమల్లు తదితరులు పాల్గొన్నారు...

## యువశక్తి ఫౌండేషన్ కు ఉత్తమ సేవా అవార్డు

కాగితాల మధును ఘనంగా అభినందించిన పాలమూరు జిల్లా ప్రభుత్వ హాస్పటల్ సూపరింటెండెంట్ డాక్టర్ రంగా అజ్మీరా



**మహబూబ్ నగర్, జనవరి 26 (అఖండ భూమి న్యూస్)**: పాలమూరు జిల్లా ప్రభుత్వ హాస్పటల్?లో 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన జాతీయ పండుగ వేడుకల సందర్భంగా యువశక్తి ఫౌండేషన్ అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తించిన హాస్పటల్ సూపరింటెండెంట్ డాక్టర్ రంగా అజ్మీరా, ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధుకు ఉత్తమ సేవా అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్లు, హాస్పటల్ సిబ్బంది మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా యువశక్తి ఫౌండేషన్ నిరంతరం అందిస్తున్న సేవలు అభినందనీయం అని ప్రశంసించారు. ముఖ్యంగా గర్భిణీలు, తలసేమియా బాధితులు, డయాలసిస్ రోగులు, రక్తహీనత, క్యాన్సర్ వంటి అనేక సమస్యలతో బాధపడుతున్న రోగులకు అత్యవసర సమయంలో రక్తం అందించడంలో యువశక్తి ఫౌండేషన్ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. రక్తం అందుబాటులో లేని వేళ యువశక్తి ఫౌండేషన్?కు సమాచారం అందగానే రాత్రి పగలు తేడా లేకుండా స్పందించి ఒక ప్రాణాన్ని కాపాడేందుకు ముందుకు వచ్చే యువకుల సేవలు మానవత్వానికి నిలువెత్తు నిదర్శనమని కొనియాడారు. అవార్డు స్వీకరించిన అనంతరం కాగితాల మధు మాట్లాడుతూ, యువకుల సమిష్టి సహకారంతోనే ఫౌండేషన్?కు ఈ గుర్తింపు లభించిందని తెలిపారు. ఈ అవార్డు ఏ ఒక్కరిదీ కాదని, యువశక్తి ఫౌండేషన్ ద్వారా సేవలు అందిస్తున్న ప్రతి యువకుడికి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలమూరు జిల్లా ప్రభుత్వ హాస్పటల్ సూపరింటెండెంట్ డాక్టర్ రంగా అజ్మీరా, డాక్టర్లు, హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.